

కరీంనగర్ వార్త

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్ల

శుక్రవారం 20, నవంబర్ 2026 16 పేజీలు

మూలవిరాట్ పై తొలగించిన
చందనం భక్తుల చెంతకు...

కొండగట్టు అంజన్న భక్తులకు అందనున్న చందన సుగంధాల వరం
స్వామివారి నిజరూప దర్శనంతో చందనం పంపిణీకి ఏర్పాట్లు

మల్యాల, ప్రభాతవార్త: అరవై ఏళ్ళ తర్వాత కొండగట్టు అంజన్న క్షేత్రంలో చేపట్టిన చందనోత్సవ వేడుకలు ఇప్పుడు యావత్ భక్త లోకం ఆధ్యాత్మికం వైపు పరుగులు తీస్తుంది, ఆలయ చరిత్రలోనే మహా అద్భుతమైన స్వామివారి మూలవిరాట్ చందనం తొలగింపు క్రతువు పూర్తి కావడంతో మహా సంప్రోక్షణ ప్రత్యేక పూజల అనంతరం ఈనెల 21 నుండి శ్రీ స్వామి వారు నిజరూప దర్శనం ఇవ్వనున్నారు, స్వామివారిని నిజరూపంలో చూడడం ఇంతటి మహా అదృష్టం కలగడం పూర్వజన్మ సుకృతమని భక్తులు తరించుకుంటున్నారు, 2లో



నువ్వా.. నేనా..!

కాంగ్రెస్‌లో లుక లుకలు.. ఎవరి దారి వారిదే

కరీంనగర్, బ్యూరో చీఫ్ ప్రభాత వార్త: కాంగ్రెస్ పార్టీలో అంతర్గత విభేదాలతో పాటు లుకలుకలు మొదలు కావడం, ఎవరి దారి వారిదే అన్న చందంగా కొందరు నాయకులు వ్యవహరించడం, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్చార్జిగా వ్యవహరిస్తు న్నవెలిచాల రాజేందర్ రావు ను కొందరు సీనియర్ నాయకులతోపాటు మంత్రులు కూడా కలుపుకొని పోకపోవడంతో కరీంనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీలో అసలేం జరుగుతుందనీ పలువురు చర్చించుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ అంతర్గత రాజకీయం తీవ్ర ఉత్కంఠకు దారితీస్తోంది. బీజేపీ, బిఆర్ఎస్ పార్టీలను ఎదురించి క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి సీనియర్ నాయకుడు, కాంగ్రెస్ కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి వెలిచాల రాజేందర్ రావు విశేష కృషి చేస్తున్నారు. పార్టీ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటూ ముందుండి నడిపిస్తున్నారు. నియోజకవర్గంలో హస్తం పార్టీ ప్రాబల్యం నిలబెట్టడానికి అహర్నిశలు పాటుపడుతున్న వెలిచాల పట్ల అధిష్టానం, స్థానిక ముఖ్య నేతలు అవలంబిస్తున్న వైఖరి తీవ్ర వివాదాస్పదంగా మారి చర్చకు దారి తీసింది. నియోజకవర్గంలో అన్ని తానే పార్టీ అభివృద్ధికి కృషి చేస్తున్న రాజేందర్ రావు ప్రాధాన్యతను తగ్గించేందుకు అంతర్గతంగా కుట్రలు జరుగుతున్నాయనే వార్తలు స్థానిక రాజకీయాన్ని ఒక్కసారిగా వేడెక్కించాయి. వచ్చే ఎన్నికల్లో ఆయనకు మంచి గుర్తింపు లభిస్తుందని దురుద్దేశంతో సీనియర్ నాయకులు రాజేందర్ రావు ను ఒంటరి చేసే ప్రయత్నాలు చేసేందుకు కుట్రలు పన్నుతున్నారని ఆరోపణలు వ్యక్తమవుతున్నాయి.

సీనియర్ల తీరుపై అధిష్టానం ఉదాసీన...

- వెలిచాలకు సీనియర్ల మద్దతు కరువైన వైనం ... 2లో
- పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉంటున్న నేతలు....
- ప్రాధాన్యత తగ్గించేందుకు కుట్రలు.
- రాజేందరావు వర్గీయులు ఆగ్రహం
- కాంగ్రెస్ చీప్ కార్గే ను కలిసిన రాజేందర్ రావు



మూలవాగును.. తోడేస్తున్నారు. 2లో

- అనుమతుల మాటున అక్రమ దందా
- అనుమతి లేకుండా అక్రమ రవాణా..
- మామూళ్లు మత్తులో అధికార యంత్రాంగం?
- ఆందోళనలో రైతులు..

ప్రభాత వార్త కోనరావుపేట : భూగర్భ జలాలు లలో నీటిమట్టం తగ్గుతుందని ప్రభుత్వం అంటే అధికారం అండగా దండుకోవడమే దండిగాఖి.. అన్నట్లు ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ సహజ వనరులను కొల్లగొట్టవచ్చన్న ధీమాతో కొందరు అక్రమార్కులు రెచ్చి పోతున్నారు. ప్రభుత్వ అనుమతుల ముసుగులో మూలవాగు నుంచి ఇసుకను తోడేస్తూ ప్రకృతి సంపదను కొల్లగొడుతున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా ఇష్టానుసారంగా వందలాది లారీలు, టిప్పర్లలో ఇసుకను తరలిస్తూ దందాను సాగిస్తున్నారు.

నేతన్నలకు అన్యాయం ఏంటి..?

- చేయూత పింఛన్లలో చేనేత పింఛన్ల జాడేది..?
- ఒక్కరికి కూడా అందని మంజూరు పత్రాలు.
- అర్హులైన పద్మశాలీలకు తీవ్ర అన్యాయం
- నేతన్నలను గుర్తించి పింఛన్లు మంజూరు చేయాలి
- బీర్పూర్ మండల పద్మశాలీల డిమాండ్

బీర్పూర్, ప్రభాతవార్త: జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో ఇటీవల లబ్ధిదారులకు అందజేసిన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల్లో చేనేత పింఛన్ల ప్రస్తావన లేకపోవడం పద్మశాలి కులస్తుల్లో తీవ్ర ఆవేదనకు కారణమవుతోంది. మండలంలోని ఏ ఒక్క గ్రామంలోనూ చేనేత పింఛన్ మంజూరు పత్రాలు అందజేయకపోవడంపై నేత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న పద్మశాలీలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. అందరికీ చేయూత పింఛన్లు అందజేస్తున్న సమయంలో నేత వృత్తిని నమ్ముకున్న తమను ఎందుకు విస్మరించారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.


2లో

మూలవాగును.. తోడేస్తున్నారు.

అనుమతుల మాటున అక్రమ దందా

అనుమతి లేకుండా అక్రమ రవాణా..

మామూళ్ల మత్తులో అధికార యంత్రాంగం? ఆందోళనలో రైతులు..

ప్రభాత వార్త కోనరావుపేట భూగర్భ జలాలు లలో నీటిమట్టం తగ్గుతుందని ప్రభుత్వం అంటే అధికారం అండగా దండుకోవడమే దండిగాఖి.. అన్నట్లు ఎక్కడ అవకాశం ఉంటే అక్కడ సహజ వనరులను కొల్లగొ ట్టవచ్చన్న ధీమాతో కొందరు అక్రమార్కులు రెచ్చి పోతున్నారు. ప్రభుత్వ అనుమతుల ముసుగులో మూలవాగు నుంచి ఇసుకను తోడేస్తూ ప్రకృతి సంప దను కొల్లగొడుతున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా ఇష్టానుసారంగా వందలాది లారీలు, టిప్ప ర్లలో ఇసుకను తరలిస్తూ దందాను సాగిస్తున్నారు. అధికారు లు అటువైపు కన్నెత్తి కూడా చూడకపోవ డంతో అక్రమార్కుల దందా మూడు పువ్వులు, ఆరు కాయల్లా యథేచ్ఛగా సాగుతోంది. మూలవా గులో ఇసుక తవ్వకాలకు అనుమతులు ఎలా ఇస్తు న్నారంటూ రైతులు ప్రశ్నిస్తున్నారు. క్వారీలతో పరీ వాహక ప్రాంతంలో వ్యవసాయ భూములు మరింత కోతకు గురయ్యే ప్రమాదం ఉందని అన్న దాతలు ఆందోళన చెందుతున్నారు.

నిబంధనలు ఉల్లంఘన...

కోనరావుపేట మండలం బావుసాయిపేట మామిడి పల్లి గ్రామాల మధ్యలోని మూలవాగులో ప్రభు త్వ అనుమతితో ఇసుక క్వారీ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తోందని ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. బావు సాయిపేటకు చెందిన ఓ వ్యక్తి సర్వే నంబర్ 83/2లో 4.07, 105/2లో 1.15 గుంటల ప ట్టా భూమిలో మైనింగ్ శాఖ అధికారుల అనుమతి ఇచ్చినట్లు తెలు స్తోంది. అయితే ఈ పట్టా భూమి మూలవాగులో ఉండడంతో అనుమతుల పరిధిని దాటి ఎక్కడపడితే అక్కడ ఇసుకను తవ్వుతున్నారని రైతు లు ఆరోపిస్తు న్నారు. సుమారు కిలోమీటరు మేర వాగులో లోతుగా తవ్వకాలు



చేపడుతున్నా అధికారులు అడ్డు కోవడం లేదని విమర్శిస్తున్నారు. ఈ మధ్యనే అక్రమంగా తరలిస్తున్న టిప్పర్ బోల్తాపడడంతో అనుమతులు లేవని అధికారులు సీజ్ చేశారు గతంలో ఇదే మూల వాగులో ఇసుక తవ్వకాల కారణంగా వాగు ఉధృతితో సుమారు 100ఎకరాల మేర మామిడిపల్లి, బావుసా యిపేట గ్రామాల రైతులు పంట నష్టపోయారని, అప్పుడు ప్రశ్నించిన నాయకులే తిరిగి ఇసుక క్వారీకి అనుమతులు ఇవ్వడంపై అన్నదాతలు ఆగ్రహిస్తు న్నారు. నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

మైనింగ్ అనుమతితోనే ఇసుక రవాణా..

బావుసాయిపేటలోని ఇసుక క్వారీ మైనింగ్ అనుమతితోనే నడుస్తుందని అక్రమంగా ఇసుకను తోడితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు

తాసిల్దార్ వరలక్ష్మీ

అక్రమంగా తరలిస్తే టిప్పర్ సిజ్ ..

అక్రమంగా తరలిస్తున్న ఇసుక టిప్పర్ ను సిజ్ చేసామని మూల వాగు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తే ఎవరిపైన నైనా కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు

కొనరావుపేటఎస్సై రామ్మోహన్.

మూలవిరాట్ పై తొలగించిన
చందనం భక్తుల చెంతకు...

కొండగట్టు అంజన్న భక్తులకు అందనున్న చందన సుగంధాల వరం

స్వామివారి నిజరూప దర్శనంతో చందనం పంపిణీకి ఏర్పాట్లు

మల్యాల, ప్రభాతవార్త: అరవై ఏళ్ళ తర్వాత కొండగట్టు అంజన్న క్షేత్రంలో చేపట్టిన చందనోత్సవ వేడుకలు ఇప్పుడు యావత్ భక్త లోకం ఆధ్యాత్మికం వైపు పరుగులు తీస్తుంది, ఆలయ చరిత్రలోనే మహా అద్భుతమైన స్వామివారి మూలవిరాట్ చందనం తొలగింపు క్రతువు పూర్తి కావడంతో మహా సంప్రోక్షణ ప్రత్యేక పూజల అనంతరం ఈనెల 21 నుండి శ్రీ స్వామి వారు నిజరూప దర్శనం ఇవ్వనున్నారు, స్వామివారిని నిజరూపంలో చూడడం ఇంతటి మహా అదృష్టం కలగడం పూర్వజన్మ సుకృతమని భక్తులు తరించుకుంటున్నారు, అయితే స్వామివారిపై 99 కిలోల 720 గ్రాముల చందనం సింధూరం తొలగించి సంచులలో సీజ్ చేసిన విషయం తెలిసిందే!, స్వామివారిపై 60 ఏళ్లుగా ఉన్న పవిత్రమైన ఎంతో శక్తి ప్రభావితం చేసే చందనం సింధూరం ను ఆలయ అధికారులు భక్తులకు అందుబాటులో తీసుకురానున్నారు, ఇందుకుగాను ఆలయం కు వచ్చే వేలాది భక్తులకు చందనం సింధూరం (బొట్టు) ను ఆలయంలో పలుచోట్ల అందుబాటులో ఏర్పాటు చేయాలని నిర్ణయించారు, అయితే సేకరించిన చందనం సంచులను ఆలయ అధికారులు, తహసిల్దార్ సమక్షంలో తెరిచి భక్తులకు వినియోగించేందుకు సరిపడా రెగ్యులర్ చందనం పొడర్ ను కలిపి భక్తులకు బొట్టు ను ఆలయంలో పలుచోట్ల అందుబాటులో ఏర్పాట్లు చేస్తున్నట్టు ఆలయ ఏఈవో హరిహరనాథ్ చెప్పారు, కాగా, స్వామివారి నిజస్వరూపం చూసేందుకు చందనం పొందుటకు భక్తులు వేయికళ్లతో ఎదురుచూ స్తున్నా రు, స్వామివారి చందనం భక్తులకు అందజేయడానికి తీసుకున్న ఆలయ అధికారులు తీసుకున్న నిర్ణయం పట్ల సర్వత్రా అంజన్న భక్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు,

కొండగట్టు అంజన్న సింధూరం పవర్ ఫుల్

కొండగట్టు ఆలయ ప్రధాన అర్చకులు టి, చిరంజీవ స్వామి కొండగట్టు ఆంజనేయ స్వామి సింధూరానికి గొప్ప ప్రత్యేకత ఉంది, చందన ఉత్సవాల లో స్వామివారి మూల విరాట్ పై తొలగించిన చందనం సింధూరం ఎంతో మహా మాన్వితశక్తి గలది, దీన్ని భక్తులకు వినియోగించేందుకు మహత్కార్యం చేపడుతున్నాం, స్వామివారి నిజరూపం దర్శనం తో పాటు మండలం రోజులు భక్తులకు ఆలయంలో పలుచోట్ల బొట్టు రూపంలో అందుబాటులో ఉంచడం జరుగుతుంది, ఎంతో శ్రేష్టమైన ఆంజనేయస్వామి చందనం బొట్టు నుదుటిపై పెట్టుకుంటే ఆయురారోగ్యాలతో పాటు కోరిన కోరికలు నెరవేరడం, భూత ప్రేత పీడల నుండి రక్షింపబడతారు,



కాంగ్రెస్‌లో లుక లుకలు ఎవరి దారి వారిదే

మొదటిపేజీ తరువాయి

సహాయ నిరాకరణ.. అసంతృప్తికి మూలం!

అధిష్టానం ఎలాంటి పిలుపునిచ్చిన ఆ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహిస్తారు., ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండే రాజేందర్ రావు పట్ల అధిష్టానం , ఇతర సీనియర్ నేతల నుంచి ఆశించిన మద్దతు లభిం చడం లేదని తెలుస్తోంది. పార్టీ పరంగా తీసుకునే ప్రాధాన్యత నిర్ణయాల్లో, అంతర్గత సమావేశాల్లో ఆయన విలువైన సూచనలు చేసినప్పటికీ వాటిని అధిష్టానం పెద్దలు పరిగణనలోకి తీసుకోకపోవడం , కీలక నిర్ణయాల్లో ఆయనను పరిగణలోకి తీసుకోకపోవడం పట్ల వెలిచాల వర్గం ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెలిచాల రాజేందర్ రావు ఆధ్వర్యంలో నిర్వహించే ప్రజా పోరాటాలు, స్థానిక కార్యక్రమాలకు ఇతర సీనియర్ నేతలు కావాలనే దూరంగా ఉంటున్నారని, ప్రజల నుంచి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలనుంచి లభిస్తున్న ఆదరణను ఓర్వలేక పరోక్షంగా ఖిసహాయ నిరాకరణఖి ధోరణి ప్రదర్శిస్తున్నారని ప్రచారం జరుగుతోంది.

రగిలిపోతున్న రాజేందర్ రావు వర్గం ...

పార్టీ అభివృద్ధికి అహర్నిశలు పాటుపడి, వచ్చే ఎన్నికల నాటికి నియోజకవర్గంలో హస్తం పార్టీ గెలిపించడానికి పాటుపడుతు న్నతన నాయకుడికి జరుగుతున్న అన్యాయంపై ద్వితీయ శ్రేణి నాయకులు, అనుచరులు తీవ్ర ఆగ్రహావేశాలు వ్యక్తం చేస్తున్నారు. పార్టీ ఆవిర్భావం, బలోపేతం నుంచి రాత్రింబవళ్లు కష్టపడిన నాయకుడిని సొంత పార్టీ నేతలే పక్కన పెట్టాలని చూడటంపై అసంతృప్తి వెళ్లగక్కుతున్నారు. నాయకుడి ప్రాధాన్యతను తగ్గించే ధోరణి వల్ల క్షేత్రస్థాయి కార్యకర్తలలో అయోమయం నెలకొనడమే కాకుండా తప్పుడు సంకేతాలు వెళ్తున్నాయని హెచ్చరిస్తున్నారు. కాంగ్రెస్ లో గత ఎన్నికల్లో ఎమ్మెల్యేగా అభ్యర్థిగా పోటీ చేసిన పురుమల్ల శ్రీనివాస్ ను క్రమశిక్షణ ఉల్లంఘన కింద పార్టీ నుంచి సస్పెండ్ చేశారు. నియోజకవర్గ ఇంచార్జిగా శ్రీనివాస్ పదవిలో చెలామణి అయ్యారు. ఈ క్రమంలో సస్పెండ్ అయిన శ్రీనివాస్ అనూహ్యంగా తిరిగి పార్టీలో రీ ఎంట్రీ ఇవ్వడమూ వెలిచాల వర్గంలో అలజడికి కారణమయ్యింది. మరో వైపు సుడా చైర్మన్ పదవి కోసమూ వెలిచాల ప్రయత్నం చేస్తుండగా ఆయనకు పోటీగా మరికొందరిని మంత్రులు పనిగట్టుకుని రెఫర్ చేశారన్న కారణంతో రగిలిపోతున్నారట... కరీంనగర్ జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రులు ఆయనకు పూర్తిగా సహకరించడం లేదని ప్రచారం జరుగుతోంది. మరో వైపు ఎప్పటి నుంచో జిల్లాకు చెందిన ఓ మంత్రి వెలిచాలకు వ్యతిరేకంగానే ఉన్నారనే ప్రచారమూ దీనికి బలం చేకూరుస్తోంది. ఫలితంగా గత కొంత కాలంగా వెలిచాల రాజేందర్ రావు పార్టీ కార్యక్రమాల పట్ల పూర్తిగా సైలెంట్ గా మారారు.

భవిష్యత్తు రాజకీయం పై సందిగ్ధం..

పార్టీకి ముప్పుఅధిష్టానం ఉదాసీనత, సీనియర్ల సహాయ నిరాకరణతో రాజేందర్ రావు తదుపరి రాజకీయ అడుగులు ఎలా ఉండబోతున్నాయనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.ఆయన ఇటీవలే ఏఐసిసి జాతీయ నేత ఖర్గేను కలుసుకోవడ మూ చర్చనీయాంశమయ్యింది. రాష్ట్రంలో అధిష్టానం పెడచెవిన పెడుతున్నారనే కారణం అందుకు బలం చేకూర్చినట్లయిందని చర్చించుకుంటున్నారు. ఈ విభేదాలు ఇలాగే కొనసాగితే రాబోయే రోజుల్లో స్థానికంగా పార్టీకి తీవ్ర నష్టం వాటిల్లే ప్రమాదం ఉందని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. అధిష్టానం తక్షణమే జోక్యం చేసుకుని ఈ అంతర్గత ఖిసెగళిలకు చెక్ పెట్టకపోతే పార్టీ రాజకీయం మరిన్ని అనూహ్య మలుపులు తిరగడం ఖాయంగా కనిపిస్తోంది.

ప్రాధాన్యత తగ్గించేందుకు అంతర్గత కుట్ర..

రగిలిపోతున్న అనుచరులు, ద్వితీయ శ్రేణి నాయకులు కరీంనగర్ కాంగ్రెస్ పార్టీ అంతర్గత రాజకీయం తీవ్ర ఉత్కంఠకు దారితీస్తోంది. క్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి నిరంతరం శ్రమిస్తున్న సీనియర్ నాయకుడు, కాంగ్రెస్ కరీంనగర్ నియోజకవర్గ ఇంచార్జి రాజేందర్ రావు పట్ల అధిష్టానం, స్థానిక ముఖ్య నేతలు అవలంబిస్తున్న వైఖరి ఇప్పుడు తీవ్ర వివాదాస్పదంగా మారిందనే చర్చకు దారి తీసింది. రాజేందర్ రావు ప్రాధాన్యతను తగ్గించేందుకు అంతర్గతంగా కుట్రలు జరుగుతున్నాయనే వార్తలు స్థానిక రాజకీయాన్ని ఒక్కసారిగా వేడెక్కించాయి. అధికారంలో ఉన్న కరువైన క్రమశిక్షణ.. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండి ప్రజా ప్రతినిధులు నాయకులు మధ్య అంతర్గత విభేదాలతో కార్యకర్తలు దూరం కావడంతో పాటు నియోజకవర్గంలో ఎవరిష్టం వారిదే కావడంతో పార్టీకి తీవ్ర నష్టం జరిగే అవకాశాలు ఎంతగానో ఉన్నాయని పలువురు చర్చించుకుం టున్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ అధిష్టానం కరీంనగర్ నియోజకవర్గం పై ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజాప్రతి నిధుల నాయకుల మధ్య ఉన్న అంతర్గత విభేదాలను తొలగించి ఐకమత్యంతో ఎవరి బాధ్యతలు వాళ్లు నిర్వర్తించేలా ప్రత్యేక చొరవ తీసుకుంటే గాని, కరీంనగర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతం కావడం తీవ్ర కష్టంగా ఉంటుందని నియోజకవర్గ ప్రజలు అభిప్రాయపడుతున్నారు.



నేతన్నలకు అన్యాయం ఏంటి..?

చేయూత పింఛన్లలో చేనేత పింఛన్ల జాడేది..?

ఒక్కరికి కూడా అందని మంజూరు పత్రాలు.

అర్హులైన పద్మశాలీలకు తీవ్ర అన్యాయం

నేతన్నలను గుర్తించి పింఛన్లు మంజూరు చేయాలి

బీర్పూర్ మండల పద్మశాలీల డిమాండ్

బీర్పూర్, ప్రభాతవార్త: జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలంలో ఇటీవల లబ్ధిదారులకు అందజేసిన చేయూత పింఛన్ల మంజూరు పత్రాల్లో చేనేత పింఛన్ల ప్రస్తావన లేకపోవడం పద్మశాలి కులస్తుల్లో తీవ్ర ఆవేదనకు కారణమవుతోంది. మండలంలోని ఏ ఒక్క గ్రామంలోనూ చేనేత పింఛన్ మంజూరు పత్రాలు అందజేయకపోవడంపై నేత వృత్తిపై ఆధారపడి జీవనం సాగిస్తున్న పద్మశాలీలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. అందరికీ చేయూత పింఛన్లు అందజేస్తున్న సమయంలో నేత వృత్తిని నమ్ముకున్న తమను ఎందుకు విస్మరించారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మండల వ్యాప్తంగా నేత పింఛన్ల కోసం పలువురు పద్మశాలీలు దరఖాస్తు చేసుకోగా, వారి అర్హతలను అధికారులు పరిశీలించాల్సి ఉంది. గతంలో దరఖాస్తుల అనంతరం అధికారులు లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి క్షేత్రస్థాయిలో వివరాలు సేకరించి వెరిఫికేషన్ సైతం నిర్వహించినట్లు చెబుతున్నారు. అయినప్పటికీ ఇటీవల పింఛన్ల మంజూరు పత్రాలు అందజేసిన జాబితాలో ఒక్క నేత పింఛన్ లబ్ధిదారుడు కూడా లేకపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. ఎన్నో సంవత్సరాలుగా నేత వృత్తినే జీవనాధారంగా చేసుకొని కుటుంబా లను పోషించుకుంటున్న పద్మశాలీలు ఆర్థిక ఇబ్బందులతో సతమతమ వుతున్నారు. వయస్సు మీదపడటం, వృత్తిలో ఆదాయం తగ్గిపోవడం వంటి సమస్యలతో పింఛన్‌పై ఆశలు పెట్టుకున్న వారికి మంజూరు పత్రాలు అందకపోవడం మరింత నిరాశకు గురిచేస్తోంది. అధికారులు క్షేత్రస్థాయిలో నిర్వహించిన వెరిఫికేషన్‌లో నిజమైన నేత కార్మికులను గుర్తించి అర్హులైన వారికి న్యాయం చేయాల్సిన అవసరం ఉందని వారు కోరుతున్నారు.మండలంలో గణనీయమైన సంఖ్యలో పద్మశాలి కులస్తులు ఉన్నప్పటికీ, తమ సమస్యపై ప్రజాప్రతి నిధులు, సంబంధిత నాయకులు స్పందించకపోవడం పట్ల వారు అసం తృప్తి వ్యక్తం చేస్తున్నారు. నేతన్నల సమస్యను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లి అర్హులకు పింఛన్లు అందేలా కృషి చేయాలని కోరుతున్నారు. తమకు జరుగుతున్న అన్యాయంపై పద్మశాలి కులస్తులంతా ఐక్యంగా గొంతెత్తేందుకు సిద్ధమవుతున్నట్లు తెలిపారు.

అధికారులు స్పందించాలి.. అర్హులకు న్యాయం చేయాలి!

ఇప్పటికే ఇతర వర్గాల లబ్ధిదారులకు చేయూత పింఛన్ల మంజూరు పత్రాలు అందజేసిన నేపథ్యంలో నేత పింఛన్ల విషయంలో ఎందుకు జాప్యం జరుగుతోందో సంబంధిత అధికారులు స్పష్టత ఇవ్వాలని పద్మశా లీలు డిమాండ్ చేస్తున్నారు. అర్హతలపై ఏవైనా సందేహాలు ఉంటే మరో సారి గ్రామస్థాయిలో సమగ్ర విచారణ చేపట్టి, నిజమైన నేత కార్మికులను గుర్తించాలని కోరుతున్నారు. అర్హులైన ఒక్కరూ కూడా పింఛన్‌కు దూరం కాకుండా చర్యలు తీసుకోవడంతో పాటు, నేత పింఛన్ల మంజూరు పత్రాలను కూడా త్వరితగతిన అందజేయాలని బీర్పూర్ మండల పద్మశాలి కులస్తులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

అర్హుల పెన్షన్లపై ప్రతిపక్షాల సమరశంఖం!

మంజూరు చేయకుంటే మున్సిపల్ కార్యాలయం ముట్టడి

సోమవారం అర్హులైన దరఖాస్తుదారులతో రావాలని పిలుపు

గోదావరిఖని, ప్రభాతవార్త: రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో అర్హులైన వారికి చేయూత పింఛన్లు మంజూరు చేయకుండా దరఖాస్తులను తిరస్కరించడంపై బీఆర్ఎస్, సీపీఐ నేతలు ఆగ్రహం వ్యక్తం చేశారు. అర్హులైన దరఖాస్తుదారులకు వెంటనే పింఛన్లు మంజూరు చేయాలని, లేని పక్షంలో వారందరితో కలిసి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని బీఆర్ఎస్, సీపీఐ ఫ్లోర్ లీడర్లు మేకల సమ్మయ్య యాదవ్, మార్కపురి సూర్య హెచ్చరించారు. సోమవారం ఉదయం అర్హులైన పింఛన్ దరఖాస్తు దారులంతా మున్సిపల్ కార్యాలయానికి చేరుకుని అధికారులను ప్రశ్నించాలని పిలుపునిచ్చారు....

600 దరఖాస్తుల తిరస్కరణపై అభ్యంతరం

రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో చేయూత పింఛన్ల కోసం సుమారు 3,500 మందికి పైగా దరఖాస్తు చేసుకోగా, వాటిలో 600కు పైగా దరఖాస్తులను తిరస్కరించారని వారు పేర్కొన్నారు. అర్హత ఉన్నవారి దరఖాస్తులు సైతం తిరస్కరణకు గురికావడం అన్యాయమని అన్నారు. తెల్ల రేషన్ కార్డులు ఉన్నవారికి కూడా పింఛన్లు నిరాకరించడంపై వివరణ ఇవ్వాలని డిమాండ్ చేశారు. గతంలో ప్రభుత్వమే రేషన్ కార్డులు మంజూరు చేసిందని చెబుతున్న పాలకులు, అదే కార్డులు కలిగిన వారి పింఛన్ దరఖాస్తులను ఎందుకు తిరస్కరిస్తున్నారో సమాధానం చెప్పాలని ప్రశ్నించారు. అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేయడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని విమర్శించారు.

ఎమ్మెల్యే వ్యాఖ్యలపై ప్రతిపక్షాల విమర్శలు

రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ఆవినీతిపై మాట్లాడుతూనే, తన పార్టీ నాయకులు, కేడర్ వ్యవహారాలపై కూడా దృష్టి పెట్టాలని వారు వ్యాఖ్యానించారు. చౌరస్తాలో నిర్వహించిన పింఛన్ల మంజూరు పత్రాల



పంపిణీ కార్యక్రమంలో కనీస వసతులు కల్పించలేదని, డివిజన్ల వారీగా కౌంటర్ల ఏర్పాటులోనూ జాప్యం జరిగిందని ఆరోపించారు. మున్సిపల్ కమిషనర్ ప్రజా సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. నగరంలో అభివృద్ధికి రూ.1,000 కోట్లు, రూ.1,200 కోట్లు తీసుకొస్తున్నామని చెబుతున్న ఎమ్మెల్యే, అభివృద్ధి అంటే ఏమిటో గుర్తించాలని హితవు పలికారు. రోడ్ల నిర్మాణం, సర్వీస్ రోడ్ల సమస్యలు, పారిశ్రామిక రంగానికి సంబంధించిన అంశాలపై ప్రతిపక్ష నేతలు పలు విమర్శలు చేశారు. అయితే ఇవి తమ రాజకీయ ఆరోపణలేనని, సంబంధిత అంశాలపై అధికారుల వివరణ రావాల్సి ఉందని పేర్కొన్నారు.

సోమవారం కార్యాలయానికి రావాలని పిలుపు

అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా అధికారులు చర్యలు తీసుకోవాలని, తిరస్కరణకు గురైన దరఖాస్తులను మరోసారి పరిశీలించాలని ఫ్లోర్ లీడర్లు డిమాండ్ చేశారు. అర్హులకు పింఛన్లు మంజూరు చేయకపోతే దరఖాస్తుదారులతో కలిసి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ కార్పొరేటర్లు తోకల రమేష్, గుండెబోయిన భూమయ్య, యాదగిరి, శ్రీనివాస్, సీపీఐ నాయకులు శనిగరపు చంద్ర శేఖర్, రాణవేణి సుధీర్ కుమార్, నాగరాజు, కమలాస్ పాల్గొన్నారు.

నేరాలు-దారుణాలు



పిఏసిఎస్ మంజూరు పట్ల హర్షం...

సీఎంకు, ఎమ్మెల్యే విజయరమణారావుకు పాలాభిషేకం.

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలం కొలనూర్ గ్రామానికి నూతనంగా ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పిఏసిఎస్) మంజూరు చేసిన సందర్భంగా ఓదెల మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మూల ప్రేమ్ సాగర్ రెడ్డి ఆధ్వర్యంలో ఎనుముల రేవంత్ రెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు చిత్రపటాలకు పాలాభిషేకం చేసి కృతజ్ఞతలు తెలిపారు. కొలనూరు గ్రామానికి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం మంజూరు కావడం పట్ల గ్రామ ప్రజలు, రైతులు హర్షం వ్యక్తం చేశారు.ఈ సంఘం ఏర్పాటు ద్వారా స్థానిక రైతులకు వ్యవసాయ రుణాలు, ఎరువులు, విత్తనాలు తదితర వ్యవసాయ సేవలు మరింత చేరువ కానున్నాయని ఆశాభావం వ్యక్తం చేశారు.కొలనూర్ గ్రామ అభివృద్ధికి సహకరించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావుకు ఈ సందర్భంగా గ్రామస్థులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి సర్పంచులు ఫోరం మండల అధ్యక్షులు పిట్టల రవికుమార్ మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ సింగిల్ విండో మాజీ చైర్మన్ గోపు నారాయణరెడ్డి స్థానిక సర్పంచ్ పల్లె కనకయ్య, వివిధ గ్రామాల సర్పంచులు మాజీ ప్రజా ప్రతినిధులు నాయకులు ఆవాల ప్రసాద్ పడాల రాజు సామ దిల్లి శంకర్ గుగులోత్ నిమ్మ బైరి రవి వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు ప్రజలు పాల్గొన్నారు



రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలకు మోడల్ స్కూల్ విద్యార్థుల ఎంపిక...

ఓదెల, ప్రభాతవార్త: ఓదెల మండలం ఇల్లంతకుంట మండలం గాలిపల్లిలో ఈ నెల 18న ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అండర్17 కబడ్డీ పోటీల్లో తెలంగాణ మోడల్ స్కూల్ ఓదెల మండలానికి చెందిన పదో తరగతి విద్యార్థులు శ్రీకృష్ణ, పార్థ ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు. విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రిన్సిపాల్ శిరీష, ఫిజికల్ డైరెక్టర్ కుమారస్వామి, ఉపాధ్యాయ బృందం, విద్యార్థుల తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. రాష్ట్రస్థాయి పోటీల్లోనూ ఉత్తమ ప్రతిభ కనబరిచి పాఠశాలకు, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.

ఘనంగా ఇందిరమ్మ జయంతి వేడుకలు.

ఓదెల,ప్రభాతవార్త: ఓదెల మండలంలోని మడక గ్రామంలో ఇందిరమ్మ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘనంగా నిర్వహించారు. ఆమె సేవలను, ప్రజలకు చేసిన కృషిని నాయకులు స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఓదెల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మూల ప్రేమసాగర్ రెడ్డి పాల్గొని ఇందిరమ్మ సేవలను కొనియాడారు. ఈ వేడుకల్లో సింగిల్ విండో చైర్మన్ ఆళ్ల సుమన్ రెడ్డి స్థానిక సర్పంచ్ ఆవాల ప్రసాద్, ఉప సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు రెడ్డి రజనీకాంత్ స్థానిక ఉపసర్పంచ్ (చెక్ పవర్) చెల్లా చక్రవర్తి మండలంలోని సర్పంచులు, ఉప సర్పంచులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.





పది గ్రామాల రైతులకు అందుబాటులోకి కొత్త సహకార సంఘం

తుర్కలమద్దికుంట పీఏసీఎస్ ఏర్పాటుతో గ్రామంలో సంబరాల

ఎబాణాసంచా కాల్చి స్వీట్లు పంచుకున్న రైతులు,

పెద్దపల్లి, ప్రభాతవార్త: తుర్కలమద్దికుంట కేంద్రంగా నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (పీఏసీఎస్) ఏర్పాటు కావడంపై పెద్దపల్లి మండలంలోని రైతులు, గ్రామస్థులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా తుర్కలమద్దికుంట చౌరస్తా వద్ద బాణాసంచా కాల్చి, స్వీట్లు పంచుకుంటూ ఘనంగా వేడుకలు జరుపుకున్నారు. కొత్త సంఘం పరిధిలో గోపయ్యపల్లి, పాలితం, కాసులపల్లి, తుర్కలమద్దికుంట, నిట్టూరు, నిమ్మనపల్లి, పెద్ద కల్వల, పెద్దబొంకూర్, దస్తగిరిపల్లి, కొత్తపల్లి గ్రామాలకు స్థానం కల్పించారు. ఈ ఏర్పాటు వల్ల ఆయా గ్రామాల రైతులకు సహకార సేవలు అందుబాటులోకి రావడంతో పాటు వ్యవసాయాభివృద్ధికి, రైతుల సంక్షేమానికి తోడ్పాటు లభిస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి పీఏసీఎస్ చైర్మన్ ముత్యాల నరేష్ ముదిరాజ్, సర్పంచ్ గోగు రాజయ్య, ఉపసర్పంచ్ ముత్యాల తిరుపతి, ఏఎంసీ డైరెక్టర్ రాజేశం గౌడ్, పీఏసీఎస్ డైరెక్టర్ ప్రసన్న రాజబాబు, మాజీ సర్పంచ్ వెంకటి, మాజీ ఎంపీటీసీ తిరుపతి, వార్డు సభ్యులు సల్లు, ఆకేపల్లి మహేందర్, శ్రీనివాస్, దాది స్వామి, రాజ్ యాదవ్, సమ్మక్క కమిటీ చైర్మన్ రాజయ్య యాదవ్, వీరయ్య, పోచన్న, బాబు, కాలేపల్లి గంగారం, గ్రామ పెద్దలు, రైతులు, యువకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మున్సిపల్ కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షుడిగా గుజ్జుల కుమార్ ఎన్నిక

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి మున్సిపల్ కౌన్సిలర్ల ఫోరం అధ్యక్షుడిగా 5వ వార్డు కౌన్సిలర్ గుజ్జుల కుమార్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ నూగిల్ల మల్లయ్య ఆయనకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం గుజ్జుల కుమార్‌కు పూలమాలతో సన్మానం చేసి, పూలబొకే అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ముస్కాన్ నాజ్ నయ్యర్, కౌన్సిలర్లు మొల్మూరు కమల్, కొమ్ము సుధాకర్, దొడ్డుపల్లి జగదీష్, సుధమల్ల అమ్రేష్, కొలిపాక సంపత్, గంగుల సతీష్, పూరేల్ల సుధాకర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.





గ్రంథాలయాల్లో పుస్తక పఠనంతో జ్ఞానాన్ని పెంచుకోవాలి

పెద్దపల్లి, ప్రభాతవార్త: విద్యార్థినులు ఉన్నత విద్యను అభ్యసిస్తూ జీవితంలో మంచి స్థాయికి చేరుకోవాలని జిల్లా గ్రంథాలయ సంస్థ ఇన్‌చార్జి కార్యదర్శి ఎం. కనకలక్ష్మి అన్నారు. 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా ఆరో రోజు పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ అధ్యక్షతన పాఠశాల, కళాశాల విద్యార్థినులకు మెహందీ, రంగోలి పోటీలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన పెద్దపల్లి గర్ల్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ కవిత పోటీలను ఆసక్తిగా తిలకించారు. ఈ సందర్భంగా విద్యార్థినులను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠ్యపుస్తకాలతో పాటు గ్రంథాలయాల్లోని మంచి పుస్తకాలను చదవడం అలవాటు చేసుకోవాలని, జ్ఞానాన్ని పెంచుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని సూచించారు. ఇన్‌చార్జి కార్యదర్శి ఎం. కనకలక్ష్మి బాలికలు ఉన్నత విద్య ద్వారా జీవితంలో మంచి స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. జూనియర్ అసిస్టెంట్ మహమ్మద్ గఫార్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాన్ని పెద్దపల్లి సీఆర్పీ బాల సాని వెంకటేష్, సుందరగిరి శ్రీనివాస్ పర్యవేక్షించారు. గ్రంథపాలకులు యూనుస్ ఖాద్రి, బి. కవిత, భారతి, గ్రంథాలయ సిబ్బంది సీహెచ్. స్వరూప, షేర్ ఖాన్, జి. సదానందం, సంపత్ కుమార్, పాఠశాల, కళాశాల ఉపాధ్యాయులు, పాఠకులు, పాఠకురాళ్లు పాల్గొన్నారు.

గుండె ఆరోగ్యంపై ఉచిత వైద్య శిబిరం

పలు రకాల వైద్య పరీక్షలు ఉచితం

గోదావరిఖని, ప్రభాతవార్త: గుండె సంబంధిత వ్యాధులను ముందస్తుగా గుర్తించి, ప్రజలకు వైద్య సేవలు అందించేందుకు మెడికవర్ హాస్పిటల్ (కరీంనగర్), స్టార్ మోంట్ హాస్పిటల్ సంయుక్తంగా ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించనున్నాయి. మార్కండేయ కాలనీలోని స్టార్ మోంట్ హాస్పిటల్‌లో ఉదయం 7.30 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు శిబిరం కొనసాగనుంది.మెడికవర్ హాస్పిటల్‌కు చెందిన కన్సల్టెంట్ ఇంటర్వెన్షనల్ కార్డియాలజిస్ట్ డాక్టర్ పి. అనీష్ (ఎంబీబీఎస్, ఎండీ, డీఎం కార్డియాలజీ), స్టార్ మోంట్ హాస్పిటల్‌కు చెందిన జనరల్ ఫిజీషియన్ డాక్టర్ బి. మోహన్ రావు వైద్య సేవలు అందించనున్నారు.శిబిరంలో ఫాస్టింగ్ బ్లడ్ షుగర్ (ఎఫ్‌బీఎస్), భోజనం అనంతర రక్తంలో చక్కెర పరీక్ష (పీఎల్‌బీఎస్), ఈసీజీ, 2డీ ఎకో పరీక్షలను ఉచితంగా నిర్వహించనున్నారు. గుండె సంబంధిత సమస్యలపై వైద్యుల సంప్రదింపుల సేవలు కూడా అందుబాటులో ఉంటాయి. సంప్రదింపులకు నిబంధనలు వర్తిస్తాయి.

బీమా పథకంపై భీమారం మండలంలో గ్రామాల వారీగా షెడ్యూల్ ఖరారు

13 గ్రామాలకు 8,297 రేషన్ కార్డులు..

నాలుగు దశల్లో పథకం అమలు

భీమారం, ప్రభాతవార్త:

మండలంలోని అర్హులైన కుటుంబాలకు ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా పథకం అమలులో భాగంగా గ్రామాల వారీగా నాలుగు దశల్లో షెడ్యూల్ రూపొందించినట్లు ఎంపీడీవో విజయలక్ష్మి తెలిపారు. భీమారం మండలంలోని 13 గ్రామ పంచాయతీల పరిధిలో మొత్తం 8,297 రేషన్ కార్డులను నాలుగు దశల్లో కేటాయించినట్లు వెల్లడించారు. మొదటి దశలో గోవిందారం, ఒడ్యాడ్, పసునూరు గ్రామాలకు 1,416 రేషన్ కార్డులు, రెండో దశలో రాగోజిపేట, రాజలింగంపేట, రంగాపూర్, భీమారం గ్రామాలకు 2,134 కార్డులు కేటాయించారు. మూడో దశలో దేశాయిపేట, లింగంపేట, మోత్కురావుపేట, కమ్మరిపేట గ్రామాలకు 2,271 కార్డులు, నాలుగో దశలో మన్నెగూడెం, వెంకట్రావుపేట గ్రామాలకు 2,476 కార్డులు కేటాయించినట్లు పేర్కొన్నారు.గ్రామాల వారీగా రూపొందించిన షెడ్యూల్‌ను ప్రజలు గమనించాలని, ఇందిరమ్మ కుటుంబ జీవన బీమా పథకానికి సంబంధించి తమ గ్రామానికి కేటాయించిన దశ వివరాలను తెలుసుకుని సహకరించాలని ఎంపీడీవో విజయలక్ష్మి మండల ప్రజలకు సూచించారు.

సంజయ్ బహిరంగ చర్చకు సిద్ధమా

కోరుట్ల ఎమ్మెల్యే కు సవాల్ విసిరిన జువ్వాడి కృష్ణారావు

కోరుట్ల అర్బన్, ప్రభాతవార్త :

కోరుట్ల ఎమ్మెల్యే కల్వకుంట్ల సంజయ్ పట్టణంలోని గడిబురుజుల స్థలాన్ని వివాదాస్పదం చేసి డబ్బులు దండుకోవాలని చూస్తున్నాడని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వా డి కృష్ణారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ కోరుట్ల పట్టణంలోని పురాతనమైన గడి ప్రాంతాన్ని కాపాడుతాను అని బహిరంగ ప్రకటన చేస్తూ కాంగ్రెస్ పార్టీపై బురద చల్లే ప్రయత్నం చేస్తున్నాడన్నారు. ఒకరోజు 300 అడుగుల దూరంలో నిర్మాణాలు చేయవచ్చని, మరో రోజు 15 అడుగుల దూరంలో నిర్మాణాలు చేయవచ్చని తాను మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి ఈ మేరకు విజ్ఞప్తి చేశానని, ఇలా పూటకో మాట రోజుకు స్టేట్మెంట్ ఇస్తూ ప్రజలను గందరగోళానికి గురి చేసే ప్రయత్నం చేస్తూ అవినీతి తో డబ్బులు సంపాదించే ప్రయత్నం కోరుట్ల ఎమ్మెల్యే సంజయ్ చేస్తున్నాడని అన్నారు. కోరుట్ల నియోజకవర్గంలో ఈనాటి వరకు కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కానీ ఆయన కొడుకు ఎమ్మెల్యే సంజయ్ గాని చేసిన అభివృద్ధి ఏమీ లేదని కొం డ్రికర్ల వంతెన నిర్మిస్తానని ఎన్నికల సమయంలో బాండ్ కాగితం రాసిచ్చి మోసం చేసిన చరిత్ర మీదని కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక కొండ్రి క ర్ల వంతెన నిర్మాణం ప్రారంభించామని త్వరలోనే



పూర్తవుతుందన్నారు. గడి బురుజుల స్థలం అవినీతిపై కోరుట్ల పట్టణంలో ఎక్కడైనా తాము బహిరంగ చర్చకు సిద్ధమని సమయం తేదీ మీరే నిర్ణయించాలని ఎమ్మెల్యే సంజయ్ ని కోరారు . బహిరంగ చర్చకు పట్టణ ప్రజలు అధికారులు అందరి సమక్షంలో చర్చించడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. తమపై ఏ ఒక్క అవినీతి ఆరోపణ నిరూపించిన రాజకీయాల నుంచి తాము శాశ్వతంగా తప్పుకుంటామని కృష్ణారావు అన్నారు. ఈ సమావేశంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, వైస్ చైర్మన్ షాహిద్, నాయకులు పుప్పాల ప్రభాకర్, ఎంబెరి సత్యనారాయణ, పెరుమాళ్ళ సత్యనారాయణ, సంఘ లింగం, నజీర్, చిట్యాల లక్ష్మీనారాయణ, ఆర్ భూమయ్య, రిజ్వాన్, రియాజ్, ఎతిరాజం నరసయ్య, మరిపెడి జనార్ధన్, నయీమ్, తోట గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాల ప్రారంభం

భీమారం, ప్రభాతవార్త



:భీమారం మండల కేంద్రంతో పాటు రాగోజిపేట, వెంకట్రావుపేట, కాచారం గ్రామాల్లో ఫ్యాక్స్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఫ్యాక్స్ చైర్మన్ ఉరుమట్ల లక్ష్మ ణ్ ప్రారంభించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఎన్నారై అడ్వైజరీ కమిటీ సభ్యులు సింగిరెడ్డి నరేష్ రెడ్డి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు నీరటి మల్లేశం లు మాట్లాడుతూ రైతులు పండించిన ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా, జాప్యం, అక్రమాలకు తావులేకుండా పారదర్శకంగా కొనుగోలు చేయాలని సూచించారు. దళారుల ప్రమేయం లేకుండా రైతులకు గిట్టుబాటు ధర అందేలా అన్ని సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచులు చెక్కపెల్లి స్వాతి సంజీవ్, అజిత్ రావ్, కానుగంటి శ్రీనివాస్, చిట్యాల సురేష్, ఉపసర్పంచ్ లు పరమేష్, కంచి రమేష్, దేశెట్టి రాజేందర్, ఫ్యాక్స్ డైరెక్టర్లు చెక్కపెల్లి శంకర్, ఉత్కం శంకర్, కవిత, ఎండి రాయబోస్, ఎండి హైమాద్, కొత్తపల్లి లక్ష్మి నారాయణ, దేసేట్టి గంగాధర్, నర్సా రెడ్డి సీనియర్ నాయకులు బందెల గంగాధర్, ఆవ శంకర్, జిన్నా వినీత్, బలసాని మారుతి, ఎండి సయ్యద్, ఎండి అమిర్, భూరం అరుణ్, పానుగంటి రాజేష్, బర్ల అనుదీప్ ప్రతినిధులు, మార్కెట్ సంబంధిత అధికారులు, రైతులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాఠశాలకు 4 ఫ్యాన్ల అందజేత

కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :



కోరుట్ల మండలంలోని పైడిమడుగు గ్రామానికి చెందిన ఆడేపు శివరాములు స్థానిక ప్రాథమిక పాఠశాలకు నాలుగు ఫ్యాన్లను బహుకరించారు. విద్యార్థుల సౌకర్యార్థం ఫ్యాన్లను అందజేశారు. పాఠశాలకు ఫ్యాన్లు అందించిన దాత శివరాములు గారిని సర్పంచ్, ప్రధానోపాధ్యాయురాలు మరియు గ్రామస్థులు ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ బడుగు భూమేష్, ఉప సర్పంచ్ గాంధారి సుజాత శ్రీనివాస్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆషారాణిలతో పాటు పలువురు గ్రామస్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. .

ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు దాతల చేయూతఉచిత యూనిఫాంల పంపిణీ

భీమారం, ప్రభాతవార్త:



భీమారం మండలంలోని రాజలింగంపేట గ్రామంలోని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు పలువురు దాతలు ఉచితంగా పాఠశాల యూనిఫాంలు పంపిణీ చేసి తమ సేవాభావాన్ని చాటుకున్నారు. పేద విద్యార్థులకు చదువుతో పాటు అవసరమైన సౌకర్యాలు కల్పించాలనే ఉద్దేశంతో దాతలు ముందుకొచ్చి దుస్తులు అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాతలు గూగులవత్ మధు, ఎగుర్ల కుమార్, జడ నగేష్, చిట్యాల సురేష్, కుంభం అంజయ్య, సర్పంచ్ గాజోజి చారి, ఉపసర్పంచ్ నెరెళ్ల సంజన రాజేందర్, ప్రధానోపాధ్యాయులు ఎం. శ్రీనివాస్, డి. శ్రీధర్, ఉపాధ్యాయులు పి. రాజేంద్రప్రసాద్, సంగీత తదితరులు పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి తైక్వాండో ఛాంపియన్‌షిప్‌లో కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థినికి రజత పతకం.

.కోరుట్ల, ప్రభాతవార్త :



జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని బృందావన్ గార్డెన్‌లో ఈ నెల 14, 15 తేదీల్లో నిర్వహించిన ఎస్‌జీఎఫ్ రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీల్లో కోరుట్ల పబ్లిక్ స్కూల్ విద్యార్థిని అయేషా మరియం అద్భుత ప్రతిభ కనబరిచి రజత పతకం సాధించింది.అండర్14 బాలికల విభాగంలో అండర్ 26 కేజీల వెయిట్ కేటగిరీలో పాల్గొన్న అయేషా మరియం ఫైనల్ పోరులో ప్రతిభ కనబరిచి సిల్వర్ మెడల్ కైవసం చేసుకుంది.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గుజ్జెటి వెంకటేష్ మాట్లాడుతూ విద్యార్థిని రాష్ట్రస్థాయిలో రజత పతకం సాధించడం పాఠశాలకు గర్వకారణమని తెలిపారు. చదువుతో పాటు క్రీడలు, ఇతర రంగాల్లోనూ విద్యార్థులు రాష్ట్ర మరియు జాతీయ స్థాయిలో రాణించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పతకం సాధించిన అయేషా మరియంను, ఆమె తండ్రి అతీక్‌ను పాఠశాల ప్రిన్సిపాల్, తైక్వాండో కోచ్ నవనంది రమేష్, అధ్యాపక బృందం అభినందించారు.



దేశ ఐక్యత కోసం ఆత్మబలిదానం చేసిన గొప్ప మహిళ ఇందిరమ్మ

క్కోరుట్ల టౌన్, ప్రభాతవార్త :



తన దేహం ముక్కలైన దేశం ముక్కలు కానివ్వను అని నినదించి ఆత్మబలిదానం చేసిన గొప్ప మహిళ నాయకురాలు దివంగత మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ అని రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జువ్వడి కృష్ణారావు కొనియాడారు. ఇందిరా గాంధీ 109వ జయంతి సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన కోరుట్ల పట్టణంలోని కృష్ణారావు స్వగృహం జువ్వడి భవన్ లో పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తిరుమల గంగాధర్, వైస్ చైర్మన్ షాహిద్, పుప్పాల ప్రభాకర్, ఏం బేరి సత్యనారాయణ, పెరుమాండ్ల సత్యనారాయణ, సంఘ లింగం, నజీర్,చిట్యాల లక్ష్మీ నారాయణ, ఆర్ భూమయ్య, రిజ్వాన్, రియాజ్, ఎతిరాజం నరసయ్య, మరి పెళ్లి జనార్ధన్, తోట గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

గురుకుల కళాశాల ఘటనపై ఉన్నతాధికారుల సీరియస్!

!5గురు విద్యార్థులకు టీసీ, 20 మంది విద్యార్థుల సస్పెన్షన్

కోరుట్ల, ప్రభాతవార్త :



కోరుట్ల పట్టణంలోని కల్లూరురోడ్డు ప్రభుత్వ సాంఘిక సంక్షేమ గురుకుల పాఠశాల రెసిడెన్షియల్ కళాశాలలో సోమవారం జరిగిన ఘటనను ఉన్నతాధికారులు సీరియస్ గా తీసుకున్నారు. కళాశాలలో సోమవారం రాత్రి కొంతమంది విద్యార్థులు నైట్ వాచ్మెన్పై దాడి చేయడంతో పాటూ కళాశాలలో పర్నీచర్, టీవీ, ప్రాజెక్టర్, వాచ్ మెన్ బైక్ ధ్వంసం చేసిన విషయం తెలుయగా, విద్యార్థుల విధ్వంసంపై ఉన్నతాధికారులు ఆదేశాలతో కళాశాల ప్రిన్సిపల్ అశోక్ రెడ్డి చర్యలు తీసుకున్నారు. కళాశాల ఆవరణలో బుధవారం పేరెంట్స్ సమావేశం ఏర్పాటు చేశారు. ఘటనకు బాధ్యులైన పదవ తరగతి చదువుతున్న 5 గురు విద్యార్థులకు టీసీ ఇవ్వడంతో పాటూ మరో 20 మంది పది, ఇంటర్ విద్యార్థులను వారం రోజుల పాటూ కళాశాల నుంచి సస్పెండ్ చేశారు. కాగా కళాశాలలో విద్యార్థులు ధ్వంసం చేసిన పర్నీచర్, బైక్కు సంబంధించి సుమారు రూ.2 లక్షల వరకు నష్టం జరిగిందని ప్రిన్సిపల్ అశోక్ రెడ్డి తెలిపారు. ఈ ఘటనలో డ్యామేజ్ అయినా పర్నీచర్, బైక్ నష్ట పరిహారాన్ని విద్యార్థుల నుంచి రికవరీ చేసేలా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.

ఖేలో ఇండియా యూత్ గేమ్స్ - 2026

నీలమణి లోగోను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఖేలో ఇండియా యూత్ గేమ్స్ - 2026 క్రీడా పోటీలకు సంబంధించి జగిత్యాల జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ ఐఏఎస్ గురువారం నీలమణి లోగోను ఆవిష్కరించారు.ఖేలో ఇండియా యూత్ గేమ్స్ - 2026లో భాగంగా వివిధ క్రీడా అంశాల్లో పోటీలను డిసెంబర్ 11 నుండి 22వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు తెలిపారు. యువతలో క్రీడా నైపుణ్యాన్ని పెంపొందించడంతో పాటు, క్రీడల పట్ల ఆసక్తిని ప్రోత్సహించడం, జాతీయ స్థాయిలో ప్రతిభను చాటుకునేందుకు యువ క్రీడాకారులకు ఈ క్రీడలు మంచి వేదికగా నిలవనున్నాయి.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ యువత చదువుతో పాటు క్రీడల్లో కూడా ఆసక్తి పెంపొందించుకోవాలని, క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ, ఆత్మవిశ్వాసం, పట్టుదలను పెంపొందిస్తాయని తెలిపారు. ఖేలో ఇండియా యూత్ గేమ్స్ వంటి జాతీయ స్థాయి క్రీడా కార్యక్రమాల్లో యువత భాగస్వామ్యం కావాలని సూచించారు.ఈ కార్యక్రమంలో జగిత్యాల రెవెన్యూ డివిజన్ అధికారి మధుసూదన్, వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ఆపదలో ఆపన్నహస్తం..

అనారోగ్యంతో బాధపడుతున్న మహిళకు రూ.2.50 లక్షల ఆర్థిక సాయంఅందించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్

బీర్‌పూర్, ప్రభాత వార్త: జగిత్యాల నియోజకవర్గ ప్రజల ఆరోగ్యం, సంక్షేమమే లక్ష్యంగా జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ నిరంతరం కృషి చేస్తున్నారు. ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలుస్తూ, వారికి మెరుగైన వైద్యం అందేలా చొరవ చూపుతున్నారు. ఇందులో భాగంగానే, బీర్‌పూర్ మండల కేంద్రానికి చెందిన బింగి లలిత అనే మహిళకు ముఖ్యమంత్రి సహాయ నిధి ద్వారా రూ.2 లక్షల 50 వేల విలువైన ఎల్‌వోసీ మంజూరు చేయించారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న బింగి లలిత, ఆర్థిక స్థోమత లేక మెరుగైన చికిత్స చేయించుకోలేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని స్థానిక నాయకులు ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ దృష్టికి తీసుకెళ్లారు. సమస్య తీవ్రతను గుర్తించి వెంటనే స్పందించిన ఎమ్మెల్యే, హైదరాబాద్‌లోని నిమ్స్ ఆసుపత్రిలో ఆమెకు మెరుగైన వైద్యం అందించేందుకు రూ.2 లక్షల 50 వేల ఎల్‌వోసీని మంజూరు చేయించారు. ఈ మేరకు గురువారం జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో లలిత కుటుంబ సభ్యులకు మంజూరు పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ మాట్లాడుతూ.. పేద ప్రజల ఆరోగ్య భద్రతకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, ఆపదలో ఉన్న ప్రతి కుటుంబానికి అండగా నిలుస్తూ మెరుగైన వైద్య సేవలు అందేలా సహకారం అందిస్తున్నామని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుంటామని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజెంగి నందయ్య, బీర్‌పూర్ సర్పంచ్ హరీష్, నాయకులు శ్రీనివాసరావు, డిల్లీ రామారావు, నలువాల సురేష్, సర్పంచ్ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



భూముల రీసర్వే పై ఆర్డీవో బొద్దుల గంగయ్య పరిశీలన

జూలపల్లి,ప్రభాతవార్త:

జూలపల్లి మండలం కాచాపూర్ గ్రామంలో గురువారం భూముల రీ సర్వే పై ఆర్డీవో బొద్దుల గంగయ్య వివరణ కోరారు. మొకపై ఉన్న భూమి కొలతకు సమానంగా ఉన్నదా లేదా అనే వివరాలను సర్వే సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. మిషన్ పనితీరు రైతులకు సమాచారం అందిస్తున్నారా లేదా అనిఆరా తీశారు. రీసర్వేలు అవకతవకలు జరగకుండా రైతులకు న్యాయం చేయాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ దత్తు ప్రసాద్ రావు,డిప్యూటీ తాహసిల్దార్ అనిల్ కుమార్,గ్రామ ఉపసర్పంచ్ దాడి మనోహర్ యాదవ్,జిపిఓ రజిత,సర్వే సిబ్బంది,గ్రామస్తులు,రైతులు పాల్గొన్నారు.



గోదావరిఖనిలో మూడు రోజుల పాటు ఆశీర్వాద పండుగలు

ఈ నెల 21 నుంచి 23 వరకు ఆధ్యాత్మిక కార్యక్రమాలు

వివిధ ప్రాంతాల నుంచి వాక్యోపదేశకుల రాక

కులమతాలకు అతీతంగా పాల్గొనాలని నిర్వాహకుల ఆహ్వానం

గోదావరిఖని, ప్రభాతవార్త: గోదావరిఖని విట్టల్‌నగర్‌లోని 7బి కాలనీలో ఉన్న బేతేలు దర్శన సంఘం ఆవరణలో ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు మూడు రోజుల పాటు ఆశీర్వాద పండుగలు నిర్వహిం చనున్నారు. ఈ కార్యక్రమాలకు సంబంధించి ఏర్పాట్లు చేస్తున్నట్లు బీడీఎస్ చర్చి పాస్టర్ పి. డిలైట్ నతానియేల్ రెడ్డి తెలిపారు.ఈ మూడు రోజుల కార్యక్రమాల్లో భాగంగా గుంటూరు నుంచి బ్రదర్ మాథ్యూస్, ఖమ్మం నుంచి కె.వై. రత్నం, హైదరాబాద్ నుంచి జి.పి. జాస్పర్, సత్యప్రసాద్ హాజరై బైబిల్ సందేశాలు అందించనున్నారు. కుల, మత, జాతి భేదాలకు తావులేకుండా ప్రతి ఒక్కరూ ఈ ఆశీర్వాద పండుగల్లో పాల్గొనవచ్చని పాస్టర్ తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో హాజరై దేవుని వాక్యాన్ని ఆలకించాలని, ప్రార్థనల్లో భాగస్వాములై శాంతి, సమాధానం, ఆధ్యాత్మిక చింతనను పొందాలని ఆయన కోరారు. మూడు రోజుల పాటు జరిగే ఈ కార్యక్రమాలకు భక్తులు, స్థానిక ప్రజలు హాజరుకావాలని నిర్వాహకులు ఆహ్వానించారు.

నిషేధిత ప్రాంతాల్లో డ్రోన్లు ఎగురవేస్తే కఠిన చర్యలు!

రామగుండం సర్కిల్ ఇన్స్పెక్టర్ కృష్ణ కుమార్

ఎన్టీపీసీ, ప్రభాతవార్త: నిషేధిత పారిశ్రామిక ప్రాంతాలు, కీలక ప్రభుత్వ సంస్థల భద్రతకు విఘాతం కలగకుండా ఎన్టీపీసీ పోలీసులు ముందస్తు చర్యలు చేపట్టారు. అనుమతులు లేకుండా డ్రోన్లు ఎగురవేయకుండా ఎనిమిది మందిని గుర్తించి, రామగుండం తహసీల్దార్ ఎదుట హాజరుపరిచి బైండోవర్ చేశారు.ఎన్టీపీసీ పోలీస్‌స్టేషన్ పరిధిలో డ్రోన్లు కలిగి ఉన్న ఎనిమిది మందిని గుర్తించిన పోలీసులు.. సర్కిల్ ఇన్‌స్పెక్టర్ కృష్ణకుమార్ సూచనల మేరకు ఎస్సై వెంకట్ ఆధ్వర్యంలో ఈ చర్యలు చేపట్టారు. ఎన్టీపీసీ, ఆర్ఎఫ్‌సీఎల్‌తో పాటు కీలక పారిశ్రామిక సంస్థలు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా నివాస ప్రాంతాలు, ఇతర సున్నిత ప్రాంతాల్లో పోలీసుల ముందస్తు అనుమతి లేకుండా డ్రోన్లు ఎగురవేయరాదని స్పష్టం చేశారు.ఈ సందర్భంగా సీఐ కృష్ణకుమార్ మాట్లాడుతూ.. పారిశ్రామిక, ప్రజా భద్రత దృష్ట్యా నిషేధిత ప్రాంతాల్లో డ్రోన్ల వినియోగంపై ప్రత్యేక నిఘా ఉంచినట్లు తెలిపారు. పోలీసుల అనుమతి లేకుండా డ్రోన్లు ఎగురవేసి నిబంధనలు ఉల్లంఘించే వారిపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



నిబంధనలకు అనుగుణంగా కొనుగోళ్లు చేయాలి

రైతులు ధాన్యం శుభ్రం చేసి .. విక్రయించాలి

17 తేమ శాతం ఉండేలా చూసుకోవాలి : కలెక్టర్ గరిమ అగ్రవాల్

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా జిల్లాలో ఖరీఫ్ పంట దిగుబడులు కొనుగోళ్లు చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ తెలిపారు.వరి ధాన్యం, పత్తి కొనుగోళ్లపై వివిధ శాఖల అధికారులతో జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో గురువారం జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. వరి ధాన్యం సేకరణ కోసం జిల్లాలో ఇప్పటివరకు ఐకేపీ ఆధ్వర్యంలో 115, పీఏసీఎస్ ఆధ్వర్యంలో 108, మెప్మా ఆధ్వర్యంలో 6 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించామని, ధాన్యం సేకరణ కోసం26 మిల్లులు. ప్రభుత్వ ప్రత్యామ్నాయ గోదాములు సిద్ధంగా పెట్టామని పౌర సరఫరాల శాఖ అధికారులు జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్ళారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రైతులు ధాన్యాన్ని ప్రభుత్వ నిబంధనల ప్రకారం శుభ్రం చేసి 17 శాతం తేమ ఉండేలా చూసుకోవాలని సూచించారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి మద్దతు ధర పొందాలని పిలుపు నిచ్చారు. అన్ని కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని ఆదేశించారు. ధాన్యం రవాణా కోసం వాహనాలు సిద్ధంగా పెట్టాలని రవాణా శాఖ అధికారులకు సూచించారు. ఈ సమావేశంలో డీఆర్డీఓ లక్ష్మీనారాయణ, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి అష్జల్ బేగం, పౌర సరఫరాల శాఖ అధికారి తనూజా, మేనేజర్ గోపాల్, జిల్లా రవాణా శాఖ అధికారి శ్రీనివాస్, సహకార శాఖ అధికారి రామకృష్ణ, మెప్మా ఏపీఓ మీర్జా ఫసహత్ అలీ బేగ్ తదితరులు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

కాల్వ శ్రీరాంపూర్ ప్రభాతవార్త మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద భారత మాజీ ప్రధానమంత్రి, మహిళ శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళుల ర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ, గోపగోని సారయ్య గౌడ్ , మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గజనవేన సాధయ్యసర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు బంగారి రమేష్ సర్పంచులు ఆరెల్లి రమేష్ గాజుల మోహన్ రామచందర్ రెడ్డి మిట్టపల్లి కొమురయ్య మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు, పాల్గొన్నారు.

జాతీయ స్థాయి ఏవియేషన్ ఒలింపియాడ్‌కు విద్యార్థుల ఎంపిక

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త :

జాతీయ స్థాయి ఏవియేషన్ ఒలింపియాడ్‌కు జిల్లాలోని ఇద్దరు కేజీబీవీ విద్యార్థులు ఎంపిక కాగా గురువారం జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ వారిని అభినందించారు. ఈ ఏడాది జాతీయ స్థాయి ఏవియేషన్ ఒలింపియాడ్‌లో దేశవ్యాప్తంగా 12,440కు పైగా పాఠశాలల నుంచి మొత్తం 2,09,280 మంది విద్యార్థులు హాజరుకాగా, జాతీయ స్థాయి ఫైనల్ పోటీలకు దేశవ్యాప్తంగా 145 మంది ప్రతిభావంతులైన విద్యార్థులు మాత్రమే అర్హత సాధించారు.రాష్ట్రం నుంచి మొత్తం ఐదుగురు విద్యార్థులు జాతీయ స్థాయి ఫైనల్‌కు ఎంపిక కాగా, వారిలో ఇద్దరు విద్యార్థినులు తంగళ్లపల్లి కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయానికి చెందిన స్మిత ,9వ తరగతి, రితీష, 10వ తరగతి విద్యార్థులు ఒలింపియాడ్‌లో నిర్వహించిన మూడు దశల పోటీలను విజయవంతంగా అధిగమించి జాతీయ స్థాయి ఫైనల్‌కు అర్హత సాధించడం జరిగిందన్నారు.జిల్లా విద్యార్థినులు జాతీయ స్థాయి పోటీలకు ఎంపికవడం గర్వకారణమని కొనియాడారు. విద్యార్థినులు న్యూఢిల్లీలో పాల్గొననున్న కేజీబీవీ తంగళ్లపల్లి విద్యార్థినుల ప్రతిభను ప్రశంసిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి విజయ సాగర్, జీ సీ డీ ఓ పద్మజ తదితరులు ఉన్నారు.



విద్యార్థులు డ్రగ్స్ కి దూరంగా ఉండాలి .

జూనియర్ సివిల్ జడ్జి వి. మాధవి.

మెట్ పల్లి టౌన్, ప్రభాత వార్త:

విద్యార్థులు మత్తు పదార్తలకి దూరంగా ఉండాలని మెట్ పల్లి జూనియర్ సివిల్ జడ్జి వినుకొండ మాధవి అన్నారు. నవంబర్ 14 నుండి నవంబర్ 27, 2026 వరకు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని దేశవ్యాప్తంగా పక్షం రోజుల ప్రత్యేక అవగాహన ప్రచార కార్యక్రమం లో భాగంగా గురువారం మండల లీగల్ సర్వీసెస్ ఆధ్వర్యంలో పట్టణంలోని విజ్ డమ్ హైస్కూల్ లో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, మత్తు పదార్థాలు రోజుకో రూపం సంతరించుకుంటున్న ఈనాటి రోజుల్లో విద్యార్థులు అప్రమత్తంగా ఉండాలన్నారు. మత్తుపదార్థాల వినియోగం వల్ల కలిగే శారీరక, మానసిక ఆరోగ్యం మరియు చట్టపరమైన దుష్ప్రభావాల గురించి విద్యార్థులకు ఉపాధ్యాయులు కూడా తెలియపర్చవల్సిన అవసరం ఉందన్నారు. బాలల హక్కులను రక్షి ంచడం మరియు అవసరమైన వారికి ఉచిత న్యాయ సహాయం



అందుబాటులో ఉంచడం కోసం హెల్ప్‌లైన్ నంబర్లు 15100 1933 మాదకద్రవ్యాల , మరియు 14446 పునరావాస హెల్ప్‌లైన్ ఉపయోగించుకోవాలన్నారు. అనంతరం విద్యార్థుల చేత డ్రగ్స్ కి దూరంగా ఉంటాం అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమం లో సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ దయ్య రాజారాం, బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఏలేటి రాంరెడ్డి, ప్రధాన కార్యదర్శి నల్ల రాజేందర్, న్యాయవాదులు పుప్పాల భానుమూర్తి, తోగిటి రాజశేఖర్, రాంపల్లి జగన్, నీరటి రమణ, కరస్పాండెంట్ ఎన్నమనేని రామారావు, పాల్గొన్నారు.

దేశ సమగ్రతకు ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయం

వెల్మ కార్పొరేషన్ చైర్మన్ నర్సింగ్ రావు

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త

:దేశ సమగ్రతను కాపాడడంలో గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని వెల్మ కార్పొరేషన్ చైర్మన్ జువాడి నర్సింగ్ రావు పేర్కొన్నారు. గురువారంభారత మాజీ ప్రధానమంత్రి, భారతరత్న ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా మెట్‌పల్లి పట్టణంలో తెలంగాణ రాష్ట్ర వెలమ కార్పొరేషన్ చైర్మన్, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి జువ్వాడి నర్సింగరావు ఘన నివాళులు అర్పించారు. తొలుత జువ్వాడి భవన్‌లో ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పట్టణంలోని ఇందిరమ్మ విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు.ఈ సందర్భంగా జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ భారత తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరా గాంధీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆమె



ధైర్యసాహసాలు, నాయకత్వ లక్షణాలు, దేశ సమగ్రత, సమైక్యత కోసం చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.పేదలు, రైతులు, కార్మికులు, మహిళలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆమె చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు దేశ చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయని తెలిపారు. దేశం కోసం ఆమె చేసిన త్యాగాలు, సేవలు ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని అన్నారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి మున్సిపల్ చైర్మన్ మైలారపు లింబాద్రి, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు మహమ్మద్ రైస్, కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు, వివిధ హోదాల్లో ఉన్న నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఇందిరాగాంధీ ఆశయాలే కాంగ్రెస్ ప్రభుత్వానికి స్ఫూర్తి

టీపీసీసీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్

మెట్‌పల్లి డివిజన్, ప్రభాతవార్త:

భారత మాజీ ప్రధాని, భారతరత్న స్వర్గీయ శ్రీమతి ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా టీపీసీసీ సీనియర్ నాయకులు కొమిరెడ్డి విజయ్ ఆజాద్ గురువారం స్థానిక పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి పట్టణంలోని ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా విజయ్ ఆజాద్ మాట్లాడుతూ.. గరీబీ హటావో నినాదంతో దేశంలో పేదరిక నిర్మూలనకు ఇందిరాగాంధీ విశేష కృషి చేశారని, నిరుపేదలకు ఇందిరమ్మ ఇళ్ల ద్వారా నివాస సౌకర్యం కల్పించారని కొనియాడారు. ఆమె ఆశయాలకు అనుగుణంగా తెలంగాణ ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద, బలహీన వర్గాల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ పథకాలు అమలు చేస్తోందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం

ఇందిరమ్మ జీవిత బీమా పథకానికి గ్రామాల్లో ప్రత్యేక శిబిరాలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త:

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ జీవిత బీమా పథకాన్ని ఈ నెల 20వ తేదీన గౌరవ ముఖ్యమంత్రి చేతుల మీదుగా రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభించనున్నట్లు ఎంపీడీవో సీహెచ్. గణేష్ తెలిపారు.

ద్వారా కోటి కుటుంబాలకు ఆర్థిక భరోసా లభిస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి రూ.5 లక్షల జీవిత బీమా రక్షణ కల్పించడం అభినందనీయమన్నారు. కుటుంబ పెద్దను కోల్పోయిన సమయంలో ఆ కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు ఈ బీమా సొమ్ము అండగా నిలుస్తుందని పేర్కొన్నారు.ఈ పథకం రూపకల్పనపై హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డిని అభినందించారు. అనంతరం పార్టీ నాయకులతో కలిసి సీఎం చిత్రపటానికి క్షీ రాభిషేకం చేశారు.ఈ కార్యక్రమంలో డీసీసీ జిల్లా ఉపాధ్యక్షుడు ఖాలీద్, పట్టణ పార్టీ మాజీ అధ్యక్షుడు జెట్టి లింగం, మెట్‌పల్లి పాత తాలూకా బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎర్రోళ్ల హనుమాన్లు యాదవ్, నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెంట ప్రణయ్ తేజ, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పుట్ట గోపి, ట్రస్ట్ మాజీ చైర్మన్ కొమ్ముల సంతోష్ రెడ్డి, మాజీ సభ్యుడు న్యాయవాది పొట్ట రాజేశ్వర్, మల్లాపూర్ మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు కటకం గంగారెడ్డి, సొసైటీ డైరెక్టర్ గోరువంతుల మారుతి, టీపీసీసీ ఫిషరీస్ రాష్ట్ర కార్యదర్శి పల్లికొండ ప్రవీణ్, సీనియర్ నాయకులు షేర్ రాజు, సోమిడి రాజకుమార్ తదితరులు

ఈ పథకంలో భాగంగా నేటి నుండి ప్రతి గ్రామ పంచాయతీలో నెల రోజుల పాటు నాలుగు విడతలుగా ప్రత్యేక శిబిరాలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ శిబిరాల్లో ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేసి ఇందిరమ్మ జీవిత బీమా పథకానికి సంబంధించిన దరఖాస్తులను స్వీకరించనున్నట్లు వెల్లడించారు. ఇబ్రహీంపట్నం మండలంలోని ప్రతి కుటుంబం ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని, సంబంధిత శిబిరాల్లో దరఖాస్తులు సమర్పించాలని ఎంపీడీవో సీహెచ్. గణేష్ ప్రకటన ద్వారా కోరారు.

ట్రాక్టర్ చోరీ కేసును ఛేదించి..ట్రాక్టర్ ను స్వాదీనం చేసుకొన్న పోలీసులు

వీణవంక, ప్రభాత వార్త:



చోరీ గురైన ట్రాక్టర్ ను, పోలీసులు స్వాధీన పరచుకోని భాది తునికి అప్పగించి,నిందితులను అదుపులోకి తీసుకొన్నట్లు వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి గురువారం తెలిపారు.వివరాల్లోకి వెళితే వీణవంక మండలం చల్లూరు గ్రామానికి చెందిన చుక్క ప్రశాంత్ కు చెందిన స్వరాజ్ ట్రాక్టరు ను తన ఇంటి ముందు పార్కింగ్ చేయగా గుర్తు తెలియని వ్యక్తులు అపహరించుక పోయారని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు ప్రారంభించగా మానకొండూరు మండల కేంద్రానికి చెందిన గడ్డం వెంకటేష్ నిందితుడుగా తేలడంతో అతని నుండి ట్రాక్టర్ ను పరచుకొని పై నిందితు న్ని అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచినట్లు ఎస్సై తెల్పారు.కాగా ఈ కేసు ఛేదించిన పోలీసులను హుజురాబాద్ ఎ సిపి మాధవి, రూరల్ సీఐ పులి వెంకట్, ఎస్సై ఆవుల తిరుపతి లు అభినందించారు.

జమ్మికుంటలో ఘనంగా భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలు.

..జమ్మికుంట రూరల్ ప్రభాతవార్త



:జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో గురువారం భారత మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతివేడుకలు కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశానికి ఆమె అందించిన సేవలను, పేద ప్రజల సంక్షేమం కోసం చేసిన కృషిని స్మరించుకున్నారు. ఇందిరాగాంధీ ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని నాయకులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళా నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు



ప్లాస్టిక్ రహిత గ్రామంగా మొగిలిపేటే లక్ష్యం

మల్లాపూర్, ప్రభాతవార్త:



మల్లాపూర్ మండలం మొగిలిపేట గ్రామంలో ప్రపంచ మరుగుదొడ్ల దినోత్సవం సందర్భంగా స్వచ్ఛ భారత్ మిషన్ ఆధ్వర్యంలో పారిశుధ్యం, ప్లాస్టిక్ నిషేధంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు.గ్రామాన్ని సంపూర్ణ ప్లాస్టిక్ రహితంగా తీర్చిదిద్దాలని గ్రామస్థులు తీర్మానించారు. ప్లాస్టిక్ కవర్లకు బదులుగా గుడ్డ సంచులు, జూట్ బ్యాగులు వినియోగించాలని, చెత్తను వేర్వేరుగా సేకరించాలని అధికారులు సూచించారు.ఈ కార్యక్రమంలో పీడీ డీఆర్డీఏ రఘువరన్, డివిజనల్ పంచాయతీ అధికారి రాజేంద్రప్రసాద్, ఎంపీడీవో శ్రీకాంత్, సర్పంచ్ గోల్కొండ కళా రమేష్, ఉపసర్పంచ్ దండవేని రాజేందర్, అధికారులు, మహిళా సంఘాల సభ్యులు, విద్యార్థులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

గ్యాస్ కనెక్షన్లు మంజూరు చేయాలి.. రూ.500 రాయితీ వెంటనే జమ చేయాలి



మల్లాపూర్ ప్రభాతవార్త:

మల్లాపూర్ మండలంలో కొత్త గ్యాస్ కనెక్షన్లు, అదనపు రీఫిల్ల కోసం ఎదురుచూస్తున్న వినియోగదారులకు వెంటనే సౌకర్యాలు కల్పించాలని ప్రముఖ సామాజిక కార్యకర్త ఏనుగు వెంకట్ రెడ్డి ప్రభుత్వాన్ని కోరారు గ్యాస్ కొరతతో కొత్త కనెక్షన్ల జారీ నిలిచిపోవడంతో పేద, మధ్యతరగతి కుటుంబాలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని తెలిపారు. విదేశాల్లో నివసిస్తున్న లబ్ధిదారులు ఈకేవైసీ చేసుకోవడంలో ఇబ్బందులు పడుతున్నారని, విదేశాల నుంచే ఈకేవైసీ చేసుకునే అవకాశం కల్పించాలని కోరారు. అలాగే మహాలక్షి ్మ పథకం కింద అర్హులైన లబ్ధిదారులకు 20 నెలలుగా రూ.500 గ్యాస్ రాయితీ జమ కావడం లేదని పేర్కొన్నారు. ప్రభుత్వం, గ్యాస్ ఏజెన్సీలు స్పందించి కొత్త కనెక్షన్లు మంజూరు చేయాలని, అదనపు రీఫిల్ల అందుబాటులో ఉంచాలని, పెండింగ్ రాయితీలను వెంటనే జమ చేయాలని, ఈకేవైసీ ప్రక్రియను సరళతరం చేయాలని ఏనుగు వెంకట్ రెడ్డి ఒక ప్రకటనలో విజ్ఞప్తి చేశారు.

లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం

మెట్‌పల్లి అర్బన్, ప్రభాతవార్త:



మెట్‌పల్లి లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం క్లబ్ సభ్యుడు గంగుల పండిత్ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మెట్‌పల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులు, వారి సహాయకులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లయన్స్ క్లబ్ అధ్యక్షులు వెల్ముల శ్రీనివాస్ రావు అధ్యక్షత వహించారు.ఈ సందర్భంగా క్లబ్ సభ్యులు మాట్లాడుతూ జన్మదిన వేడుకలను సేవా కార్యక్రమాల ద్వారా నిర్వహించడం అభినందనీయమన్నారు. సమాజ సేవలో భాగంగా అన్నదాన కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరింటెండెంట్ సాజిద్, జనరల్ సెక్రటరీ బొమ్మెల శివ, క్యాషియర్ జోగ జగదీశ్వర్, ప్రొహర్ తుకారాం, ఇల్లెందుల శ్రీధర్, మర్రి భాస్కర్, మల్లేష్, ఆల్‌రౌండర్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

రాజ్యాంగ దినోత్సవ వేడుకల కరపత్రం ఆవిష్కరణ

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ఈ నెల 26న ఇల్లంతకుంటలో నిర్వహించనున్న భారత రాజ్యాంగ దినోత్సవ వేడుకలకు సంబంధించిన కరపత్రాన్ని బస్ స్టాండ్ ఆవరణలో గురువారం ఆవిష్కరించారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ భారత రాజ్యాంగం కల్పించిన హక్కులు,సమానత్వం,సామాజిక న్యాయం గురించి ప్రజలకు అవగాహన కల్పించాల్సి న అవసరం ఉందన్నారు.రాజ్యాంగ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి ఐక్య వేదిక అధ్యక్షులు రాకేష్,ఎస్సీ ఎస్టీ పర్యవేక్షణ జిల్లా కమిటీ సభ్యుడు బడుగు లింగయ్య,తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి తీపిరెడ్డి తిరుపతిరెడ్డి,బహుజన సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి ఏనుగుల

సమస్యల పరిష్కారానికి రజకులు ఐక్య పోరాటం చేయాలి

రాష్ట్ర అధ్యక్షులు పూసాల సంపత్

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



గ్రామాల్లో రజకుల సమస్యల పరిష్కారానికి ఐక్యపోరాటాలు చేయాలని,సంఘాల నిర్మాణంలోరజక యువకులు ముందుకు రావాలని రాష్ట్ర అధ్యక్షులు పూసాల సంపత్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.తెలంగాణ సాయుధ పోరాట వీరనారి చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై ప్రతిష్ఠించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.గ్రామాల్లోని సావిత్రి సంఘాలకు రజక కార్పొరేషన్ ద్వారా నిధులు కేటాయించి వాటిని బలోపేతం చేయాలని కోరారు.మునిరాజులను బీసీఏలో చేర్చుతామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించడం సరికాదన్నారు.2010లో అప్పటి రాజశేఖర్‌రెడ్డి ప్రభుత్వం బీసీ డీ గ్రూపులో ఉన్న మునిరాజులను మరో గ్రూపులో చేర్చడంపై హైకోర్టులో పిటిషన్ దాఖలైందని,కోర్టు తీర్పు ప్రకారం వారు బీసీడీలోనే కొనసాగుతున్నారని పేర్కొన్నారు.ఓటు బ్యాంకు రాజకీయాల కోసం కులాల మధ్య చిచ్చు పెట్టద్దని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు.

మాజీ ప్రధాని ఇందిరా గాంధీకి ఘన నివాళులు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



భారత మాజీ ప్రధాని,దివంగత ఇందిరా గాంధీ జయంతి వేడుకలను గురువారం ఇల్లంతకుంట మండల కేంద్రంలోకాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇందిరా గాంధీ విగ్రహానికి పలువురు నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలను,ఆమె అమలు చేసిన ప్రజా సంక్షేమ కార్యక్రమాలను నాయకులు స్మరించుకున్నారు.దేశ అభివృద్ధికి,ప్రజల సంక్షేమానికి ఆమె చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరమ్ అధ్యక్షులు రాజు,ఏ ఎం సీ చైర్మన్ సాహిత్య వినయ్ కుమార్,పీఏసీఎస్ డైరెక్టర్ ఒగ్గు రమేష్,మాజీ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు అంతగిరి బాలపోచయ్య,యువజన సంఘాల అధ్యక్షుడు రేగుల కార్తీక్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ బడుగు లింగం,మైనార్టీ మండల అధ్యక్షుడు జమాల్,బద్దం హన్మంతరెడ్డి,గుండేటి రాజు తదితరులు పాల్గొన్నారు.

మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గానికి సన్మానం

..తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్లపల్లి మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గానికి ఘన సన్మాన కార్యక్రమం నిర్వహించారు.మండల కాంగ్రెస్ అధ్యక్షులు మునిగేలా రాజు, సీనియర్ నేత టోనీ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సత్తు శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ గుగ్గిళ్ల శ్రీకాంత్ గౌడ్, డైరెక్టర్లకు మండల కాంగ్రెస్ నాయకులు శాలువాలు కప్పి ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ నూతన చైర్మన్, వైస్ చైర్మన్, పాలకవర్గం నాయకత్వంలో సిరిసిల్ల వ్యవసాయ మార్కెట్ కమిటీ మరింత అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు.కాంగ్రెస్ పార్టీ నాయకత్వం నూతన పాలకవర్గంపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ,రైతులకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.పార్టీ కోసం కష్టపడిన నాయకులు, కార్యకర్తలకు తగిన గుర్తింపు లభించడం సంతోషకరమని, నూతన పాలకవర్గం సమష్టి కృషితో మార్కెట్ కమిటీకి మంచి పేరు తీసుకురావాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు,తంగళ్లపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు,పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



లింగన్న,భాజపా రాష్ట్ర నాయకుడు మ్యాకల మల్లేశం,ఎంఎస్పీ జిల్లా కన్వీనర్ ఖానాపురం లక్ష్మణ్ మాదిగ,ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకుడు గుండ్రెడ్డి రాజు మాదిగ,సుదగోని నారాయణగౌడ్,శ్రీనివాస్,భూమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల భరోసా..
తంగళ్ళపల్లిలో ఇందిరమ్మ బీమా ప్రచారం.

.తంగళ్ళపల్లి,ప్రభాతవార్త.



.తంగళ్ళపల్లిలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు మునిగల రాజు ఆధ్వర్యంలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా ప్రచార కార్యక్రమం నిర్వహించారు.ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా నిర్వహించిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు ఇంటింటికీ తిరిగి కరపత్రాలు పంపిణీ చేసి బీమా పథకంపై అవగాహన కల్పించారు.ప్రతి కుటుంబానికి రూ. 5 లక్షల జీవిత బీమా కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఈ సందర్భంగా నాయకులు తెలిపారు. ప్రతి కుటుంబం ఈ పథకంలో నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

విద్యార్థులే ఉపాధ్యాయులై..పాఠాలు బోధించి

!ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండలంలోని దాచారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.పాఠశాల ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు తూముకుంట నరేందర్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలోపదో తరగతి విద్యార్థులు ఉపాధ్యాయులుగా,పాఠశాల నిర్వహణ బాధ్యతలను చేపట్టి తమ ప్రతిభను చాటుకున్నారు.విద్యార్థిని సుదీక్ష ప్రధానోపాధ్యాయురాలిగా,విష్ణువర్ధన్ డీఈవోగా వ్యవహరించారు.మిగతా విద్యార్థులు ఉపాధ్యాయుల పాత్రలు పోషిస్తూ తరగతుల్లో పాఠాలు బోధించారు.ఈ సందర్భంగా విద్యార్థులు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు,బాధ్యతాయుతమైన ఆలోచనా విధానం,ఆత్మవిశ్వాసం పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని ఉపాధ్యాయులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీను,ఆనంద్,దావిద్, సురేష్,శ్రావణ్,సంజీవ్,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

రైతుల ధాన్యం కొనుగోలు చేయాలనీ వినతి

!ఇల్లంతకుంట, ప్రభాతవార్త

మండలంలోని అన్ని గ్రామాల్లో రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా పూర్తిస్థాయిలో కొనుగోలు చేయాలని బీజేపీ నాయకులు డిమాండ్ చేశారు.ఈ మేరకు గురువారం తహసీల్దార్ రాచకట్ల సురేష్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు.కొనుగోలు కేంద్రాల్లో రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ధాన్యం విక్రయించేందుకు రైతులు రోజుల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితి రాకుండా చూడాలన్నారు.దళారుల ప్రమేయం లేకుండా ప్రభుత్వ మద్దతు ధరకు ప్రతి గింజను కొనుగోలు చేయాలని విజ్ఞప్తి చేశారు.రైతులకు న్యాయం జరిగేలా అధికారులు తక్షణ చర్యలు చేపట్టాలని కోరారు.ఈ కార్యక్రమంలో బీజేపీ నాయకులు మామిడి హరీష్,పినికాసి అనిల్, మల్లేశం,రాజు,బాలరాజు,పర్శరాములు, సంతు, ప్రశాంత్ పాల్గొన్నారు.

సిరిసిల్ల వార్త

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు



సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త

: సిరిసిల్ల పట్టణంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజ్ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. గురువారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా పట్టణంలోని గాంధీ చౌక్ లో ఇందిరాగాంధీ చిత్రపటానికి జిల్లా అధ్యక్షుడు సంగీతం శ్రీనివాస్, జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ, పట్టణ అధ్యక్షుడు సూర దేవరాజు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశ సమగ్రత, ఐక్యత కోసం ఇందిరా గాంధీ చేసిన త్యాగాలు మరువలేనివని కొనియాడారు. గరీబీ హటావో నినాదంతో పేదల అభ్యున్నతికి ఆమె ఎన్నో సంక్షేమ పథకాలను అమలు చేశారని, బ్యాంకుల జాతీయీకరణతో పాటు దేశ రక్షణ రంగంలో భారత్‌ను అగ్రగామిగా నిలిపారని గుర్తు చేశారు. నేటి యువత ఇందిరాగాంధీ ఆశయ సాధనకు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆకునూరి బాలరాజు, బోప్ప దేవయ్య, కౌన్సిలర్ ఆడపు చంద్రకళ, వెంగల లీల, చందన, వెంగళ లక్ష్మీ మ్నరను నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ బడుల్లోనే నాణ్యమైన విద్య

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయడంలో భాగంగా మండలంలోని వల్లంపట్ల ప్రాథమిక పాఠశాల ఆవరణలో నూతనంగా ఏర్పాటు చేసిన పూర్వ ప్రాథమిక విద్యను గురువారం ఘనంగా ప్రారంభించారు.చిన్నారులకు బాల్యం నుంచే విద్యపై ఆసక్తి పెంపొందించడంతో పాటు నాణ్యమైన విద్య అందించడమే లక్ష్యంగా ఈ పాఠశాలను ఏర్పాటు చేసినట్లు పేర్కొన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో పూర్వ ప్రాథమిక విద్య నుంచి ఇంటర్మీడియట్ వరకు ఒకే ప్రాంగణంలో విద్య అందించే దిశగా ప్రభుత్వం చర్యలు చేపడుతోందన్నారు.దీనివల్ల పేద,బడుగు,బలహీన వర్గాల పిల్లలకు ప్రైవేటు పాఠశాలలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా ఉచితంగా నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు.ప్రభుత్వ పాఠశాలల్లో అన్ని వసతులు కల్పిస్తూ విద్యాప్రమాణాలను మెరుగుపరచడమే లక్ష్యమన్నారు.తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించి అందుబాటులో ఉన్న విద్యా అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు.కార్యక్రమంలో మండల విద్యాధికారి చెప్యాల శ్రీనివాస్,గ్రామ సర్పంచ్ నేరెళ్ల విజయ్ గౌడ్,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూస గోవర్ధన్,కటకం శ్రీనివాస్,ఉపాధ్యాయురాలు గూడ రమ్య,విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతివేడుకలు

. .తంగళ్ళపల్లి,ప్రభాతవార్త..



తంగళ్ళపల్లిలో మాజీ ప్రధాని,దివంగత ఇందిరాగాంధీ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మునిగల రాజు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు ఇందిరాగాంధీ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా మునిగల రాజు మాట్లాడుతూ ఇందిరాగాంధీ ఆశయాలే తమకు స్ఫూర్తి అని పేర్కొన్నారు.దేశ ఐక్యత,పేదల సంక్షేమం కోసం ఆమె చేసిన కృషిని గుర్తు చేసుకున్నారు.ఆమె ఆశయాలను కొనసాగిస్తూ కాంగ్రెస్ పార్టీ ముందుకు సాగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల సర్పంచులు,కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

పురుషుడు కుటుంబానికి మూల స్తంభం సీనియర్ సిటిజెన్స్ ఆధ్వర్యంలో పురుషుల దినోత్సవం

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త..

ప్రతి కుటుంబం వెనుక నిశ్శబ్దంగా నిలబడే మూల స్తంభం పురుషుడే నని తెలంగాణ అల్ సీనియర్ సిటిజెన్స్ అసోసియేషన్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ అన్నారు. గురువారం జిల్లా అసోసియేషన్ కార్యాలయం లో అంతర్జాతీయ పురుషుల దినోత్సవం ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందించిన 16 మంది సీనియర్ సిటిజెన్లను హరి అశోక్ కుమార్ అసోసియేషన్ మెమంటోలు అందించి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడు తూ సమాజంలో పురుషులు ఎదుర్కొంటున్న ప్రత్యేక సమస్యలను ప్రస్థావిస్తూ మహిళల భద్రత కు ప్రత్యేక హెల్ప్ లైన్ ఉన్నట్లే పురుషుల భద్రతకు ప్రత్యేక హెల్ప్ లైన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్ ను తమిళనాడు పురుషుల



భద్రత సంఘాలు డిమాండ్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, రాష్ట్ర ఉపాధ్యక్షులు పి. హన్మంత్ రెడ్డి, మైనారిటీ నేత ఎం. డి. యాకూబ్, వివిధ సంఘాల ప్రతినిధులు వి. ప్రకాష్ రావు, బ్రహ్మాయ్య,ఉమ్మడి జిల్లా యువజన జేఏ సీ అధ్యక్షులు ధోనూరి భూమాచారి తదితరులు పాల్గొన్నారు.

రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్ గ్రామాలకు చెందిన 370 మంది లబ్ధిదారులకు రెండవ విడత ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలను బండారి గార్డెన్స్‌లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజంగి నందయ్య,ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి,ప్యాక్స్ చైర్మన్ల కొలుగూరి దామోదర్ రావు,సందీప్ రావు,ఏఎంసీ వైస్ చైర్మన్ అబ్బూరి మల్లేశం గౌడ్,ఎంపీడీఓ రమాదేవి,ఎంపీఓ రవి బాబు,జిల్లా,మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు బొలిశెట్టి గంగారెడ్డి, కట్ట రాజేందర్,అసెంబ్లీ యూత్ అధ్యక్షులు భూమారెడ్డి,గ్రామాల సర్పంచులు,ఉప సర్పంచులు,వార్డు సభ్యులు,సంబంధిత శాఖల అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు,లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

సేవా దృక్పథంతో సమాజ హితానికి కృషి చేయాలిసర్పంచ్ కవిత స్వామిరెడ్డి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



ఎన్ఎస్ఎస్ శిబిరంలో నేర్చుకున్న విషయాలను వాలంటీర్లు నిత్యజీవితంలో ఆచరిస్తూ సమాజ సంక్షేమానికి ఉపయోగించాలని జగిత్యాల మండలం రూరల్ లక్ష్మీపూర్ గ్రామ సర్పంచ్ నల్ల కవిత స్వామిరెడ్డి అన్నారు.జగిత్యాల ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్ ఆధ్వర్యంలో లక్ష్మీపూర్ గ్రామంలో వారం రోజులపాటు నిర్వహించిన శీతాకాల ప్రత్యేక శిబిరం గురువారం ముగిసింది.ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ,వారం రోజులపాటు గ్రామంలో వాలంటీర్లు నిర్వహించిన సేవా, సంక్షేమ కార్యక్రమాలు అభినందనీయమన్నారు. వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు అందించిన సలహాలు,సూచనలు వాలంటీర్ల భవిష్యత్తుకు మార్గదర్శకంగా నిలుస్తాయని పేర్కొన్నారు.అంతకుముందు వాలంటీర్లు డ్రగ్స్,మత్తు పదార్థాల వినియోగం వల్ల కలిగే అనర్థాలపై నినాదాలు చేస్తూ గ్రామంలో అవగాహన ర్యాలీ నిర్వహించారు.అనంతరం శిబిరంలో పాల్గొన్న వాలంటీర్లకు మెమెంటోలు,సర్టిఫికెట్లు అందజేశారు.ఈ సందర్భంగా వాలంటీర్లు శిబిరంలో తమకు ఎదురైన అనుభవాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆలియా మక్సూద్,ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ కొట్టాల తిరుపతిరెడ్డి,ఉప సర్పంచ్ ఎడమల సత్తిరెడ్డి,వార్డు సభ్యులు ప్రతిభ,పవన్,గ్రామ నాయకుడు లక్ష్మారెడ్డి, అధ్యాపకులు రిజ్వానా,సుమేరా,శ్రీలత,మహిత, నర్సయ్య,మజీద్,జమీల్ తదితరులు పాల్గొన్నారు.

దొంతురాల పెద్దమ్మ తల్లిని దర్శించుకున్న బిజెపి రాష్ట్ర నాయకులు ముదుగంటి రవీందర్ రెడ్డి

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:



జగిత్యాల మండలం రూరల్,రఘురాముల కోట తిమ్మాపూర్ గ్రామంలో వెలసిన దొంతురాల పెద్దమ్మ తల్లిని బిజెపి రాష్ట్ర నాయకులు ముదుగంటి రవీందర్ రెడ్డి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు .ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వారికి స్వాగతం పలికి తీర్థప్రసాదాలు అందజేశారు.అనంతరం ప్రజలందరూ సుఖసంతోషాలత ోఆయురారోగ్యాలతో ఉ ండాలని అమ్మవారిని వేడుకున్నట్లు ముదుగంటి రవీందర్ రెడ్డి తెలిపారు.ఈ కార్యక్రమంలో వారితో పాటు నాయకులు చీటి శేఖర్ రావు, సబ్బాని మారుతి ,దుబ్బాక రమేష్, తరాల మహేష్ ,కిషోర్ సింగ్,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

చేనేత పెన్షన్ల కోసం మెడలో ప్లకార్డులతో చేనేత కార్మికుల ఆందోళ

జగిత్యాల,రూరల్ ప్రభాతవార్త:

చేనేత వృత్తినే నమ్ముకుని మూడు దశాబ్దాలుగా జీవనం సాగిస్తున్న తమకు ప్రభుత్వ పెన్షన్లు మంజూరు చేయడంలో తీవ్ర అన్యాయం జరుగుతోందని ఆరోపిస్తూ జగిత్యాల మండలం రూరల్ కన్నాపూర్ గ్రామానికి చెందిన చేనేత కార్మికులు నిరసన బాట పట్టారు.గురువారం వారు మెడలో ప్లకార్డులు ధరించి గ్రామ పంచాయతీ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు.అనంతరం గ్రామ సర్పంచ్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా బాధిత కార్మికులు మాట్లాడుతూ పద్మశాలి కులానికి చెందిన చేనేత కార్మికులకు ప్రభుత్వం అందించే ఆసరా పెన్షన్లు తమకు మంజూరు కాలేదని ఆవేదన వ్యక్తం చేశారు.సిరిసిల్ల ప్రాంతాల్లో తాము చేనేత పనులు చేసినట్లు స్పష్టమైన ధ్రువపత్రాలు ఉన్నప్పటికీ,అధికారులు తమ దరఖాస్తులను తిరస్కరించడం దారుణమని అన్నారు.పెన్షన్ కోసం పలుమార్లు దరఖాస్తు చేసుకున్నా ఫలితం లేకుండా పోయిందని వాపోయారు.ఇప్పటికైనా సంబంధిత ఉన్నతాధికారులు,ప్రజాప్రతినిధులు స్పందించి తమకు చేనేత పెన్షన్లు మంజూరు చేసి ఆదుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభం

కొడిమ్యాల, ప్రభాతవార్త

:రైతులు పండించిన వరి ధాన్యాన్ని ప్రభుత్వ మద్దతు ధరకు విక్రయించుకునేందుకు వీలుగా కొడిమ్యాల మండలంలోని ఏడు గ్రామాల్లో సెర్ప్ (ఐకేపీ) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను గురువారం ప్రారంభించారు. మండలంలోని తిప్పాయపల్లి, చెప్యాల, అప్పారావుపేట, చింతలపల్లి, హిమ్మత్‌రావుపేట, రాంసాగర్, డబ్బుతిమ్మాయిపల్లి గ్రామాల్లో ఆయా గ్రామాల సర్పంచులు, తహసీల్దార్ నరేష్ చేతుల మీదుగా కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా రైతులకు ధాన్యం విక్రయాల్లో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కొనుగోలు కేంద్రాల ద్వారా అవసరమైన సదుపాయాలు కల్పించాలని సూచించారు.కొనుగోలుకు రైతులు దళారులను ఆశ్రయించకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ధాన్యం తూకం, నాణ్యత పరిశీలన, కొనుగోలు ప్రక్రియలో పారదర్శకత పాటిస్తూ రైతులకు న్యాయం జరిగేలా చూడాల్సిన బాధ్యత నిర్వాహకులపై ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమాల్లో ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, ఏపీఎం మల్లేశం, సీసీలు మరియా, కమల, స్వరూప, మంగ, మండల సమాఖ్య అధ్యక్షురాలు సంధ్య, వీఓఏలు రజిత, ప్రవంతి, మోనిక, రమ, ఫరీన్, వాసవి, గ్రామ సంఘాల అధ్యక్షులు, జీపీవో, ఆశా కార్యకర్తలు, కమిటీ సభ్యులు, మహిళలు, రైతులు పాల్గొన్నారు.

జగిత్యాల వార్త

పారిశుధ్య సమస్య పరిష్కరించాలని కమిషనర్ కు బీజేపీ నాయకుల వినతి

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త..



జగిత్యాల పట్టణంలోని 2వ వార్డులో గత కొంతకాలంగా మున్సిపల్ చెత్త సేకరణ వాహనాలు క్రమం తప్పకుండా రావడం లేదు. దీంతో వార్డు ప్రజలు తమ ఇళ్లలో పేరుకుపోతున్న చెత్తను ఎక్కడ వేయాలో తెలియక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఈ సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ బిజెపి నాయకులు మున్సిపల్ కమిషనర్ సత్య ప్రణవ్ ని కలిసి వినతిపత్రం అందజేశారు. 2వ వార్డులో ప్రతిరోజూ చెత్త సేకరణ వాహనాలు క్రమం తప్పకుండా వచ్చేలా చర్యలు తీసుకోవాలని, వార్డులో పేరుకుపోయిన చెత్తను వెంటనే తొలగించి పారిశుధ్య సమస్యను పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి జగిత్యాల పట్టణ అధ్యక్షులు కాశెట్టి తిరుపతి, ప్రధాన కార్యదర్శి ఆముద రాజు, స్థానిక బూత్ అధ్యక్షులు నారాయణ, పవన్ సింగ్ రెండో వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

తల్లీ బిడ్డ ప్రాణాల కోసం రక్తదానం.. మానవత్వానికి నిలువెత్తు నిదర్శనం



జగిత్యాల టౌన్,ప్రభాత వార్త.

.గర్భిణీ మహిళ ప్రాణాలను కాపాడేందుకు అత్యవసర సమయంలో రక్తాన్ని అందించి మానవత్వాన్ని చాటుకున్న రక్తదాతలు షేక్ ఫెరోజ్, షేక్ ముజ్జు.జగిత్యాల పట్టణంలో గర్భిణీ మహిళకు అత్యవసరంగా 3 యూనిట్ల రక్తం అవసరం కావడంతో, సంజీవని శాశ్వత రక్తదాతల శిబిరం ఆధ్వర్యంలో రక్తదాతలు ముందుకొచ్చి రక్తాన్ని అందించారు.చింత సుదీర్ ఆధ్వర్యంలోని సంజీవని శాశ్వత రక్తదాతల శిబిరం ద్వారా ఆపద సమయంలో స్పందించి, తల్లీ బిడ్డ ప్రాణాలకు అండగా నిలిచిన షేక్ ఫెరోజ్, షేక్ ముజ్జు సేవలు అభినందనీయం.

కౌన్సిలర్ కోరు కంటి రాము చొరవతోకమలాకర్‌కు రూ.4 వేల వికలాంగ పింఛన్

జగిత్యాల టౌన్,ప్రభాత వార్త.



జగిత్యాల పట్టణంలోని ఏడో వార్డుకు చెందిన అనుమల్ల కమలాకర్ ఎనిమిదేళ్ల క్రితం జరిగిన ప్రమాదంలో అంగవైకల్యానికి గురయ్యాడు. చికిత్స కోసం లక్షలాది రూపాయలు అప్పులు చేసి ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాడు. ఆయన పరిస్థితిని గుర్తించిన ఏడో వార్డు కౌన్సిలర్ కోరు కంటి రాము చొరవ తీసుకుని నెలకు రూ.4 వేల వికలాంగ పింఛన్ మంజూరు చేయించినట్లు గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పింఛన్ మంజూరు పత్రాన్ని కమలాకర్‌కు అందజేశారు. కార్యక్రమంలో రాష్ట్ర బీసీ సంఘం కార్యదర్శి ముసపట్ల లక్ష్మీనారాయణ, దేవనపల్లి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఐవీవై స్కూల్ ఆధ్వర్యంలో పర్యావరణహిత సర్వే కార్యక్రమం

పర్యావరణ హిత పద్ధతులు పాటిస్తున్న ఉత్తమ గృహాలకు అవార్డులు

కొత్తపల్లి ,ప్రభాతవార్త

పర్యావరణ పరిరక్షణపై అవగాహన కల్పించడమే ధ్యేయంగా ఐవీవై హైస్కూల్ కి సంబంధించిన ఖిగోగ్రీన్ , కమ్యూనిటీ ఔటరీచ్ క్లబ్‌ఖి ఆధ్వర్యంలో నగరంలోని స్థానిక సితారాంపూర్ లో గురువారం వినూత్నమైన సర్వే పోటీలను విజయవంతంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థానిక కార్పొరేటర్ గుమ్మడి రాజ్‌కుమార్ హాజరై, మొక్కలు నాటడం ద్వారా కార్యక్రమాన్ని ప్రారంభించారు. సమాజంలో నివాస గృహాలలో ప్రజలకు పర్యావరణహిత పద్ధతులపై అవగాహన పెంచాలనే ఉద్దేశంతో ఐవీవై విద్యాసంస్థల ఛైర్మన్ పసుల మహేష్ ముందుచూపు సంకల్పంతో ఈ వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. కార్యక్రమంలో భాగంగా స్కూల్ విద్యార్థుల బృందాలు సితారాంపూర్‌లోని నివాస గృహాలను సందర్శించి ప్రత్యేక సర్వే నిర్వహించాయి. ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం, వర్షపు నీటి సంరక్షణ (ఇంకుడు గుంతలు), సోలార్ ప్యానెళ్ల వినియోగం, ఇంటి ఆవరణలో మొక్కలు నాటడం వంటి పర్యావరణ అనుకూల పద్ధతులను ప్రజలు ఎంతవరకు పాటిస్తున్నారనే విషయాలపై వివరాలను సేకరించారు. విద్యార్థుల ఒకటో పాటు ఛైర్మన్ , కార్పొరేటర్



లు స్వయంగా పాల్గొని విద్యార్థులతో కలిసి పలు నివాస గృహాలను సందర్శించారు. స్థానిక ప్రజలతో ముచ్చటిస్తూ వారి ఇళ్లలో పాటిస్తున్న పర్యావరణ అనుకూల పద్ధతులను స్వయంగా పరిశీలించి, వారిని ఎంతగానో అభినందించారు. సర్వే ఆధారంగా అత్యుత్తమ పర్యావరణహిత పద్ధతులను పాటిస్తున్న ఉత్తమ ఇళ్లను ఎంపిక చేసి అవార్డులను అందజేయనున్నారు.ఈ సందర్భంగా ఐవీవై విద్యాసంస్థల ఛైర్మన్ మహేష్ పసుల మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ అనేది మన ఇళ్ల నుంచే ప్రారంభం కావాలని, రాబోయే తరాలకు స్వచ్ఛమైన వాతావరణాన్ని అందించడం మనందరి బాధ్యత అని పిలుపునిచ్చారు. కార్పొరేటర్ గుమ్మడి రాజ్‌కుమార్ మాట్లాడుతూ.. పర్యావరణహిత పద్ధతుల ప్రాముఖ్యతను సమాజంలోకి తీసుకెళ్లడానికి ఐవీవై స్కూల్ తీసుకున్న ఈ చొరవ ఎంతో అభినందనీయమని, ప్లాస్టిక్ రహిత సమాజ స్థాపనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, విద్యార్థులు స్థానిక ప్రజలు పాల్గొన్నారు.

అక్రమ సంబంధం కోసం భార్యను వేధించి ఆత్మహత్యకు కారణమైన భర్త అరెస్ట్

నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు వెల్లడించిన కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఏ. నిరంజన్ రెడ్డి

కరీంనగర్ రూరల్‌ప్రభాతవార్త

కరీంనగర్ రూరల్ మండలం ఇరుకుల్ల గ్రామంలో ఈ నెల 9వ తేదీన వివాహిత శ్రావంతి ఆత్మహత్యకు పాల్పడిన ఘటనలో ఆమె భర్త కొత్తూరి సంపత్‌ను కరీంనగర్ రూరల్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు.ఈ సందర్భంగా కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ. నిరంజన్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం.. వరంగల్ జిల్లాకు చెందిన ఇమ్మడి ముత్తయ్య తన కుమార్తె శ్రావంతికి సుమారు 11 సంవత్సరాల క్రితం ఇరుకుల్ల గ్రామానికి చెందిన కొత్తూరి సంపత్‌తో వివాహం జరిపించారు. వీరికి ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.గత కొంతకాలంగా సంపత్ తన భార్యను వేధిస్తూ, మరో మహిళతో అక్రమ సంబంధం కొనసాగిస్తున్నట్లు పోలీసుల విచారణలో వెల్లడైంది. మరో మహిళను వివాహం చేసుకోవాలనే ఉద్దేశంతో భార్యను వేధించేవాడని, ఈ నెల 9వ



తేదీ రాత్రి మరో మహిళతో వీడియో కాల్స్, చాటింగ్స్ చేస్తుండగా శ్రావంతి గమనించి భర్తను నిలదీసింది.దీంతో సంపత్ దురుసుగా మాట్లాడటంతో తీవ్ర మనస్తాపానికి గురైన శ్రావంతి మరుసటి రోజు ఉదయం ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది.మృతురాలి తండ్రి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన పోలీసులు, అప్పటి నుంచి పరారీలో ఉన్న నిందితుడి కోసం గాలింపు చేపట్టారు. ఈ క్రమంలో బొమ్మకల్ ఫ్లైఓవర్ సమీపంలోని జైలు బంక్ వద్ద సంపత్ ఉన్నట్లు సమాచారం అందడంతో పోలీసులు అతడిని అదుపులోకి తీసుకున్నారు.నిందితుడి మొబైల్ ఫోన్‌ను పరిశీలించగా మరో మహిళతో జరిపిన చాటింగ్స్, మెసేజ్‌లు, వీడియో కాల్స్ వివరాలు లభించాయి. అతడి మొబైల్ ఫోన్‌తో పాటు ద్విచక్ర వాహనాన్ని కూడా స్వాధీనం చేసుకున్నారు. అనంతరం పంచుల సమక్షంలో పంచనామా నిర్వహించి నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించినట్లు కరీంనగర్ రూరల్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఏ. నిరంజన్ రెడ్డి వెల్లడించారు.

అమాట్ 2026 పోస్టర్ ఆవిష్కరణ

కొత్తపల్లి , ప్రభాతవార్త

కొత్తపల్లి లోని అల్ఫోర్స్ ఇటెక్నో పాఠశాలలో తెలంగాణ రాష్ట్ర అతి పెద్ద ఒలంపియాడ్ అయిన అమాట్ 2026 (అల్ఫోర్స్ మ్యాథ్ ఒలింపియాడ్ టెస్ట్) పోస్టర్ (గోడపత్రిక) ను ఆల్ఫోర్స్ విద్యాసంస్థల ఛైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ గణిత శాస్త్రం ద్వారా విద్యార్థులకు ఎంతో మేలు జరుగుతుందని వివిధ పోటీ పరీక్షలకు ఎంతగానో ఉపకరిస్తుందని అన్నారు భారతదేశానికి ప్రత్యేకంగా గణిత శాస్త్రానికి శ్రీనివాస రామానుజన్ చేసిన సేవలు చాలా విశిష్టమైనవి చారిత్రాత్మకమైనవి అని ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఈ పరీక్షను శ్రీనివాస రామానుజన్ జయంతి జాతీయ గణిత దినోత్సవం ను పురస్కరించుకొని అల్ఫోర్స్ అల్ఫోర్స్ విద్యాసంస్థల్లో అమాట్ పరీక్షను చాలా అట్టహాసంగా నిర్వహించడానికి అన్ని సన్నాహాలు చేయడం జరుగుతుందని వెల్లడించారు. ఆల్ ఫోర్స్ విద్యాసంస్థల్లో నిర్వహిస్తామని ఈ సారి పరీక్ష రెండు లెవెల్స్ లో నిర్వహించడం జరుగుతుందని, 1వ లెవెల్ : ఆబ్జెక్టివ్ టైప్ 25 ప్రశ్నలు, ప్రతి ప్రశ్నకు 4 మార్కులు ఉంటాయని, అదే విధంగా సరైన జవాబు కు 4 మార్పులు తప్పు జవాబు కు నెగెటివ్ మార్కు ఉంటుందని చెప్పారు. ఈ పరీక్షను డిసెంబర్ 6 న ఉదయం 10 నుండి 11 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని అర్హత సాధించిన విద్యార్థుల్వవ 2వ లెవెల్ పరీక్షకు అర్హులని చెప్పారు. రెండో లెవెల్ పరీక్షను డిసెంబర్ 15న ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు నిర్వహించడం



జరుగుతుందని ఈ పరీక్షలో 10 ప్రశ్నలు ఇవ్వడం జరుగుతుందని, ప్రతి ప్రశ్నకు 5 మార్కులు, మొత్తం 50 మార్కులకు ఈ పరీక్ష నిర్వహించడం జరుగుతుందని సమీపంలో ఉన్న ఏ అల్ఫోర్స్ పాఠశాల లేదా కళాశాలలోనైనా పరీక్షను రాయవచ్చని పేర్కొన్నారు అన్ని తరగతులలో టాప్ 10 లో ఉన్న వారికి నగదు బహుమతులను అదే విధంగా ప్రతి తరగతి నుండి టాప్ 20 లో ఉన్నటువంటి విద్యార్థులకు సర్టిఫికేట్స్ ఆఫ్ ఎక్సలెన్స్ బహుకరిస్తామని. ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకొని వారి యొక్క ప్రతిభను చాటాలని వారు కోరారు. ఈ పరీక్షకు ఎటువంటి రుసుము లేదని తెలుపుతూ ప్రతి విద్యార్థి ఈ గొప్ప అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తమ ప్రతిభతో ..4,44,444/ స్కాలర్షిప్స్ ను సైతం పొందవచ్చనీ మరిన్ని వివరాలకు 9160294441 9133537444 సంప్రదించాలని సూచించారు ఈ కార్యక్రమంలో వివిధ అల్ఫోర్స్ పాఠశాలల, కళాశాలల ప్రిన్సిపాల్స్, ఉపాధ్యాయులు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు..

రేవంత్ సభకు తరలిన మండల ప్రజలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త

సిద్దిపేటలోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాల్గొనే బహిరంగ సభకు ఇల్లంతకుంట మండలం నుంచి ప్రజలు,ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో తరలివెళ్లారు.మండలంలోవివిధ గ్రామాల సర్పంచులు ,ఉపసర్పంచులు, ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ, అధ్యక్షులు,నాయకులు,కార్యకర్తలు సభకు బయలుదేరారు.వీరితో పాటు పీఏసీఎస్ చైర్మన్,మార్కెట్ కమిటీ చైర్మన్ ఆధ్వర్యంలో నాయకులు,అభిమానులు తరలివెళ్లారు.ప్రత్యేక వాహనాలను ఏర్పాటు చేసుకుని సభా ప్రాంగణానికి చేరుకున్నారు.ముఖ్యమంత్రి సభలో పాల్గొనేందుకు మండల ప్రజలు ఉత్సాహంగా తరలివెళ్లడంతో గ్రామాల్లో సందడి నెలకొంది.

సిలిండర్ పైపు లీకేజితో హోటల్లో మంటలు

ఇల్లంతకుంట, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని నందిని ఉడిపి హోటల్లో గురువారం అగ్నిప్రమాదం చోటుచేసుకుంది.హోటల్లో వంటకు వినియోగిస్తున్న గ్యాస్ సిలిండర్ పైపు పగిలిపోవడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి.దీంతో హోటల్ మొత్తం దట్టమైన పొగతో నిండిపోయింది. అప్రమత్తమైన అక్కడున్న వారు వెంటనే స్పందించి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు.సకాలంలో మంటలను ఆర్పివేయడంతో పెను ప్రమాదం తప్పింది .ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాకపోవడంతో అందరూ ఊపిరి పీల్చుకున్నారు.

కరీంనగర్ వార్త

కరెంటు మోటారు వైరు దొంగల అరెస్ట్

కొత్తపల్లి ప్రభాతవార్త

కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో పలు గ్రామాల్లో కరెంటు మోటార్ వైర్ లను దొంగలిస్తున్న దొంగల ముఠాను కొత్తపల్లి పోలీసులు అరెస్ట్ చేశారువివరాల్లోకి వెళితే.... కరీంనగర్ కి చెందిన సూర శివాజీ తండ్రి సుధాకర్, మన్నె శ్రీను తండ్రి నాని ధనుష్ అను ముగ్గురు వ్యక్తులు కొత్తపల్లి పోలీస్ స్టేషన్ పరిధి లోని కమాన్పూర్ బద్దపల్లీ గ్రామ శివార్లలోని వ్యవసాయ పొలాల్లో కరెంటు మోటార్ లోని వైర్లను కత్తిరించి వాటిని కాల్చి అందులోను రాగి తీగను అమ్ముకోవడానికి సంచి లో రాగి తీగ పట్టుకుని అనుమానాస్పదంగా సంచరిస్తున్నఇద్దరినీ కొత్తపల్లి పోలీసు రేకుర్తి చౌరస్తాలో పట్టుకున్నారు. ముగ్గురు నిన్దుతులపై కేసు నమోదు చేయగా ధనుష్ అనే వ్యక్తి పరారీలో ఉన్నాడు. వీరి నుండి రాగి అందాజ 15 కిలోలు రెండు మోటార్ సైకిళ్లు తో పాటు ఒక కట్టర్ స్వాదీనం చేసుకున్నారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు కొత్తపల్లి స్టేషన్ హౌస్ ఆఫీసర్ బిల్లా కోటేశ్వర్ తెలిపారు,

సీఎం రేవంత్ రెడ్డి సభకు పోటెత్తిన కాంగ్రెస్ శ్రేణులు

మానకొండూరు నాయకులకు కొత్త జోష్

మానకొండూర్, ప్రభాతవార్త :



సిద్దిపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన బహిరంగ సభకు మానకొండూరు నియోజకవర్గ పరిధిలోని గ్రామ గ్రామాన కాంగ్రెస్ శ్రేణులు భారీగా గురువారం తరలివెళ్లాయి. ఎమ్మెల్యే, టీపీసీసీ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పిలుపు మేరకు మానకొండూరు, శంకరపట్నం, తిమ్మాపూర్, గన్నేరువరం, బెజ్జంకి, ఇల్లంతకుంట మండలాల నుండి కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సిద్దిపేటకు తరలి వెళ్ళినారు. 50 ఆర్టీసీ బస్సులు, ప్రైవేట్ వాహనాలు, కార్లలో పార్టీ జెండాలతో ఉత్సాహంగా సభకు బయలుదేరారు. సర్పంచులు, ఉప సర్పంచులు, ఏఎంసీ, పీఏసీఎస్ డైరెక్టర్లు, వార్డు సభ్యులు, పార్టీ అనుబంధ నాయకులు ఉత్సాహంగా బయలుదేరారు. మానకొండూరు మండలంలో జోరుగా తరలింపుమండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రేవెల్లి రాజలింగం, వైస్ చైర్మన్ రేమిడి శ్రీనివాసరెడ్డి, పీఏసీఎస్ చైర్మన్లు ముద్దసాని శ్రీనివాసరెడ్డి, నాగిశెట్టి రాజయ్య, రొంటాల లక్ష్మారెడ్డి సహకారంతో మండలానికి కేటాయించిన 12 ఆర్టీసీ బస్సుల్లో కాంగ్రెస్ శ్రేణులు సిద్దిపేటకు బయలుదేరాయి. ఆయా గ్రామాల సర్పంచులు, పార్టీ అధ్యక్షులు జెండాలు ఊపి బస్సులను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్ర చారి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ గౌడ్, ఏఎంసీ మాజీ చైర్మన్ మర్రి ఓదెలు యాదవ్, మాజీ వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి, సొసైటీ చైర్మన్లు, పలువురు సర్పంచులు, ఉప సర్పంచులు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.శంకరపట్నం నుండి భారీ స్పందన...పీసీసీ సభ్యుడు, మాజీ జెడ్పీటీసీ బత్తిని శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి తిరుపతి ఆధ్వర్యంలో శంకరపట్నం మండలంలోని అన్ని గ్రామాల నుంచి కాంగ్రెస్ శ్రేణులు సిద్దిపేట బహిరంగ సభకు భారీగా తరలివెళ్లాయి. సర్పంచులు, వివిధ సొసైటీల డైరెక్టర్లు, ఉప సర్పంచులు, వార్డు సభ్యులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో సభకు హాజరయ్యేందుకు బయలుదేరారు.పీఏసీఎస్ చైర్మన్లు కీసరి సంపత్, గోపగోని బసవయ్య గౌడ్, గాజుల మహేష్‌తో పాటు పలువురు నాయకులు పాల్గొన్నారు.బెజ్జంకి మండలం లో..బెజ్జంకి మండలంలో మండల కాంగ్రెస్ అధ్యక్షుడు లింగాల శ్రీనివాస్, పాక్స్ ఛైర్మెన్ ఒగ్గ దామోదర్ ఆధ్వర్యంలో పార్టీ శ్రేణులు సారిగా సిద్దిపేట సీఎం సభకు తరలి వెళ్లారు. సిద్దిపేట సభకు బయలుదేరి వెళ్లిన వారిలో వివిధ గ్రామాల సర్పంచులు, ఉప సర్పంచులు , పాక్స్ ఏఎంసి, డైరెక్టర్లు, పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు ఉన్నారు.సిద్దిపేట జిల్లా కేంద్రానికి బెజ్జంకి మండలం చేరువగా ఉండటంతో ఈ మండలం నుంచి భారీ ఎత్తున కార్యకర్తలను తరలించారు.

ఈనెల 22న జరిగే మహాపాదయాత్రను విజయవంతం చేయండి...

..కాంగ్రెస్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి....

.తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సెక్రటేరి జనరల్ ఎక్కేటి సంజీవరెడ్డి..

.జమ్మికుంట రూరల్ ప్రభాతవార్త:

తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఎన్నో త్యాగాలు చేసి, అలుపెరుగని పోరాటాలు సాగించిన ఉద్యమకారుల హక్కుల సాధన కోసం మరో పోరాటానికి సిద్ధమవుతున్నామని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర సెక్రెటరీ జనరల్ ఎక్కేటి సంజీవరెడ్డి అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.ఈనెల 22న మేడారంలో నిర్వహించనున్న 'సమ్మక్క-సారలమ్మ చలో మేడారం' మహాపాదయాత్రను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా గురువారం జమ్మికుంట పట్టణంలో చలో మేడారం మహాపాదయాత్రకు సంబంధించిన పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం సంజీవరెడ్డి మాట్లాడుతూ.. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమకారులు తమ కుటుంబాలను, వ్యక్తిగత జీవితాలను సైతం పక్కనపెట్టి ఉద్యమంలో పాల్గొన్నారని గుర్తు చేశారు. వారి త్యాగాలు, పోరాటాల ఫలితంగానే తెలంగాణ రాష్ట్ర కల సాకారమైందని పేర్కొన్నారు. అలాంటి ఉద్యమకారులకు నేటికీ తగిన గుర్తింపు, గౌరవం, ప్రభుత్వపరమైన భరోసా కల్పించాల్సిన అవసరం ఉందన్నారు.ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ తన మేనిఫెస్టోలో తెలంగాణ ఉద్యమకారులకు పలు హామీలు ఇచ్చిందని, ఆ హామీలను అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని అన్నారు. ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను కేవలం ప్రకటనలకే పరిమితం చేయకుండా, వాటి అమలు ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఉద్యమకారుల సమస్యలను ప్రభుత్వం



దృష్టికి తీసుకెళ్లడంతో పాటు హక్కుల సాధన కోసం ఈనెల 22న ఆదివారం ఉదయం 11 గంటలకు మేడారంలో మహాపాదయాత్ర చేపడుతున్నట్లు తెలిపారు. మేడారంలోని జంపన్న వాగు నుంచి ప్రారంభమై సమ్మక్క-సారలమ్మ గద్దెల వరకు ఈ మహాపాదయాత్ర కొనసాగుతుందని వివరించారు.సమ్మక్క-సారలమ్మల పోరాట స్ఫూర్తిని ఆదర్శంగా తీసుకొని తెలంగాణ ఉద్యమకారుల న్యాయమైన హక్కుల సాధన కోసం ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో భాగస్వాములైన ప్రతి ఉద్యమకారుడు ఈ మహాపాదయాత్రలో పాల్గొని ఐక్యతను చాటాలని కోరారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారం, మేనిఫెస్టో హామీల అమలు లక్ష్యంగా చేపడుతున్న ఈ కార్యక్రమానికి ఉద్యమ సంఘాలు, ప్రజాసంఘాలు, తెలంగాణ అభిమానులు మద్దతుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు.ఉమ్మడి వరంగల్ జిల్లా కమిటీ, ములుగు జిల్లా కమిటీ, రాష్ట్ర కమిటీల ఆధ్వర్యంలో ఈ మహాపాదయాత్ర నిర్వహించనున్నట్లు సంజీవరెడ్డి వెల్లడించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సెక్రెటరీ జనరల్ కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎక్కేటి సంజీవరెడ్డి కరీంనగర్ జిల్లా ప్రెసిడెంట్ అధ్యక్షులు మూడేల్ల కుమారస్వామి హుజురాబాద్ నియోజకవర్గం ఇన్చార్జి ఆరే రమేష్ రెడ్డి మోతే స్వామి పాతకాల ఓదెలు బిట్ల శ్రీనివాస్. ఇల్లందుల శ్రీనివాస్,ఎజ్జు తిరుపతి, పోచం వెంకన్న, కన్నూరి శ్రీనివాసు, గడ్డి కొమురయ్య గడ్డి రాములు తోడేటి జితేందర్,యామ శ్రీనివాస్ అన్నారపు వీరస్వామి,గాజ రాజయ్య,అబ్బీడి శ్రీపాల్ రెడ్డి,దాసరి తిరుపతిరెడ్డి, బండి మల్లయ్య, ఉప్పుల మల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

.వీణవంక, ప్రభాత వార్త:

వీణవంక మండల కేంద్రంలో దేశ తొలి మహిళా ప్రధాని సర్గీయ ఇందిరా గాంధీ 109 వ జయంతి వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎక్కేటి రఘుపాల్ రెడ్డి ఆధ్వర్యములో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా మండల అధ్యక్షునితో పాటు నేతలంతా ఇందిరా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఆమె పదవి కాలములో గరీబ్ హటావో,ఇరువై సూత్రలపాతకాన్ని అమలు చేసిన ఘనత ఇందిరా గాంధీ దేనని మాజీ విండో చైర్మన్ గంగాడి తిరుపతి రెడ్డి అన్నారు.రఘుపాల్ రెడ్డి తో పాటు తదితరులు మాట్లాడుతూ ఆమె దేశ సమైక్యత,సమగ్రత ,అభివృద్ధి కోసం చేసిన సేవలను కొనియాడారు .ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు సాహెబ్ హుస్సేన్, నల్ల కొండల్ రెడ్డి సర్పంచుల ఫోరం



అధ్యక్షుడు గెల్లు శ్రీనివాస్,ఫోరం ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్,జిల్లా ప్రధాన కార్యదర్శి వావినీల సత్యనారాయణ,మాజీ సర్పంచులు చిన్నాల ఐలయ్య,వీరయ్య, సతీష్,మధుకర్ మార్కెట్ డైరెక్టర్ లు సునీల్,రషీద్ నేతలు ఓరెమ్ శ్రీనివాస్, మోటము శ్రీనివాస్, సమ్మిరెడ్డి,గట్టయ్య,లక్ష్మణ్ ,మ్యాడగోని శ్రీనివాస్ తో పాటు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరమ్మ జయంతి వేడుకలు..

. ప్రతి లబ్ధిదారునికి సంక్షేమ పథకాలు అందిస్తాం.. కాంగ్రెస్ నేత ప్రణవ్ బాబు

ఇల్లందకుంట, ప్రభాతవార్త:

బడుగు,బలహీన వర్గాల అభ్యున్నతికి అనేక సంక్షేమ పథకాలు అమలు చేసి, పేద ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడానికి కృషి చేసి, దేశ ఐక్యత, సమగ్రత కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలు మరువలేనివని హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి పొడితల ప్రణవ్ అన్నారు. గురువారం ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా కరీంనగర్ జిల్లా ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రణవ్ పాల్గొని, ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి లబ్ధిదారునికి కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకం అందజేస్తామని, నియోజకవర్గానికి కొత్తగా 4,336 పెన్షన్ మంజూరు అయ్యాయని, సిద్ధిపేట వేదికగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిర భీమా



పథకాన్ని ప్రారంభిస్తారని అలాగే ఇందిరమ్మ చీరల పంపిణీ, నూతనంగా పెన్షన్ మంజూరు అయిన వారికి నిధులు మంజూరు చేస్తారని కాంగ్రెస్ నేత ప్రణవ్ తెలిపారు. సిద్ధిపేట వేదికగా జరిగే ఈ బహిరంగ సభకు భారీ స్థాయిలో పార్టీ నాయకులు పాల్గొంటున్నారని అన్నారు. ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తున్నామని ప్రజల కోసం పని చేసే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఇల్లందకుంట మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, మహిళలు పలువురు పాల్గొన్నారు.

ఘనంగా ఇందిరా గాంధీ జయంతి వేడుకలు

హుజురాబాద్ టౌన్, ప్రభాత వార్త:దేశ తొలి మహిళా ప్రధానమంత్రి, భారతరత్న స్వర్గీయ ఇందిరా గాంధీ 109వ జయంతి వేడుకలను గురువారం హుజురాబాద్ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మేకల తిరుపతి, మండల అధ్యక్షులు కిరణ్‌తో పాటు పలువురు నాయకులు ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ... ఉక్కు మహిళగా పేరొందిన ఇందిరా గాంధీ దేశానికి చేసిన సేవలు అమోఘమని కొనియాడారు. దేశ సమగ్రత, రక్షణతో పాటు పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం ఆమె అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి చరిత్రలో నిలిచిపోయారని గుర్తు చేశారు. ఇందిరా గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకుని కాంగ్రెస్ కార్యకర్తలు ప్రజాసేవకు అంకితం కావాలని, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

రైతులు అధిక రసాయన ఎరువులు వాడకము తగ్గించాలి...శాస్త్రవేత్త

వీణవంక, ప్రభాత వార్త



:రైతులు అధిక రసాయన ఎరువుల వాడకం తగ్గించి ,భూసారాన్ని కాపాడాలని కె వి కె శాస్త్రవేత్త విజయ్ అన్నారు .గురువారం వీణవంక మండలములోని నర్సింగాపూర్ గ్రామములో మండల వ్యవసాయాధికారి గణేష్ ఆధ్వర్యములో గ్రామ సర్పంచ్ జడల రమేష్ అధ్యక్షతన కేతు బచావో అభియాన్ పై రైతులకు అవగాహన సదస్సు జరిగింది.దీనికి ముఖ్య అతిథిగా హాజరైన శాస్త్రవేత్త మాట్లాడుతూ ఎల్నినో ప్రభావంతో నీటి లభ్యత తక్కువగా ఉన్నందున పెసర,మినుములు , బబ్బెర, శనగ,వేరు శనగ,నువ్వులు పంటలను సాగు చేయాలని సూచించారు.అంతే కాకుండా రైతులు తప్పకుండా పంటమార్పిడి చేసుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో విస్తరణాది కారి గౌతమి,జి పి ఓ పద్మ రైతులు పాల్గొన్నారు.

హుజూరాబాద్ వార్త

షిక హాస్పిటల్ లో అడ్వాన్స్ లాప్రోస్కోపీ,లేజర్ సర్జరీ వైద్య సేవలు ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్.

..జమ్మికుంట రూరల్ ప్రభాతవార్త;



జమ్మికుంట పట్టణంలోని రిషిక హాస్పిటల్ లో అడ్వాన్స్ లాప్రోస్కోపీ,లేజర్ సర్జరీ వైద్య సేవలను గురువారం జమ్మికుంట మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్(దిలీప్) ప్రారంభించారు.జమ్మికుంట పట్టణంలోని ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ బి రమేష్ రిషిక మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ లో హన్మకొండ కూరపాటి హాస్పిటల్ డాక్టర్ కూరపాటి రమేష్ లాప్రోస్కోప్,లేజర్ సర్జరీ ప్రతి మంగళవారం జమ్మికుంటలో అందుబాటులోకి తీసుకువచ్చారు. జమ్మికుంట పరిసర ప్రాంత ప్రజలు దూర ప్రాంతాలకు వెళ్లకుండా మన దగ్గరలోనే వైద్య సేవలను అందుబాటులోకి తేవడం అభినందనీయమని పరిసర ప్రాంత ప్రజలు వినియోగించుకోవాలని మున్సిపల్ చైర్మన్ మొలుగు ప్రశాంత్ కుమార్ (దిలీప్) సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్ మాచర్ల రాజు హాస్పిటల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

10వ,29వ వార్డులో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు ఆసరా పింఛన్ మంజూరు పత్రాలు పంపిణీ..



..జమ్మికుంట రూరల్ ప్రభాతవార్త;

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్హులైన లబ్ధిదారులకు ఆసరా పింఛన్లను మంజూరు చేయగా గురువారం జమ్మికుంట మున్సిపాలిటీ పరిధిలోని 10వ వార్డు,29వ వార్డులలో ఆసరా పింఛన్ లబ్ధిదారులకు 10వ వార్డ్ కౌన్సిలర్ తూర్పాటి చందన శంకర్, 29వ వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజు ఇంటింటికి వెళ్లి ఆసరా పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒంటరి మహిళలు, వితంతువులు, దివ్యాంగులు, చేనేత కార్మికులు, గీత కార్మికులకు ఈ కొత్త పెన్షన్లు ఎంతో ఆసరాగా నిలుస్తాయని తెలిపారు.10వ వార్డు కౌన్సిలర్ తూర్పాటి చందన శంకర్ ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేయడంతో లబ్ధిదారులు సంతోషం వ్యక్తం చేశారు.లబ్ధిదారుల ఇంటికి వచ్చి పింఛన్ మంజూరు పత్రాలు అందజేసిన కౌన్సిలర్ తూర్పాటి చందన శంకర్ లకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు. అదేవిధంగా 29వ వార్డులో 29వ వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజు ఆసరా పింఛన్ లబ్ధిదారులకు పింఛన్ మంజూరు పత్రాలను అందజేశారు.

అంత్య క్రియల్లో పాల్గొన్న మాజీ ఎంపిపి

.వీణవంక, ప్రభాత వార్త



:వీణవంక మండలము లో నీ దేశాయ్ పల్లి గ్రామానికి చెందిన బి ఆర్ ఎస్ సీనియర్ నేత చింతలపూడి సంపత్ రెడ్డి తల్లి కనుకవ్వ గురువారం మృతి చెందింది.అదే గ్రామానికి చెందిన మాజీ ఎంపిపి రేణుక తిరుపతిరెడ్డి లు అంతిమ యాత్ర లో పాల్గొని పాడేమోశా రు. ఈ కార్యక్రమములో బి ఆర్ ఎస్ నేతలు ప్రవీణ్,అభిలాష్ రెడ్డి,కపిల్ దేవ్ శ్రీరామ్ రెడ్డి,రమేష్,రామచంద్రములు పాల్గొన్నారు.

ఝాన్సీ లక్ష్మీబాయి ధైర్యసాహసాలు యువతకు స్ఫూర్తిదాయకం

కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ ఏబీవీపీ ఆధ్వర్యంలో 198వ జయంతి.. శ్రీ శక్తి దివస్ నిర్వహణ

పెద్దపల్లి, ప్రభాతవార్త: రాణి ఝాన్సీ లక్ష్మీబాయి చూపిన దేశభక్తి, పోరాట పటిమ నేటి విద్యార్థి లోకానికి, యువతకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమని కళాశాల ప్రిన్సిపాల్ సురేష్ అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ పెద్దపల్లి శాఖ నగర కార్యదర్శి శివ ఆధ్వర్యంలో 198వ రాణి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వరాజ్యం నా హక్కు.. నా ఝాన్సీని ఎవరికీ ఇవ్వను అంటూ బ్రిటిష్ పాలకులను ఎదిరించి స్వాతంత్ర్య సమరంలో పోరాట శంఖారావాన్ని పూరించిన వీరనారి లక్ష్మీబాయి అని పేర్కొన్నారు. ఆమె ధైర్యసాహసాలకు ప్రతిరూపమని, తెల్లదొరలపై కత్తి పట్టి కరవాలమై కదిలిన వీరనారి అని కొనియాడారు. ఒక మహిళగా మాత్రమే కాకుండా దేశానికి శక్తిగా నిలిచిన ఆమె, ఒక ఆడబిడ్డ తలచుకుంటే దేశ చరిత్రను మార్చగలదని నిరూపించారని అన్నారు. కేవలం 23 ఏళ్ల వయసులోనే కత్తి పట్టి తెల్లదొరలను తరిమికొట్టేందుకు పోరాడిన లక్ష్మీబాయి జీవితం అందరికీ ఆదర్శమని తెలిపారు. ఆమె జయంతిని శ్రీ శక్తి దివస్‌గా నిర్వహించుకుంటున్నామని, విద్యార్థులు, యువత కూడా లక్ష్మీబాయి స్ఫూర్తితో దేశం కోసం పనిచేసేలా ఎదగాలని కోరారు. ఈ కార్యక్రమంలో జోనల్ ఇన్‌చార్జి మణిదీపక్, నగర సంయుక్త కార్యదర్శి సాయి హర్ష, సంతోష్, విష్ణోష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





పుస్తక పాఠాలతో పాటు

పౌరాణిక విజ్ఞానం అవసరం....

పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ కృష్ణప్రియ..

రామాయణం సినిమా వీక్షించిన ఐపీఎస్ విద్యార్థులు

సుల్తానాబాద్, ప్రభాతవార్త: విద్యార్థులకు పుస్తక పాఠాలతో పాటు భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, పురాణ ఇతిహాసాలపై అవగాహన అవసరమని ఇండియన్ పబ్లిక్ పాఠశాల చైర్మన్ మాటేటి సంజీవ్ కుమార్, ప్రిన్సిపల్ మాటేటి కృష్ణప్రియ అన్నారు.ఈ సందర్భంగా గురువారం సుల్తానాబాద్‌లోని శ్రీరామ థియేటర్‌లో ఇండియన్ పబ్లిక్ పాఠశాలకు చెందిన ఒకటో తరగతి నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులకు రామాయణం సినిమాను ప్రదర్శించారు. విద్యార్థులు ఎంతో ఆసక్తిగా సినిమాను వీక్షించారు.రామాయణం ద్వారా శ్రీరాముడి ఆదర్శ జీవితం, ధర్మనిరతి, తల్లిదండ్రుల పట్ల గౌరవం, సోదర ప్రేమ, సత్యనిష్ఠ, మంచి నడవడిక వంటి విలువలను విద్యార్థులు తెలుసుకునే అవకాశం కలిగిందని వారు పేర్కొన్నారు. విద్యార్థులకు విద్యతో పాటు వ్యక్తిత్వ వికాసం, జీవిత విలువలను అందించడమే పాఠశాల లక్ష్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

మోదీని విమర్శిస్తే ఆకాశం పై ఉమ్మేసినట్టే..

అక్రమ అరెస్ట్ లతో ఉద్యమాలను అణిచివేయలేరు బీజేపీ

పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్

జూలపల్లి,ప్రభాతవార్త: భారతదేశ కీర్తి పతాకాన్ని ప్రపంచవ్యాప్తంగా ఎగరవేసిన నరేంద్ర మోదీనీ విమర్శిస్తే ఆకాశం పైన ఉమ్మేసినట్టే అవుతుందని బీజేపీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షులు అమరగాని ప్రదీప్ కుమార్ అన్నారు.జీవితం మొత్తం దేశానికి అంకితం చేసి సమాజసేవలో లీనమైన మోదీ దిష్టిబొమ్మ దహనం చేయడం కాంగ్రెస్ నేతల అవివేకానికి నిదర్శనమన్నారు.పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ దిష్టిబొమ్మ దహనం చేయడాన్ని నిరసిస్తూ జూలపల్లి మండల కేంద్రంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దహనానికి యత్నించిన బిజెపి నేతలను ముందస్తుగా అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ కు తరలించారు. అక్రమ అరెస్టులను ఖండిస్తూ భారతీయ జనతా పార్టీ పెద్దపల్లి జిల్లా ఉపాధ్యక్షుడు అమరగాని ప్రదీప్ కుమార్ మాట్లాడారు.. బీజేపీ కార్యకర్తల క్యారెక్టర్ ను ప్రశ్నించే అర్హత పూటకో పార్టీ మార్చే కాంగ్రెస్ నేతలకు లేదన్నారు. అధికారంలోకి వచ్చే ముందు ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై దృష్టి పెట్టాలని,ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడే కాంగ్రెస్ నేతలకు గ్రామాల్లో తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కంకణాల జ్యోతిబసు,తీగల అశోక్ గౌడ్,మల్లెత్తుల అంజి యాదవ్, మెరుగు రమేష్,పెద్దల ఐలయ్య, కుమార స్వామి పాల్గొన్నారు.





డ్రగ్స్ మత్తులో భవిష్యత్తును నాశనం చేసుకోవద్దు....

చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నుచ్చు శ్రీనివాస్..

డ్రగ్స్ వినియోగంపై విద్యార్థినులకు అవగాహన

సుల్తానాబాద్, ప్రభాతవార్త: డ్రగ్స్ మత్తులో పడి బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని చీఫ్ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ నుచ్చు శ్రీనివాస్ విద్యార్థినులకు సూచించారు. తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ, హైదరాబాద్ ఆదేశాల మేరకు, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ సునీత కుంచాల సూచనలతో గురువారం సుల్తానాబాద్ పట్టణంలోని మహాత్మా జ్యోతిబాపూలే మహిళా డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ వినియోగంపై న్యాయ అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా నుచ్చు శ్రీనివాస్, డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ భాను కృష్ణ మాట్లాడుతూ.. నేటి యువత మత్తు పదార్థాలకు బానిసై తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డ్రగ్స్ వినియోగం వల్ల ఆరోగ్యం దెబ్బతినడంతో పాటు చదువు, కుటుంబం, వ్యక్తిగత జీవితం కూడా తీవ్రంగా ప్రభావితమవుతాయని హెచ్చరించారు. మత్తు పదార్థాలకు అలవాటుపడితే ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడమే కాకుండా, డబ్బు కోసం నేరాలకు పాల్పడే ప్రమాదం ఉందన్నారు.తల్లిదండ్రులు ఎంతో కష్టపడి సంపాదించిన డబ్బును ఇలాంటి వ్యసనాలకు ఖర్చు చేస్తూ వారిని క్షోభకు గురిచేయవద్దని హితవు పలికారు. స్నేహితుల ప్రోద్బలంతో కూడా మత్తు పదార్థాల జోలికి వెళ్లవద్దని విద్యార్థినులకు సూచించారు. మాదకద్రవ్యాల వినియోగం వల్ల కలిగే అనర్థాలు, వాటికి దూరంగా ఉండాల్సిన ఆవశ్యకతను వివరించారు. ఎవరైనా మాదకద్రవ్యాలకు బానిసైతే వారికి కౌన్సెలింగ్, చికిత్స, పునరావాస సేవలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు.మాదకద్రవ్యాల వినియోగం, విక్రయాలకు సంబంధించిన సమాచారం తెలిస్తే వెంటనే సమీప పోలీస్‌స్టేషన్‌లో లేదా జిల్లా న్యాయ సేవాధికార సంస్థకు 15100 టోల్‌ఫ్రీ నంబర్ ద్వారా తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ బి. వనజ, అధ్యాపకులు, విద్యార్థినులు పాల్గొన్నారు.

ఇంటర్ విద్యార్థులకు ఉచిత పాఠ్యపుస్తకాల పంపిణీ

జూలపల్లి,ప్రభాతవార్త: మండలం పెద్దాపూర్ గ్రామంలోని మోడల్ స్కూల్ లో నిన్న ప్రారంభమైన యంగ్ ఇనిస్ట్యూట్ ఆఫ్ ఎక్సలెన్స్ కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వం ఇంటర్మీడియట్ చదువుతున్న విద్యార్థులకు ఉచిత పాఠ్య పుస్తకాలను గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్ ముఖ్యఅతిథిగా పాల్గొన్న సమావేశంలో గ్రామ సర్పంచ్,మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ వి. సరిత, ఉపాధ్యాయుల చేతుల మీదుగా అందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ వి. సరిత, గ్రామ సర్పంచ్ తొగరు శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రభుత్వము కల్పించిన ఈ బంగారు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోని ఐఐటి జెఈఈ, నీట్ పరీక్షల్లో మంచి ర్యాంకు సాధించి ఉజ్వలమైన భవిష్యత్తు కలిగి ఉండాలని ఆకాంక్షించారు.



పెద్దపల్లి వార్త



అన్ని వార్డుల్లో మౌళిక వసతుల కల్పనకు చర్యలు

పెద్దపల్లి మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య,

9,14వ వార్డుల్లో పారిశుధ్య పనుల పరిశీలన

పెద్దపల్లి, ప్రభాతవార్త: పెద్దపల్లి పట్టణంలోని అన్ని వార్డుల్లో అవసరమైన మౌలిక వసతులు కల్పించేందుకు చర్యలు చేపడుతున్నట్లు మున్సిపల్ చైర్మన్ నూగిళ్ల మల్లయ్య తెలిపారు. శానిటేషన్ స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా 9, 14వ వార్డుల్లో స్థానిక కౌన్సిలర్లు నాదీమ్, అస్లాం పర్వేజ్‌తో గురువారం కలిసి పర్యటించారు. ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు ఆధ్వర్యంలో పట్టణ అభివృద్ధికి సీసీ డ్రైనేజీలు, సీసీ రోడ్లు, అవసరమైన ప్రాంతాల్లో యూజీడీ నిర్మాణాలు చేపడతామని తెలిపారు. 9వ వార్డు చైతన్య కాలనీ2లో రోడ్డు లేక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని కౌన్సిలర్ నాదీమ్ తెలపడంతో వెంటనే మట్టి రోడ్డు వేయించారు. 14వ వార్డులో మిషన్ భగీరథ నల్ల కనెక్షన్లు లేక నీటి ఇబ్బందులు ఎదురవుతున్నాయని స్థానికులు చైర్మన్ దృష్టికి తీసుకురాగా, పనులు త్వరగా పూర్తి చేసి ఇంటింటికీ నీరు అందించాలని అధికారులను ఆదేశించారు. మురికి కాలువలు, రోడ్లపై చెత్త వేయకుండా మున్సిపల్ సిబ్బందికి అందించాలని, స్వచ్ఛ పెద్దపల్లి సాధనకు ప్రజలు సహకరించాలని కోరారు. కార్యక్రమంలో జూనియర్ అసిస్టెంట్ ఆరెపల్లి సురేందర్, వార్డు అధికారులు సంజీవ్, కుమార్, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు రామ్మోహన్ రెడ్డి, పులిపాక రాజు, జవాన్లు మోహన్, కరుణాకర్, చిన్న, వేణు, బొంగోని అనిల్, ఎలక్ట్రిషన్లు రసూల్, సత్యం, వాటర్ సప్లై లైన్‌మెన్లు శ్రీనివాస్, ప్రశాంత్, ప్రజలు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డ పెళ్లికి

భగవతీ హెల్పింగ్ హ్యాండ్స్ చేయూత

రూ.20 వేల విలువైన వివాహ సామగ్రి అందజేత

ఎన్టీపీసీ, ప్రభాతవార్త: నిరుపేద కుటుంబానికి చెందిన అస్మిత వివాహానికి శ్రీ భగవతీ హెల్పింగ్ హ్యాండ్స్ ట్రస్ట్ అండగా నిలిచింది. ఈ నెల 21న అస్మితకు దొంగల శశికుమార్‌తో జరగనున్న వివాహాన్ని పురస్కరించుకుని రూ.20 వేల విలువైన స్టీల్ సామగ్రిని ట్రస్ట్ అందజేసింది.ఈ సందర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు కంకటి రవిగౌడ్ మాట్లాడుతూ.. కూలి పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న సింగనవేణి రజిత-పోచమల్లు కుటుంబ ఆర్థిక పరిస్థితిని గుర్తించిన శశికుమార్ కుటుంబం వరకట్నం లేకుండా, సొంత ఖర్చులతో ఆదర్శ వివాహం జరిపించేందుకు ముందుకు రావడంఅభినందనీయమన్నారు. ఈ విషయం తమ దృష్టికి రావడంతో బాధ్యతగా భావించి వివాహ సామగ్రిని అందించినట్లు తెలిపారు. పేదింటి ఆడబిడ్డల వివాహాలకు, ఆపదలో ఉన్నవారికి, పేద విద్యార్థులకు చేయూత అందించడమే ట్రస్ట్ లక్ష్యమని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో పైడా సాయి, బుద్దే సతీష్, ధర్మాజీ అరుణ్, భూక్యా రవి నాయక్, కాసనగొట్టు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

కొడిమ్యాల, ప్రభాతవార్త:

భారత మాజీ ప్రధానమంత్రి, ఉక్కు మహిళగా పేరుగాంచిన స్వర్గీయ ఇందిరాగాంధీ 108వ జయంతి వేడుకలను గురువారం కొడిమ్యాల మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాలలు వేసి నాయకులు, కార్యకర్తలు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ దేశ తొలి మహిళా ప్రధానమంత్రిగా ఇందిరాగాంధీ దేశానికి అందించిన సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. దేశ సమగ్రత, ఐక్యత, అభివృద్ధి కోసం ఆమె తీసుకున్న నిర్ణయాలు భారత చరిత్రలో ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్నాయని అన్నారు. పేదల సంక్షేమం, బలహీన వర్గాల అభ్యున్నతికి ఆమె చేసిన కృషి మరువలేనిదని కొనియాడారు. ధైర్యసాహసాలతో దేశానికి నాయకత్వం వహించిన ఇందిరాగాంధీ జీవితం, ప్రజాసేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శప్రాయమని పేర్కొన్నారు. ఆమె ఆశయాలను కొనసాగిస్తూ ప్రజాసేవలో ముందుకు



సాగడమే ఆమెకు అందించే నిజమైన నివాళి అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగభూషణ్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ ప్రసాద్, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ రాజేశ్, డైరెక్టర్ రాజమల్లు, సర్పంచ్ మహేష్, మాజీ ఎంపీటీసీ మల్లారెడ్డి, రాజేందర్, స్వామి, సురేందర్ రెడ్డి, రమేష్, సల్మాన్, నజీర్, రవి, స్వామి తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ సామాజిక భద్రత కల్పించడమే ప్రభుత్వ లక్ష్యం



కొడిమ్యాల, ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలం తిర్మలాపూర్ గ్రామ పంచాయతీ ఆవరణలో నూతనంగా అర్హత పొందిన లబ్ధిదారులకు పెన్షన్ ప్రొసీడింగ్ పత్రాలను పంపిణీ చేశారు. గ్రామ సర్పంచ్ అంజయ్య తన చేతుల మీదుగా లబ్ధిదారులకు పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన మొత్తం 39 మంది లబ్ధిదారులకు పెన్షన్ ప్రొసీడింగ్ పత్రాలు అందజేశారు. ఇందులో 25 మంది వితంతువులు, 6 మంది దివ్యాంగులు, 6 మంది ఒంటరి మహిళలు, 2 మంది గీత కార్మికులు ఉన్నారు. కొత్తగా పెన్షన్ మంజూరు కావడంతో లబ్ధిదారులు హర్షం వ్యక్తం చేశారు. సామాజిక భద్రతా పింఛన్లు ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న పేద కుటుంబాలకు ఎంతగానో అండగా నిలుస్తాయని ఈ సందర్భంగా పేర్కొన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా కృషి చేస్తామని తెలిపారు.

మిషన్ భగీరథ అధికారులతో ఎమ్మెల్యే సంజయ్ కుమార్ సమావేశం



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌జగిత్యాల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మిషన్ భగీరథ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు.ఈ సందర్భంగా జగిత్యాల నియోజకవర్గ పరిధిలో ప్రజలకు మంచినీటి సరఫరాలో ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అధికారులు ముందస్తు చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే సూచించారు. ఎల్ నీ నో ప్రభావం దృష్ట్యా ప్రజలకు నిరంతరాయంగా, మెరుగైన తాగునీటిని అందించేందుకు అధికారులు ప్రత్యేక చొరవ చూపాలని, నీటి సరఫరా సమస్యలు ఉన్న ప్రాంతాలను గుర్తించి వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు.ప్రజలకు తాగునీటి ఇబ్బందులు కలగకుండా అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని ఎమ్మెల్యే తెలిపారు.ఈ సమావేశంలో ఏఈ లు చందన్, కృష్ణ, రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బాలముకుందామును పరామర్శించిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్



జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:

జగిత్యాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాల ముకుందం హైదరాబాద్ యశోద ఆసుపత్రిలో గుండె కు స్టెంట్ చికిత్స చేసుకోగా వారిని పరామర్శించి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్న జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ వెంట డా.పుప్పాల శ్రీధర్ ఉన్నారు.

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త



:మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా ఘన నివాళులు అర్పించిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్‌జగిత్యాల జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద భారత మాజీ ప్రధాని స్వర్గీయ శ్రీమతి ఇందిరా గాంధీ గారి జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ గారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ దేశ సమగ్రత, సమైక్యత, అభివృద్ధి కోసం ఇందిరా గాంధీ గారు చేసిన సేవలను స్మరించుకున్నారు. దేశ చరిత్రలో ఆమె సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు.ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం అమలు చేయడం జరుగుతుంది అని అన్నారు.పేద మధ్యతరగతి ప్రజలు పక్షాన ముఖ్య మంత్రి గారికి ధన్యవాదాలు తెలిపారు.ఇందిరా గాంధీ హయాంలో నిర్మించిన ప్రాజెక్ట్ లు కెనాల్ వ్యవస్త తో వ్యవసాయ రంగం అభివ్రుద్ది చెందించి అన్నారు.జగిత్యాల జిల్లా కేంద్రంలో అనేక కార్యాలయాలు ఇందిరా హయంలో ఏర్పాటు చేసినవే అని అన్నారు.జగిత్యాల పట్టణంలో 31 వేల కుటుంబాలకు రేపటి నుంచి ఇందిరమ్మ కుటుంబ బీమా పథకం దరఖాస్తుల స్వీకరణ ప్రారంభం కానుందని అన్నారు.జగిత్యాల పట్టణ అభివ్రుద్ది కి నిరనతరం కృషి చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గాజెంగి నందయ్య, జగిత్యాల మున్సిపల్ చైర్మన్ సమిండ్ల వాణి శ్రీనివాస్ పట్టణ వర్కింగ్ ప్రెసిడెంట్ గట్టు సతీష్, ఏఎంసీ చైర్మన్ గడ్డం నారాయణ రెడ్డి,మాజీ మున్సిపల్ ఛైర్మన్ లు గిరి నాగభూషణం అడువల జ్యోతి లక్ష్మణ్ జిల్లా సర్పంచుల ఫోరం బొలిశెట్టి గంగారెడ్డి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా శ్రీ లక్ష్మీ గణపతి ప్రతిష్ఠాపన వేడుకలు మహా గణపతి హోమంలో పాల్గొన్న భక్తజనం

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త



:హుజూరాబాద్ పట్టణంలోని బోర్నపల్లి రోడ్డులో ఉన్న శ్రీ లక్ష్మీ గణపతి ఆలయ విగ్రహ ప్రతిష్ఠాపన మహోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. గత రెండు రోజులుగా వేద పండితుల ఆధ్వర్యంలో ఆగమ శాస్త్రం ప్రకారం వివిధ పూజా కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా గురువారం ఉదయం సుబ్రమణ్య మఠం పీఠాధిపతి డాక్టర్ విద్యా ప్రసన్న తీర్థ స్వామీజీ మార్గదర్శకత్వంలో మహా గణపతి హోమం, పంచసూక్త పారాయణం భక్తిశ్రద్ధలతో జరిగాయి. అంతకుముందు మంటప పూజలు, అష్టదిక్పాలక హోమం, విశ్వాంబర పూజ, స్వస్తివాచనం, కుంకుమార్చన, దీపారాధన, పుష్పాధివాసం, వేద పఠనం వంటి ప్రత్యేక క్రతువులను శాస్త్రోక్తంగా నిర్వహించారు. అనంతరం ఆలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విద్యా ప్రసన్న తీర్థ స్వామీజీని భక్తులు దర్శించుకుని ఆయన ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణమంతా వేద మంత్రోచ్చారణలు, భక్తుల కోలాహలంతో ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. హుజూరాబాద్ పట్టణంతో పాటు సమీప గ్రామాల నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఎవరికీ ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం కమిటీ కార్యవర్గం, కౌన్సిలర్లు అన్ని ఏర్పాట్లను పర్యవేక్షించారు.

చొప్పదండి వార్త

ఇందిరాగాంధీ ఆశయ బాటలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం

మల్యాల, ప్రభాతవార్త:



మల్యాల మండల కేంద్రంలో భారత దేశ తొలి మహిళా ప్రధాని, ఉక్కు మహిళ ఇందిరా గాంధీ జయంతిని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలోగురువారం బ్లాక్ చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు, ఈ సందర్భంగా, మండల కాంగ్రెస్ శ్రేణులు ఇందిరా గాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు, అనంతరం, శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ, ఇందిరమ్మ జయంతి సందర్భంగా ఆమె ఆశయాలను కొనసాగించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రజాపాలన కొనసాగుతుందని, ఇందిరమ్మ జయంతి రోజు కోటిమందికి జీవిత బీమా పథకాన్ని ప్రవేశపెట్టడం గొప్ప వరం లాంటిది అన్నారు, ప్రజాసేవే ప్రథమ కర్తవ్యం గా చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం నియోజకవర్గ ప్రజలకు అందుబాటులో, ఆపద సమయంలో అండగా ఉంటున్నారని పేర్కొన్నారు, కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నక్క అనిల్, సింగిల్ విండో చైర్మన్లు రామలింగారెడ్డి, గంగాధర్, సీనియర్ నాయకులు దారం ఆది రెడ్డి, మ్యాక లక్ష్మణ్, హనుమంతు, సత్తయ్య,గణేష్ ,బండి రవి, బీవీ రమణ, హరినాథ్, వెంకన్న,మురళి, ప్రసాద్ , శ్రీకాంత్, తిరుపతి గౌడ్, మనోజ్ క్రాంతి, సంజీవ్ గౌడ్ పాల్గొన్నారు,

రామాలయం నిర్మాణానికి విరాళం అందించిన చిరంజీవి



మల్యాల ,ప్రభాతవార్త:

మల్యాల మండలంలోని బలవంత పూర్ గ్రామస్థుల ఆధ్వర్యంలో చేపట్టిన శ్రీరామ మందిరం నిర్మాణ లో భాగంగా చేపడుతున్న పనులకు ఆలయ అభివృద్ధికి చేయూతనివ్వాలని స్థానికులుగురువారం కొండగట్టు లోని ప్రముఖ వ్యాపారి సుధగోని చిరంజీవి గౌడ్ ను కోరారు, ఈ మేరకు ఆయన ఆలయ నిర్మాణానికి రూ, 25 116 విరాళం అందజేశారు, బలవంతపూర్ లో శ్రీరామ మందిరం నిర్మించడం వల్ల ఆధ్యాత్మికం తో భక్తులకు ఎంతో మేలు కలుగుతుందని, ఈ సందర్భంగా చిరంజీవి పేర్కొన్నారు, కార్యక్రమంలో దొమ్మాటి తిరుపతి, జంగిలి శ్రీశైలం, కోటె నారాయణ, కాసర్ల దేవయ్య, సురేష్ గౌడ్ పాల్గొన్నారు,

ప్రమాదవశాత్తు కిందపడి విద్యార్థిని మృతి

కోరుట్ల, ప్రభాతవార్త :



కథలాపూర్ మండలంలోని తక్కలపెల్లి గ్రామానికి చెందిన గుగ్గిళ్ల లక్ష్య (17) ప్రమాదవశాత్తు జారిపడి మృతి చెందిన సంఘటన గురువారం చోటుచేసుకుంది. వివరాల ప్రకారం కోరుట్ల పట్టణంలోని మాస్టో జూనియర్ కళాశాలలో ద్వితీయ సంవత్సరం చదువుతున్న లక్ష్య అనే విద్యార్థిని కాలేజీ ముగిశాక బుధవారం ఆర్టీసీ బస్టాండ్ కు చేరుకుంది. ఈ క్రమంలో ఆర్టీసీ బస్సులో సీట్లో కర్చీఫ్ వేసేందుకు గా ను ప్రయత్నిస్తుండగా కాలుజారి కింద పడిపోయింది. గమనించిన విద్యార్థులు పాఠశాల కరస్పాండెంట్ ఆకుల రాజేష్ కు సమాచారం అందించారు. దీంతో అధ్యాపకులు ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. మెరుగైన వైద్యం కోసం హైదరాబాదులోని మెడికవర్ ఆస్పత్రికి తరలించారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ గురువారం రాత్రి

బాధిత గౌడ కుటుంబానికి రూ. 15,000 ఆర్థిక సహాయం అందజేత

బోయిన్ పల్లి ప్రభాత వార్త

బోయినపల్లి మండలం మల్కాపూర్ గ్రామానికి చెందిన పల్లెర్ల పెద్ద నారాయణ గౌడ్ గత కొద్ది రోజుల క్రితం తాటి చెట్టు పై నుండి జారిపడి మరణించారు. ఈ విషయం తెలిసిన వెంటనే మండల గౌడ సంఘం మరియు గౌడ సంఘం సభ్యులు బాధిత కుటుంబాన్ని పరామర్శించారు.బాధిత కుటుంబానికి తమ వంతుగా తమకు తోచిన విధంగా రూ. 15,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. అంతేకాకుండా బాధిత కుటుంబానికి "మేమున్నాం" అంటూ భరోసా కల్పించారు.ఈ సందర్భంగా మండల గౌడ సంఘం అధ్యక్షులు స్తంభంపల్లి గ్రామ సర్పంచ్ బొంగాని అశోక్ గౌడ్ మాట్లాడుతూ, గౌడ కులస్తులం అందరం ఒకే తాటిపై నిలిచి మన వారికి ఏ రకమైన సమస్య ఎదురైనా పరిష్కారం చూపే దిశగా



అడుగులు వేయాలని అన్నారు. అలాగే ప్రభుత్వం బాధిత కుటుంబాన్ని అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు.ఈ కార్యక్రమంలో గౌడ సంఘం నాయకులు తడగొండ సర్పంచ్ ఉయ్యాల శ్రీనివాస్ గౌడ్, మండల కోశాధికారి మెరుపుల గంగాధర్ గౌడ్, జిల్లా గౌడ సంఘం కార్యదర్శులు నాగుల సాంబయ్య గౌడ్, బండారి మహేందర్ గౌడ్ మరియు మల్కాపూర్ గ్రామ గౌడ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

ఇందిరమ్మ ఆశయాలే ప్రజా ప్రభుత్వానికి స్ఫూర్తి.

.పేదల సంక్షేమమే రేవంత్ రెడ్డి ప్రభుత్వ లక్ష్యం: ఆది శ్రీనివాస్

వేములవాడ ప్రభాతవార్త:

భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను వేములవాడ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ఇందిరా గాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల సంక్షేమం, సామాజిక న్యాయం, దేశాభివృద్ధి కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆమె ఆశయాల స్ఫూర్తితో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తోందని తెలిపారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, రైతులకు రుణమాఫీ,



ఉచిత విద్యుత్, ఇందిరమ్మ ఇళ్లు, సన్నబియ్యం పంపిణీ వంటి పథకాలతో అన్ని వర్గాల అభ్యున్నతికి ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు. ఇందిరమ్మ ఆశయాలను కొనసాగిస్తూ పేదలకు అండగా నిలవడమే ఆమెకు అందించే నిజమైన నివాళి అని ఆది శ్రీనివాస్ అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు వైస్ చైర్మన్ శేఖర్ కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు పట్టణ అధ్యక్షులు పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ఒక్కరోజు ఉపాధ్యాయులుగా పదో తరగతి విద్యార్థులు..

ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం

వేములవాడ రూరల్ ప్రభాత వార్త

వేములవాడ రూరల్ మండలంలోని హనుమాజీపేట పీఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో స్వయం పరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పదో తరగతి విద్యార్థులు ఒకరోజు ఉపాధ్యాయులుగా బాధ్యతలు స్వీకరించి, 6వ తరగతి నుంచి 9వ తరగతి వరకు విద్యార్థులకు వివిధ పాఠ్యాంశాలను బోధించారు.ఈ కార్యక్రమంలో పదో తరగతి విద్యార్థిని దుమాల వర్షిక పాఠశాల ప్రధానోపాధ్యాయురాలిగా (హెచ్ఎం), జె. పల్లవి జిల్లా విద్యాశాఖ అధికారిణిగా బాధ్యతలు చేపట్టి తమ పాత్రలను సమర్థవంతంగా నిర్వహించారు. ఇతర విద్యార్థులు సైతం ఉపాధ్యాయులుగా మారి తరగతి గదుల్లో పాఠాలు బోధిస్తూ తమ బోధనా నైపుణ్యాలను, నాయకత్వ లక్షణాలను ప్రదర్శించారు.విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా వ్యవహరించడం ద్వారా పాఠశాల నిర్వహణ, ఉపాధ్యాయుల బాధ్యతలు, క్రమశిక్షణ, పరిపాలనా విధానాలపై



ప్రత్యక్ష అవగాహన పొందారు. ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానాన్ని పెంపొందించేందుకు ఎంతగానో దోహదపడతాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీహెచ్ శ్రీకాంత్ రావు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు పాల్గొని విద్యార్థులను అభినందించారు. విద్యార్థులందరూ ఉత్సాహంగా పాల్గొని స్వయం పరిపాలన దినోత్సవాన్ని విజయవంతం చేశారు.

ఇందిరా గాంధీ ఆశయాలు నేటి తరానికి ఆదర్శం.

.సర్పంచ్ నరేష్ నాయక్

ప్రభాత వార్త కోనరావుపేట



భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ ఆశయాలు, ప్రజాసేవా స్ఫూర్తి నేటి తరానికి ఆదర్శమని సర్పంచ్ నరేష్ నాయక్ అన్నారు.ఇందిరా గాంధీ జయంతి సందర్భంగా గురువారం ఉపాధి హామీ కూలీలతో కలిసి జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ అభివృద్ధి, ప్రజాసంక్షేమం, పేద ప్రజల అభ్యున్నతి కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆమె తీసుకున్న నిర్ణయాలు, ప్రజల పట్ల చూపిన నిబద్ధత, దేశ ఐక్యత కోసం చేసిన కృషి నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు.గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి హామీ పథకం ద్వారా కూలీలకు ఉపాధి కల్పిస్తూ వారి కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడం ఎంతో ముఖ్యమని అన్నారు. గ్రామ అభివృద్ధిలో ఉపాధి హామీ కూలీల పాత్ర కీలకమని, కూలీల సంక్షేమం మరియు వారి సమస్యల పరిష్కారానికి గ్రామపంచాయతీ ఎల్లప్పుడూ కృషి చేస్తుందని తెలిపారు.ఇందిరా గాంధీ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ప్రజాసేవ, గ్రామాభివృద్ధి, పేదల సంక్షేమం కోసం ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మేటి రాజు, ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

నకిలీ విత్తనాలతో అన్నదాతకు చావే శరణ్యమా

!నిలదీస్తే నిరక్ష్యపు సమాధానం.. ఆదుకోవాలని వేడుకోలు.

.ప్రభాత వార్త కోనరావుపేట



కోనరావుపేట మండలం నిమ్మపల్లికి చెందిన రైతు మ్యాదరి మధుకర్ నకిలీ విత్తనాలతో నిలువునా మునిగిపోయాడు. మంచి విత్తనాలు ఇస్తారన్న నమ్మకంతో కోనరావుపేటలోని ఖిమన గ్రోమోర్‌ఖి ఫెర్టిలైజర్ దుకాణానికి వెళ్లి, తొందరగా చేతికొచ్చే విత్తనాలు అడగ్గా ఖిసోనంఖి కంపెనీకి చెందిన రెండు బస్తాల వరి విత్తనాలను అంటగట్టారు. వాటిని నారుపోసి పావుతక్కువ రెండెకరాల్లో ఆరుగాలం కష్టపడి సాగు చేయగా, పంట పూర్తిగా దెబ్బతిని సుమారు రూ.లక్ష వరకు నష్టం వాటిల్లింది. దీనిపై గ్రోమోర్ నిర్వాహకులను సంప్రదిస్తే కనీస స్పందన లేదని, ఏమాత్రం బాధ్యత తీసుకోవడం లేదని రైతు వాపోయాడు. గతంలోనూ పంట నష్టపోయి పురుగుల మందు తాగగా, ఎల్లారెడ్డిపేటలోని అశ్విని ఆసుపత్రిలో చికిత్స కోసం ఇరుగుపొరుగు వారు రూ. 2.50 లక్షలు సాయం చేసి తన ప్రాణాలు కాపాడారని కన్నీటిపర్యంతమయ్యాడు. ఇప్పుడు మళ్లీ ఇలా నష్టపోవడంతో తనకు చావే శరణ్యమని ఆవేదన వ్యక్తం చేశాడు. ప్రభుత్వం తన బాధను అర్థం చేసుకుని సదరు కంపెనీ ద్వారా గానీ, ప్రభుత్వ పరంగా గానీ ఆర్థిక సాయం అందించిఆదుకోవాలని బాధిత రైతు వేడుకుంటున్నాడు.



నవంబర్ 25న మున్సిపల్ కార్యాలయం ఎదుట ధర్నా.

.వేములవాడ ప్రభాతవార్త:



నిరుద్యోగ యువత, వ్యవసాయ కూలీలు, ఉపాధి హామీ పథకంలో పని కోల్పోయిన కూలీల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 25న వేములవాడ మున్సిపల్ కార్యాలయం ఎదుట పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించనున్నట్లు తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి, రాష్ట్ర కమిటీ సభ్యుడు గురిజాల శ్రీధర్ పిలుపునిచ్చారు. పట్టణ ప్రాంత ప్రజలకు కూడా జాతీయ ఉపాధి హామీ పథకాన్ని వర్తింపజేసి 200 రోజుల పని కల్పించడంతో పాటు రోజుకు రూ.800 వేతనం చెల్లించాలని డిమాండ్ చేశారు. వేములవాడలో విలీనమైన నాంపల్లి దళితవాడలో నిర్వహించిన పత్రికా సమావేశంలో ఆయన మాట్లాడుతూ విలీన గ్రామాల నిరుద్యోగ యువత, మహిళలు, వ్యవసాయ కూలీలు అధిక సంఖ్యలో పాల్గొని ధర్నాను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో బడుగు పద్మ, లత, దేవవ్వ, స్వప్న, కమల, మల్లయ్య, నరసయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యం

కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దయ్యాల రాజశేఖర్

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దయ్యాల రాజశేఖర్ మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే లక్ష్యంగా నిరంతరం కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుంది అని అన్నారు. రాష్ట్ర ములో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, చొప్పదండి నియోజకవర్గం లో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున అభివృద్ధి కొనసాగుతుంది అని తెలిపారు. ఆయన వెంట పలువురు కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

బురుగు పల్లిలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లోని బూరుగు పల్లి గ్రామంలో గ్రామపంచాయతీ గ్రామ సర్పంచ్ పెంచాల సౌమ్య మహేష్ ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కల్లేపల్లి చంద్రయ్య,వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్, వార్డు సభ్యులు మ్యాన వర్షిత వెంకటేష్, కొలుపుల మల్లేశం,కాంగ్రెస్ నేతలు కొలుపుల ప్రవీణ్, అతికం చంద్రయ్య గౌడ్, బిజెపి నాయకులు గంగిపల్లి స్వామి కుమార్,ప్రజలు పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాలు ఢీ: ఇద్దరికి గాయాలు.

..ప్రభాత వార్త కోనరావుపేట



సిరిసిల్ల నుంచి కోనరావుపేటకు ద్విచక్ర వాహనంపై వెళ్తున్న జి.అరుణ్ (27), అనిల్ (28) గురువారం ప్రమాదానికి గురయ్యారు. మార్గం మధ్యలో నిజామాబాద్ కమాన్ వద్ద ముందు వెళ్తున్న మరో బైక్ అకస్మాత్తుగా వెనక్కి తిరగడంతో రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. ఈ ఘటనలో అరుణ్ తలకు గాయాలయ్యాయి. స్థానికుల సమాచారంతో 108 సిబ్బంది సాయికృష్ణ, నవీన్ ప్రథమ చికిత్స అందించి, సిరిసిల్ల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

అవగాహన లేకుండా మాట్లాడుతున్న పుట్ట మధు

అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తున్న మంత్రి శ్రీధర్ బాబు

మున్సిపల్ చైర్మన్ శ్రీనివాస్

మంథని రూరల్ ప్రభాతవార్త:

మంథని ప్రాంతంలో జరుగుతున్న అభివృద్ధి పనుల పైన ఏ మాత్రం అవగాహన లేకుండా మాజీ జడ్పీ చైర్మన్ పుట్ట మధు మాట్లాడుతున్నాడని అతను చేసే వ్యాఖ్యలను ప్రజలు పట్టించుకునే స్థితిలో లేరని మంథని మున్సిపల్ చైర్మన్ ఒడ్నాల శ్రీనివాస్ అన్నారు. గురువారం మున్సిపల్ కార్యాలయంలో వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి తో కలిసి నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. మంథని మున్సిపల్ పరిధిలోని కూచురాజు పల్లిలో మంత్రి శ్రీధర్ బాబు ప్రత్యేక శ్రద్ధతో నిర్మాణం చేస్తున్న ఆర్ అండ్ బి అతిథిగృహం జిల్లా కేంద్రంలో ఉండే వసతులతో నిర్మాణం జరుగుతుందని ఈ నిర్మాణం చూసి ఓర్వలేక పుట్ట మధు తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని అన్నారు. ఇక్కడ ఉన్న ప్రభుత్వ పాఠశాలను నూతన భవనం లోకి మార్చడానికి రూ. 40 లక్షలతో నూతన పాఠశాల భవన నిర్మాణం చేపట్టనున్నట్లు దీనికి రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు నిధులు మంజూరు చేశారని అన్నారు. అభివృద్ధి పనుల మీద అవగాహన లేకుండా మాట్లాడుతు మాజీ జెడ్పీ చైర్మన్ పుట్ట మధు వ్యాఖ్యలను ఖండిస్తూన్నామని అన్నారు. కూచురాజుపల్లి ప్రభుత్వ పాఠశాల శిథిలావస్థలో ఉండటంతో ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితిలో ఉండగా గ్రామస్తులు ఇక్కడ నూతన పాఠశాల భవనాన్ని నిర్మాణం చేయాలని మంత్రి శ్రీధర్ బాబును పోరాటంతో నూతన పాఠశాల భవనాన్ని మంజూరు చేశారని అన్నారు. నూతన పాఠశాల భవనం నిర్మాణం తో పాటు అత్యాధునిక వసతులతో ఆర్ అండ్ బి వసతి గృహం నిర్మాణం జరుగుతుందన్నారు. ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ అనేది పై అధికారులు వచ్చినప్పుడు గానీ ఇక్కడ



అభివృద్ధి పనులను పర్యవేక్షణకు వచ్చినప్పుడు గాని ముఖ్య అధికారులు వచ్చినప్పుడు వారు ఉండడానికి గెస్ట్ హౌస్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. గత బిఆర్ఎస్ పది సంవత్సరాల కాల సమయంలో కుచిరాజుపల్లె ఎస్సీ కాలనీవాసులకు మీరు డబల్ బెడ్ రూమ్ ఇళ్లను ఎందుకు పూర్తి చేయలేదు మా ప్రాంత ప్రజలందరికీ క్షమాపణ చెప్పాలని వాటిని పూర్తి చేసిన తర్వాతే మీరు అడిగే నైతిక హక్కు ఉంటుందన్నారు. ఇంకోసారి మంత్రి శ్రీధర్ బాబు పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన బుద్ధి చెప్తామని అన్నారు. ఎమ్మెల్యే గా ఎన్నికైన అయిదు సంవత్సరాల కాల వ్యవధిలో రాజాగృహ నిర్మించుకున్నావ్, ఫామ్ హౌస్, వందల ఎకరాలు ఎక్కడినుంచి వచ్చాయో మంథని నియోజకవర్గ ప్రజలకు చెప్పాలని అన్నారు. మంథని నియోజక వర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంత ప్రాంతంగా మంథని మున్సిపల్ కి సంబంధించి గాని మండలానికి గానీ సంబంధించి అభివృద్ధి పనుల శ్వేత పత్రాన్ని రూపొందిస్తామని అభివృద్ధి ఏ విధంగా ఉంటుందో మా ప్రజా ప్రభుత్వం చేసుకుంటూ ముందుకు వెళ్తుందని అన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ కౌన్సిలర్లు పెంటరి రాజు, నూకల కమల, ఎరుకల ప్రవంతి రమేష్ బాబు, ఎస్సీ సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం. గౌతమేశ్వర స్వామి దేవాలయ చైర్మన్ గుండా రాజు. కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి ఆరేళ్ల కిరణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు

ఎరుకలగూడెం హనుమాన్ దేవాలయ సుందరీకరణ పనులకు శ్రీకారం

మంథని రూరల్ ప్రభాతవార్త

:మంథని మున్సిపల్ పరిధిలోని ఎరుకలగూడెం హనుమాన్ దేవాలయ సుందరీకరణ పనులను రూ.20 లక్షల వ్యయంతో గురువారం మున్సిపల్ చైర్మన్ వోడ్నాల శ్రీనివాస్ ప్రారంభించారు. తదుపరి స్థానిక ఎరుకల గూడెం ప్రజలు చైర్మన్ వొడ్నాల శ్రీనివాస్ , వైస్ చైర్మన్ ముస్కుల సహేందర్ రెడ్డి ని శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, రాష్ట్ర ఐటీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సహకారంతో మంథని మున్సిపల్ పరిధిలో దేవాలయాల అభివృద్ధి, సుందరీకరణతో పాటు పలు మౌలిక సదుపాయాల అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు తెలిపారు.ప్రజల ఆధ్యాత్మిక అవసరాలను దృష్టిలో ఉంచుకొని దేవాలయాల



అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తున్నామని, మంథని పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు పెంటరి రాజు, ఎల్లంకి వంశీ, నూకల కమల్ స్థానిక ఎరుకల గూడెం ప్రజలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

శ్రీపాద వే ప్రాజెక్ట్ రహదారి అలైన్‌మెంట్‌లో అక్రమ నాలా కన్వర్షన్లు!

ఆధారాలతో కలెక్టర్‌కు నాయిని సంతోష్ ఫిర్యాదు

మంథని రూరల్ ప్రభాతవార్త

:పెద్దపల్లి జిల్లా మంథని పరిధిలోని శ్రీపాద వే ప్రాజెక్ట్ రహదారి అలైన్‌మెంట్ భూముల్లో అక్రమంగా నాలా కన్వర్షన్లు జరిగినట్లు ఆరోపిస్తూ మంథనికి చెందిన నాయిని సంతోష్ గురువారం పెద్దపల్లి జిల్లా కలెక్టర్‌కు ఆధారాలతో కూడిన ఫిర్యాదు చేశారు. ఫిర్యాదుతో పాటు సమర్పించిన అధికారిక జాబితా ప్రకారం 15 నమోదులకు సంబంధించి సుమారు 6 ఎకరాల 38 గుంటల భూముల నాలా కన్వర్షన్ వివరాలను కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లినట్లు ఆయన తెలిపారు. శ్రీపాద వే ప్రాజెక్ట్ రహదారి అలైన్‌మెంట్, భవిష్యత్తులో జరిగే భూసేకరణను దృష్టిలో పెట్టుకుని ముందస్తుగా ఉద్దేశపూర్వకంగా నాలా కన్వర్షన్లు చేయించుకున్నారని నాయిని సంతోష్ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ప్రజల సొమ్ము దుర్వినియోగం కాకుండా, ప్రభుత్వ



ఖజానాకు నష్టం వాటిల్లకుండా అడ్డుకోవడమే తన ప్రధాన ఉద్దేశమని తెలిపారు. కేవలం 15 నమోదులకే పరిమితం కాకుండా శ్రీపాద వే ప్రాజెక్ట్ పూర్తి అలైన్‌మెంట్ పరిధిలోని అన్ని గ్రామాలు, సర్వే నంబర్లలో జరిగిన నాలా కన్వర్షన్లపై సమగ్ర విచారణ జరిపి, అక్రమంగా జరిగిన నాలా కన్వర్షన్లను వెంటనే రద్దు చేయాలని, బాధ్యులపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఆధారాలతో ఫిర్యాదు అందిన నేపథ్యంలో ఈ వ్యవహారంపై చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత జిల్లా కలెక్టర్‌పై ఉందని స్పష్టం చేశారు. స్పందన లేకపోతే ఉన్నతాధికారులను ఆశ్రయించడంతో పాటు అవసరమైతే తెలంగాణ హైకోర్టును న్యాయపరంగా ఆశ్రయిస్తానని తెలిపారు.

భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం జిల్లా కార్యవర్గంలో నూతన నియామకాలు.

. జిల్లా కార్యదర్శిగా ఉదరి కుమార్,

.. జిల్లా సహాయ కార్యదర్శిగా మామిడి సంతోష్ నియామకం

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం బేగంపేట ఎక్స్ రోడ్ భవన నిర్మాణ కార్మిక సంఘం కార్యాలయం వద్ద మండల అధ్యక్షులు తొగరి చంద్రయ్య, గ్రామ అధ్యక్షులు టక్కు రాజయ్య ఆధ్వర్యంలో గురువారం సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు, వారికి అందాల్సిన ప్రభుత్వ సంక్షేమ పథకాలు, కార్మికుల హక్కుల పరిరక్షణ, సంఘం బలోపేతం తదితర అంశాలపై విస్తృతంగా చర్చించారు.అనంతరం భవన నిర్మాణ కార్మిక సమైక్య సంఘం (బి.ఎన్.కె.ఎస్.ఎస్.) పెద్దపల్లి జిల్లా కార్యవర్గంలో నూతన నియామకాలను జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి ప్రకటించారు. ఇందులో భాగంగా ఉదరి కుమార్‌ను జిల్లా కార్యదర్శిగా, మామిడి సంతోష్‌ను జిల్లా సహాయ కార్యదర్శిగా నియమించినట్లు



వెల్లడించారు.ఈ సందర్భంగా నూతనంగా నియమితులైన ఉదరి కుమార్, మామిడి సంతోష్‌లను జిల్లా అధ్యక్షులు చిలువేరు స్వామి శాలువాలతో సత్కరించి అభినందించారు. నూతన బాధ్యతలు చేపట్టిన వారు సంఘం అభివృద్ధికి, భవన నిర్మాణ కార్మికుల హక్కుల పరిరక్షణకు, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన కార్మికులకు అందేలా నిరంతరం కృషి చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో మాటేటి మధునయ్య, బైరి శంకర్, ఎస్.కె. షరీఫ్, ఉదరి సంతోష్,మామిడి కుమార్,అటకపురం కుమార్, తదితరులు పాల్గొన్నారు

మంథని వార్త

పేదల సంక్షేమానికి ఇందిరా గాంధీ చేసిన కృషి మరువలేనిది

ముత్తారంలో మాజీ ప్రధాని ఇందిరా గాంధీ 109వ జయంతి కార్యక్రమం



ముత్తారం, ప్రభాతవార్త:

పేదరిక నిర్మూలన, రైతుల అభ్యున్నతి, మహిళల ప్రోత్సాహం కోసం మాజీ ప్రధాని ఇందిరా గాంధీ తీసుకున్న నిర్ణయాలు దేశానికి ఎంతో మేలు చేశాయని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొడ్డ బాలాజీ అన్నారు. గురువారం ముత్తారం మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరా గాంధీ 109వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇందిరా గాంధీ చిత్ర పటానికి నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మాట్లాడుతూ అప్పట్లో దేశం ఎదుర్కొన్న ఆహార కొరతను అధిగమించేందుకు హరిత విప్లవానికి పునాది వేసి రైతులకు అధిక దిగుబడులు వచ్చేలా కృషి చేశారని వివరించారు. సామాన్యులకు రుణ సదుపాయం అందించేందుకు 14 ప్రధాన బ్యాంకులను జాతీయం చేయడంతో పాటు పేదరిక నిర్మూలన కోసం 20 సూత్రాల కార్యక్రమాన్ని ప్రవేశపెట్టి పేదలకు ఇళ్లు, భూమి, ఉపాధి కల్పించారని పేర్కొన్నారు. మహిళలకు విద్య, ఉద్యోగ అవకాశాల్లో ప్రోత్సాహం అందించి వారిని సమాజంలో ముందుకు తీసుకువచ్చారని, బంగ్లాదేశ్ విముక్తి యుద్ధ సమయంలో కీలక నిర్ణయం తీసుకుని ప్రపంచ స్థాయిలో భారతదేశ ఖ్యాతిని పెంచారని గుర్తుచేశారు. ఆమె ఆశయాలకు అనుగుణంగా కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పనిచేస్తుందని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్ బోల్నేని గుచ్చం రావు, కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి అంబటి చంద్రమోళి, గ్రామ శాఖ అధ్యక్షుడు కోలా విజయ్, వార్డు సభ్యులు మేదరి శేఖర్, కుక్కల చంద్రమోళి, కిసాన్ సెల్ గ్రామ శాఖ అధ్యక్షుడు రాపల్లి సురేందర్, నాయకులు కృష్ణ, డాక్టర్ కె.వి. చారి, తాటిపాముల శంకర్, మల్యాల శంకర్, లక్కం రాజు తదితరులు పాల్గొన్నారు.

రత్నాపూర్‌లో వైభవంగా పోచమ్మ తల్లి మారు కొలుపు

రామగిరి ప్రభాతవార్త

రామగిరి మండలం రత్నాపూర్ గ్రామ దేవత పోచమ్మ తల్లి మారు కొలుపు ఉత్సవాలు గురువారం ఘనంగా జరిగాయి. రత్నాపూర్ గ్రామంలో కన్నుల పండుగ అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. సర్పంచ్ పల్లె ప్రతిమ పీవీరావు ఆధ్వర్యంలో మారు కొలుపు నిర్వహించారు. ఈ నెల 11,12 వ తేదీలలో పోచమ్మ కొలుపు జరిగిన విషయం విదితమే. ఈఉత్సవాల సందర్భంగా పోచమ్మ తల్లి ఆలయాన్ని,బొడ్రాయి ని ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేదికను బంతిపూల తోరణాలు, విద్యుత్ దీపాలతో సుందరంగా అలంకరించారు. అమ్మవారికి వేదమంత్రోచ్చారణల నడుమ ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మహిళలు సాంప్రదాయ వస్త్రధారణతో తలపై బోనాలు ఎత్తుకుని, డప్పు చప్పుళ్లు, మంగళవాయిద్యాల నడుమ ఊరేగింపుగా బొడ్రాయి వద్దకు తరలివచ్చారు. అమ్మవారికి బోనాలు, పసుపు కుంకుమలు సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు.మారు కొలుపు ఆచారం: ప్రధాన జాతర లేదా కొలుపు జరిగిన తర్వాత, గ్రామ ఆచారం ప్రకారం నిర్వహించే ఖిమారు కొలుపుఖి వేడుకలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. సంప్రదాయబద్ధంగా అమ్మవారికి నైవేద్యాలు, బలులు సమర్పించి గ్రామంపై అమ్మవారి చల్లని చూపు ఉండాలని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ భద్రపు ప్రవళిక ప్రశాంత్, వార్డు సభ్యులు కండే.గట్టయ్య, కనవేణ. సదానందం,కొండు అంజన్న, సందేవేన కుమార్, బొంగురాల రవి భోగే ప్రకాష్, భోగే. సతీష్, ధర్మల.సంజీవ్, సోమరపు కనకయ్య, బాద్రాపు రంగయ్య,ముడుసు నర్సయ్య, తుల.శ్రీనివాస్ రావు, కలికోట జనార్దన్, కలికోట.భూమయ్య, జక్కుల రాజయ్య, ధర్మల భూమయ్య, బూత్కూరి.శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

రైతుల కోసమే కొనుగోలు కేంద్రం ప్రారంభం.

..అసత్య ఆరోపణలు మానుకోవాలి బిఆర్ ఎస్ మండల అధ్యక్షుడు మల్లారెడ్డి

పెగడపల్లి, ప్రభాతవార్త:

దోమలకుంటలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభోత్సవంపై గ్రామ సర్పంచ్ బండారి మానెవ్వ చేసిన ఆరోపణలు సరికావని మండల బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. బిఆర్ఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాయకులు మాట్లాడుతూ సర్పంచ్‌కు ఒకరోజు ముందుగానే సమాచారం ఇచ్చామని, ఆమె ఇంటికి వెళ్లి ఆహ్వానించినప్పటికీ తాము వస్తామని చెప్పి రాకపోవడంతో సుమారు 45 నిమిషాలు వేచి చూసిన అనంతరం రైతులే స్వచ్ఛందంగా కేంద్రాన్ని ప్రారంభించుకున్నారని తెలిపారు.పీఏసీఎస్ చైర్మన్ రమణారావుపై అనవసర ఆరోపణలు చేయడం తగదన్నారు. రాజకీయాలకు అతీతంగా అన్ని గ్రామాల్లో కొనుగోలు కేంద్రాలు వెంటనే ప్రారంభించి రైతుల నుంచి ధాన్యం సేకరించాలని, క్వింటాలుకు రూ.500 బోనస్‌తో పాటు ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని

ఘనంగా ఇందిరాగాంధీ జయంతి వేడుకలు

దేశాభివృద్ధికి ఇందిరాగాంధీ సేవలు చిరస్మరణీయం

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి వేడుకలను మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారి తిరుపతి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా కడారి తిరుపతి మాట్లాడుతూ.. దేశ సమగ్రత, అభివృద్ధి, పేద ప్రజల సంక్షేమం, మహిళా సాధికారత కోసం ఇందిరాగాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆమె ఆశయాలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు.ఏఎంసీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ మాట్లాడుతూ.. పేదలు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి ఇందిరాగాంధీ

ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్

పెగడపల్లి, ప్రభాతవార్త:

మండలంలోని అయితుపల్లి, మద్దులపల్లి గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను పెగడపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర రాములు గౌడ్ స్థానిక సర్పంచులు మేకల అంజవ్వ మల్లయ్య, వెల్మ బలరాం రెడ్డిలతో కలిసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ సురకంటి సత్తిరెడ్డి, ఉపసర్పంచులు పెంటల తిరుపతి, గోలి సంజీవరెడ్డి, ఐకేపీ ఏపీఎం రవివర్మ, సీసీలు శశికుమార్, తిరుపతి, డైరెక్టర్లు చెట్ల కిషన్, చాట్ల విజయభాస్కర్, మేక వెంకయ్యపల్లి సర్పంచ్ రాకేష్ యాదవ్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఓర్గల శ్రీనివాస్,

మన్నెంపల్లిలో ఇందిరా గాంధీ జయంతి వేడుకలు!

!తిమ్మాపూర్, ప్రభాత వార్త

:తిమ్మాపూర్ మండలం లోని మన్నెంపల్లి గ్రామంలో కాంగ్రెస్ గ్రామ శాఖ ఆధ్వర్యంలో మాజీ ప్రధాన మంత్రి, కాంగ్రెస్ నాయకురాలు స్వర్గీయ ఇందిర గాంధీ జయంతి సందర్భంగా విగ్రహానికి పూల మాల వేయడం జరిగింది.. ఈ కకార్యక్రమంలో పాక్స్ వైస్ చైర్మన్ రావుల కృష్ణ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు తాళ్లపల్లి కిరణ్ గౌడ్, మాజీ సర్పంచ్ మేడి అంజయ్య, బీసీ సెల్, ఎస్సి సెల్, మైనార్టీ సెల్, యూత్ కాంగ్రెస్, మహిళా కాంగ్రెస్, నాయకులు, కార్యకర్తలు పాలుగొని ఇందిర గాంధీ విగ్రహానికి పూల మాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, స్వీట్స్ పంపిణి చేశారు. అనంతరం చలో సిద్దిపేట బహిరంగ సభకు మన్నెంపల్లి కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తరలివెళ్లారు.

సీఎం రేవంత్ రెడ్డి సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

తిమ్మాపూర్, ప్రభాత వార్త :



సిద్దిపేటలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్వహించిన బహిరంగ సభకు మానకొండూరు నియోజక వర్గం తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివెళ్లాయి. ఎమ్మెల్యే, టీపీసీసీ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆదేశాల మేరకు తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్ ఆధ్వర్యంలో మండలంలోని వివిధ గ్రామాల నుంచి నాయకులు, కార్యకర్తలు సిద్దిపేట సభకు తరలివెళ్లారు. తిమ్మాపూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు బండారి రమేష్ ఆధ్వర్యంలో నుస్తులాపూర్ , పోరండ్ల పాక్స్ చైర్మన్లు మోరేపల్లి రమణారెడ్డి, గోపు తిరుపతిరెడ్డి, పార్టీ నాయకులు గోపు మల్లారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, కుంట రాజేందర్ రెడ్డి, డి. సంపత్ రెడ్డి,కంది చిన్న అశోక్ రెడ్డి, రవి చెన్నబోయిన రవి, మామిడి అనిల్ కుమార్,బుదారపు శ్రీనివాస్, కొత్త తిరుపతిరెడ్డి, పొన్నాల సంపత్, గంకిడి లక్ష్మారెడ్డి, పోలు రాము,రమేష్, పెరుక రవీందర్, ఎలక రాజు, రెడ్డిగాని రాజు,రాములు యాదవ్,రావుల కృష్ణ, పోతుగంటి శ్రీనివాస్, జావీద్ తదితరులు సిద్దిపేటకు ధరణి వెళ్లిన వారిలో ఉన్నారు.



డిమాండ్ చేశారు. లేనిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాక్షేత్రంలో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ అధ్యక్షుడు లోక మల్లారెడ్డి, నాయకులు గోలి సురేందర్ రెడ్డి, మాదారపు కర్ణాకర్ రావు, బాలసాని శ్రీనివాస్ గౌడ్, ఉప్పులంచ లక్ష్మణ్, గుర్రం తిరుపతిరెడ్డి, ఎల్లయ్య, నేరెళ్ల గంగాధర్, మడిగల తిరుపతి, పెంటల శ్రీనివాస్, సత్యం, స్వామి, బోగ లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



విశేష కృషి చేశారని తెలిపారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు ఓరగల అరుణ శ్రీనివాస్, జీల రాకేష్, వెల్మ బలరాంరెడ్డి, నాయకులు సంధి మల్లారెడ్డి, బండారి శ్రీనివాస్, ఎలగొండ కృష్ణ హరి, మందపల్లి అంజయ్య, శేఖర్, చాట్ల విజయభాస్కర్, మ్యాక సుధాకర్ రెడ్డి, చెట్ల కిషన్, నీరటి రాజేందర్, కట్ల సత్తయ్య, దీకొండ మహేందర్ తదితరులు పాల్గొన్నారు



మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కడారి తిరుపతి, సీనియర్ నాయకుడు కృష్ణహరి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు అనిల్ గౌడ్, పవన్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి, స్థానిక నాయకులు తడగొండ రాజు, కుమార్, జితేందర్ గౌడ్, ద్యావా వెంకట్ రెడ్డి, వెల్మ అనంతరెడ్డి, తిరుపతి నాయక్ తదితరులు పాల్గొన్నారు.

ఆర్భాటంగా కేంద్రాలు ప్రారంభించి.. కొనుగోళ్లలో జాప్యం: బీజేపీ

!! రోజుల తరబడి కేంద్రాల వద్ద రైతుల నిరీక్షణ.

. తక్షణమే కొనుగోళ్లు చేపట్టాలని డిమాండ్



గన్నేరువరం, నవంబర్ 19: మండలంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించి, రైతుల ధాన్యాన్ని జాప్యం లేకుండా కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ బీజేపీ గన్నేరువరం మండల శాఖ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా పార్టీ మండల ప్రధాన కార్యదర్శులు పుల్లెల రాము, బొమ్మాడి సురేందర్ రెడ్డి మాట్లాడుతూ., కాంగ్రెస్ నాయకులు కొనుగోలు కేంద్రాలను ఆర్భాటంగా ప్రారంభించినా, ఇప్పుడు కొనుగోళ్లలో జాప్యం జరుగుతోందన్నారు. తుఫాన్ ప్రభావంతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని, ధాన్యం తడవకుండా అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని కోరారు.కేంద్రాల్లో గన్నీ బ్యాగులు, తూకం యంత్రాలు, టార్పాలిన్ కవర్లు వంటి సౌకర్యాలు అందుబాటులో ఉంచి, రైతులు రోజుల తరబడి వేచి ఉండే పరిస్థితి రాకుండా చూడాలన్నారు. ఈ సమస్యను వెంటనే పరిష్కరించకపోతే రైతుల పక్షాన పోరాటాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బీజేవైఎం మండల అధ్యక్షుడు మచ్చ సాయికృష్ణ, నాయకులు పుల్లెల జగన్మోహన్, జీల కుమార్ యాదవ్, శ్రీకాంత్ రెడ్డి, టేకు అనిల్, మునిగంటి లింగయ్య, గడ్డం రమణ రెడ్డి, కొలుపుల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

ధర్మపురి వార్త

ఇందిరా గాంధీకి ఘన నివాళులు



ధర్మపురి, ప్రభాతవార్త:

భారత మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి వేడుకలను ధర్మపురి పట్టణంలోని నంది చౌక్ వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ వేముల నాగలక్ష్మి తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు ఇందిరాగాంధీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం నాగలక్ష్మి మాట్లాడుతూ.. దేశాభివృద్ధి, పేదల సంక్షేమం కోసం ఇందిరా గాంధీ చేసిన సేవలు చిరస్మరణీయమని, మహిళలకు, యువతకు ఆమె జీవితం స్ఫూర్తిదాయకమని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు కాసారపు బాలగౌడ్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు చిలుముల లక్ష్మణ్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు, కౌన్సిలర్ చీపిరిశెట్టి రాజేష్, మున్సిపల్ కౌన్సిలర్లు తదితరులు పాల్గొన్నారు.

రాజారాంపల్లిలో ఉచిత బీపీ, షుగర్ పరీక్షలు

60 మందికి వైద్య పరీక్షలు.



.పెగడపల్లి, ప్రభాతవార్త:

మధుమేహ వారోత్సవాల్లో భాగంగా లయన్స్ క్లబ్ ఆఫ్ జగిత్యాల ఆధ్వర్యంలో గురువారం పెగడపల్లి మండలం రాజారాంపల్లి గ్రామపంచాయతీ ఆవరణలో ఉచిత బీపీ, షుగర్ పరీక్షల శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో సుమారు 60 మంది గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించగా, వారిలో 20 మందికి షుగర్ ఉన్నట్లు గుర్తించారు. ఈ సందర్భంగా షుగర్ ఉన్నట్లు గుర్తించిన వారికి తగిన సూచనలు అందించి, వైద్యులను సంప్రదించి అవసరమైన చికిత్స తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ జగిత్యాల అధ్యక్షుడు గుండేటి గంగాధర్, ప్రధాన కార్యదర్శి ఆడువాల జ్యోతి, కోశాధికారి పోతు గణేష్, శ్రీరాముల సుదర్శన్, జెడ్‌సీ తాటిపాముల వినోద్ కుమార్, డీసీహెచ్ఎస్ వడ్లగట్ట శంకర్, లయన్ డాక్టర్ బత్తుల ప్రదీప్, వడ్లగట్ట గోపి, దోపాటి దేవదాస్, మానపురి శ్రీనివాస్, కొమ్మినేని మల్లేశం, అనుమల్ల జలంధర్‌తో పాటు లయన్స్ క్లబ్ సభ్యులు పాల్గొన్నారు.

నామాపూర్‌లో ఐకేపీ ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభం

పెగడపల్లి, ప్రభాతవార్త:



మండలంలోని నామాపూర్ గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని గ్రామ సర్పంచ్ చిర్ర రజిత రమణాకర్ గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యుడు ఆడెపు శ్రీనివాస్, మాజీ సర్పంచ్ ఇనుగండ్ల కరుణాకర్ రెడ్డి, మాజీ ఉపసర్పంచ్ పెద్ది సంతోష్, మాజీ ఎంపీటీసీ దండవేన బక్కయ్య, రైతులు జొన్నల మల్లారెడ్డి, నునుగొప్పుల గంగామల్లు, ఉయ్యాల పర్శయ్య, నాయకులు లెంకల గంగరాజు, జాగిరి వెంకటరమణ, ఉయ్యాల సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

సర్కారు సభకు బస్సులు...

200 పైచిలుకు గ్రామాలకు నిలిచిన రాకపోకలు...!

ముందస్తు సమాచారం లేక అష్టకష్టాలు

ప్రభుత్వాలు మారినా మారని తీరు.. 12 ఏళ్లుగా ఇదే తంతు

ప్రజలు ముందా...? సర్కారు సభలు ముందా...? అంటూ ఆగ్రహం

జమ్మికుంట/హుజూరాబాద్, ప్రభాత వార్త: రాష్ట్రంలో ప్రభుత్వాలు ఎన్ని మారినా, ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చినా అధికారిక సభలు, సమావేశాల పేరుతో సామాన్య ప్రజల రవాణాకు ఇబ్బందులు కలిగించడం పరిపాటిగా మారింది. గత 12 ఏళ్లుగా రాష్ట్రవ్యాప్తంగా ఇదే పరిస్థితి కొనసాగుతుండగా, గురువారం సిద్దిపేటలో జరిగిన కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభ నేపథ్యంలో హుజూరాబాద్ నియోజకవర్గ ప్రజలు తీవ్ర రవాణా కష్టాలను ఎదుర్కొన్నారు.

డిపో బస్సులన్నీ సభకే...

సిద్దిపేట సభ కోసం ఉమ్మడి కరీంనగర్ జిల్లా వ్యాప్తంగా అన్ని ఆర్టీసీ డిపోల నుండి లెక్కకు మించి బస్సులను తరలించారు. ముఖ్యంగా హుజూరాబాద్ ఆర్టీసీ డిపోలో మొత్తం 64 బస్సులు మాత్రమే ఉండగా, వాటిలో సింహభాగం బస్సులను సభకు కేటాయించారు. దీంతో గురువారం కేవలం 4 సూపర్ లగ్జరీ ఎక్స్‌ప్రెస్ బస్సులు హైదరాబాద్‌కు, 6 బస్సులు హన్మకొండ కరీంనగర్ మధ్య, మరో 4 బస్సులు మాత్రమే జమ్మికుంట హుజూరాబాద్ ప్రాంతాల్లో నడిచాయి.

ముందస్తు సమాచారం లేక 200 గ్రామాల ప్రజల అవస్థలు....

బస్సుల రద్దుపై ఆర్టీసీ అధికారుల నుండి కనీస ముందస్తు సమాచారం



లేకపోవడంతో సబ్ డివిజన్ పరిధిలోని 200 పైచిలుకు గ్రామాలకు ఒక్క ఆర్టీసీ బస్సు కూడా తిరగలేదు. హుజూరాబాద్, జమ్మికుంట, వీణవంక, కరీంనగర్, కమలాపూర్, సైదాపూర్, శంకరపట్నం మండలాల పరిధిలోని ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. గురుకుల పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థులు, అత్యవసర పనులపై వెళ్లే రైతులు, చిరు వ్యాపారులు, ఆసుపత్రులకు (దవాఖానలకు) వెళ్లే రోగులు గంటల తరబడి బస్టాండ్లలో పడిగాపులు కాశారు. గత్యంతరం లేక అధిక ఛార్జీలు చెల్లించి ఆటోలు, ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించాల్సి వచ్చింది.

ప్రజలు ముందా... సర్కారు ముందా...?

ప్రతిరోజూ సామాన్య ప్రజల ప్రయాణాల ద్వారా హుజూరాబాద్ డిపోకు వచ్చే ఆదాయం ఎంత...? ప్రభుత్వ సభలకు బస్సులు పంపడం ద్వారా వచ్చే ఆదాయం ఎంత...? అనే లెక్కలను పక్కనపెట్టి, ప్రజా రవాణాను స్తంభింపజేయడంపై తీవ్ర విమర్శలు వ్యక్తమవుతున్నాయి. ప్రజల అవసరాలు ముఖ్యమా లేక ప్రభుత్వ సభలు ముఖ్యమా అనేది అటు ఆర్టీసీ అధికారులు, ఇటు పాలకులే ఆత్మపరిశీలన చేసుకోవాలని ప్రయాణికులు డిమాండ్ చేస్తున్నారు.

అంజన్న నిజరూప దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు

41రోజులు ఆలయ పరిసరాల్లో ప్రత్యేక పోలీసు నిఘా!

వి.వి.ఐ.పి లతో పాటు భారీ ఎత్తున తరలిరానున్న భక్తులు

బందోబస్తు ఏర్పాట్లను పరిశీలించిన జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

మల్యాల, ప్రభాతవార్త: ప్రముఖ పుణ్యక్షేత్రం కొండగట్టులో జరుగుతున్న శ్రీ ఆంజనేయ స్వామి చందనోత్సవాలు ,మహా సంప్రోక్షణ శ్రీ స్వామివారి నిజరూప దర్శనం సందర్భంగా వచ్చే భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా కట్టుదిట్టమైన భారీ భద్రత ఏర్పాట్లను చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ తెలిపారు, ఈ మేరకు గురువారం మండలం రోజులపాటు జరిగే ఉత్సవాల ఏర్పాట్ల భద్రత చర్యలపై ఆలయ అధికారులు, వివిధ శాఖల అధికారులతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు, శ్రీ స్వామివారి చందనం తొలగింపు కార్యక్రమం ముగిసినందున ఈనెల 20 నుండి డిసెంబర్ 29 వరకు భక్తులు శ్రీ స్వామివారి నిజరూప దర్శనం కు వివిఐపీలతోపాటు భారీగా అంజన్న భక్తులు భారీ ఎత్తున తరలివచ్చే అవకాశం ఉన్నందున రద్దీకి అనుగుణంగా పోలీస్ బందోబస్తును ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు, వేల సంఖ్యలో భక్తులు రద్దీ కి అనుగుణంగా



చేపట్టాల్సిన భద్రత చర్యలు ట్రాఫిక్ నియంత్రణ వాహనాల పార్కింగ్ భక్తుల రాకపోకలు క్యూ లైన్ ల నిర్వహణ వంటి అంశాలపై ఈ సందర్భంగా పలు సూచనలు చేశారు, ప్రతిరోజు దర్శనానికి పెద్ద సంఖ్యలో భక్తులు వస్తారని ఎలాంటి ఆమంచినా సంఘటనలు జరగకుండా ముందస్తు ప్రణాళికతో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేయాలని ఆదేశించారు అంతేకాకుండా భక్తులు ప్రశాంతమైన వాతావరణంలో స్వామివారిని దర్శించుకుని తిరిగి వెళ్లే విధంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలన్నారు, వృద్ధులు మహిళలు పిల్లలు కు ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా పోలీస్ సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహించాలని అన్నారు, కార్యక్రమంలో ఆలయ ఈవో అంజనా రెడ్డి జగిత్యాల డిఎస్పి పురుషోత్తం రెడ్డి మల్యాల సిఐ రాజ్ కుమార్ మల్యాల, కొడిమ్యాల ఎస్ఐలు సందీప్ ,నరేష్ కుమార్ పాల్గొన్నారు,

ప్రతి ఇంటికీ ఇందిరమ్మ బీమా భరోసా..

వివరాల సేకరణకు పక్కా ప్రణాళిక..

గ్రామ గ్రామాన ఇంటింటి సర్వే.

యజమాని, నామినీ, కుటుంబ సభ్యుల వివరాలు తప్పనిసరిగా నమోదు చేయాలి.. ఏ ఒక్క కుటుంబం మిస్ కావొద్దు..

శుక్రవారం నుంచే సర్వే. అధికారులను ఆదేశించిన కలెక్టర్ చిత్రా మిశ్రా

కరీంనగర్, ప్రభాతవార్త ప్రతినిధి : పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం వివరాల సేకరణకు జిల్లా యంత్రాంగం కార్యాచరణ సిద్ధం చేసింది. అర్హులైన ప్రతి కుటుంబాన్ని గుర్తించి, ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా పూర్తి వివరాలు నమోదు చేయాలని జిల్లా కలెక్టర్ చిత్రా మిశ్రా అధికారులను ఆదేశించారు. సర్వేలో ఏ ఒక్క కుటుంబం కూడా మిగిలిపో కూడదని స్పష్టం చేశారు.ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించిన నేపథ్యంలో గురువారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్‌లో జిల్లా అధికారులతో కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. జిల్లాలో పథకం అమలుకు చేపట్టాల్సిన చర్యలు, కుటుంబాల వివరాల సేకరణ, క్షేత్రస్థాయి పర్యవేక్షణపై అధికారులకు దిశానిర్దేశం చేశారు...

ప్రతి గ్రామంలో ప్రత్యేక బృందాలు..

శుక్రవారం నుంచే జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఇంటింటి సర్వే ప్రారంభించాలని కలెక్టర్ ఆదేశించారు. ఒక్కో గ్రామంలో ముగ్గురు సభ్యులతో కూడిన బృందాన్ని ఏర్పాటు చేసి ప్రతి ఇంటికీ వెళ్లి వివరాలు సేకరించాలన్నారు. పంచాయతీ కార్యదర్శి, జీపీ ఓ, డేటా ఎంట్రీ ఆపరేటర్



సభ్యులుగా ఉండే ఈ బృందాలు కుటుంబ యజమాని, నామినీ, కుటుంబ సభ్యుల పూర్తి సమాచారాన్ని నమోదు చేయాలని సూచించారు. ఎవరు మిస్ కావద్దు.. పథకం అమలులో వివరాల సేకరణ అత్యంత కీలకమని, ఈ ప్రక్రియలో నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి కుటుంబానికి సంబంధించిన వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి నమోదు చేయాలని, ఎవరి సమాచారం కూడా నమోదు కాకుండా మిగిలిపోకూడదని పేర్కొన్నారు. క్షేత్రస్థాయిలో సిబ్బంది బాధ్యతగా పనిచేసేలా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

రోజువారీ పర్యవేక్షణ తప్పనిసరి..

మండల స్థాయిలో ఎంపీడీవోలు, ప్రత్యేక అధికారులు, ఎంపీవోలు గ్రామాల వారీగా వివరాల నమోదు ప్రక్రియను నిరంతరం పర్యవేక్షించాలని కలెక్టర్ సూచించారు. సర్వే పురోగతిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ, నిర్ణీత సమయంలో వివరాల సేకరణ పూర్తయ్యేలా చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్లు అశ్విని తానాజీ వాకడే, శ్రీనివాస్ రెడ్డి, డీఆర్వో స్వామి, పలువురు జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.



ఇసుక, గ్రావెల్ బ్లాకుల ఈవేలం నిర్వహణకు చర్యలు చేపట్టాలి

జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త: జగిత్యాల జిల్లాలో ఇసుక, గోదావరి నది పరివాహక ప్రాంతాల్లోని ఖనిజ వనరుల గుర్తింపు, ఈవేలం నిర్వహణకు సంబంధించి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ సంబంధిత శాఖల అధికారులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జి ఓ ఆర్ టి నం.72, తేదీ: 18.04.2026 ప్రకారం జిల్లాలో ఖనిజాల వేలం ప్రక్రియను నిబంధనల మేరకు చేపట్టాలని సూచించారు. ఎండపల్లి మండలం సూరారం, గోదావరిపేట గ్రామాల శివారులోని సర్వే నంబర్లు 41, 290, 296లలో ఒక్కొక్కటి 2.00 హెక్టార్ల చొప్పున మొత్తం ఆరు గ్రావెల్ (మురం) బ్లాకులను గుర్తించినట్లు తెలిపారు. ఈ బ్లాకులకు ఈవేలం నిర్వహణకు అవసరమైన చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.గుర్తించిన బ్లాకులకు నిర్బంధ రహిత పట్టా (వివీది) జారీకి కమిటీ ఆమోదం తెలిపిన నేపథ్యంలో, తదుపరి ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ ఆదేశించారు. సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తూ, పర్యావరణం, అటవీ, రెవెన్యూ, నీటిపారుదల తదితర అంశాలను పరిశీలించి నిబంధనల ప్రకారం ఈవేలం ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జగిత్యాల ఆర్డీవో మధుసూదన్, జిల్లా మైనింగ్ అధికారి, నీటిపారుదల, అటవీ, రెవెన్యూ శాఖల అధికారులు మరియు సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

కొండగట్టు రాజగోపురం పై కలశాలు, సుదర్శన చక్రాలు స్థాపన

యాగశాలలో హోమాలతో ఘనంగా అంజన్న చందనోత్సవాలు

మల్యాల, ప్రభాతవార్త: కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారి ఆలయంలో నిర్వహిస్తున్న చందనోత్సవాల సందర్భంగా గురువారం సాయంత్రం ఆలయ రాజగోపురం పై అర్చకులు ఆధ్వర్యంలో పవిత్రమైన కలశాలను ఏర్పాటు చేశారు, ఆగమశాస్త్ర సాంప్రదాయాలకు అనుకూలంగా ఆలయ పండితులు అర్చకుల ఆధ్వర్యంలో చేపట్టిన చందనోత్సవ వేడుకలతో పాటు యాగశాలలో శాస్త్రోక్తకంగా హోమాలు, ప్రత్యేక పూజలను



వైభవం గా నిర్వహించారు, అంతేకాకుండా ఆలయంలో ఉత్తరద్వార ప్రత్యేక సుదర్శ చక్రాలను ఏర్పాటు చేశారు, దీంతో కొండగట్టు ఆలయానికి మరిం త ఆధ్యాత్మిక శో భసంకల్పించింది, కాగా శుక్రవారం ఇద్దరు జీయర్ స్వాములు, ఆలయ వేద పండితులు అర్చకులు ఆధ్వర్యంలో స్వామివారి నిజరూప దర్శనం ఏర్పాట్లకు గాను మహా సంప్రోక్షణ కార్యక్రమాలు జరుగుతాయని ఆలయ వర్గాలు తెలిపారు,



ఇందిరమ్మ జీవిత బీమా కరపత్రాల ఆవిష్కరణ

బోయిన్ పల్లి ప్రభాత వార్త



బోయిన్ పల్లి మండలం లోని బూరుగుపల్లి గ్రామంలో ఇందిరమ్మ జీవిత బీమా కరపత్రాలను బూరుగు పల్లి గ్రామ సర్పంచ్ పెంచాల సౌమ్య మహేష్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ పెంచాల సౌమ్య మహేష్ మాట్లాడుతూ గ్రామ ప్రజలు అందరూ జీవిత బీమాలో పేరు నమోదు చేసుకొని సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి శ్రీకాంత్,ఉప సర్పంచ్ కల్లేపల్లి చంద్రయ్య, వార్డు సభ్యులు మ్యాన వర్షిత వెంకటేష్,వార్డు సభ్యుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు అతికం రాజశేఖర్ గౌడ్,వార్డు సభ్యులు కొలుపుల మల్లేశం, కాంగ్రెస్ నేతలు కొలుపుల ప్రవీణ్, అతికం చంద్రయ్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం శుద్ధికి ఆధునిక యంత్రాలు

!మల్లారంలో క్లీనింగ్ యంత్రాలను ప్రారంభించిన గ్రామపంచాయతీ పాలకవర్గం

వేములవాడ రూరల్ ప్రభాత వార్త



వేములవాడ రూరల్ మండలంలోని మల్లారం గ్రామంలో గురువారం గ్రామపంచాయతీ పాలకవర్గ సభ్యుల ఆధ్వర్యంలో నూతన ధాన్యం క్లీనింగ్ యంత్రాలను ఘనంగా ప్రారంభించారు. ఈ యంత్రాల అందుబాటులోకి రావడంతో గ్రామ రైతులకు ధాన్యం శుద్ధి పనుల్లో ఎంతో ప్రయోజనం చేకూరనుంది.ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ సంగెం అర్పిత వీరారెడ్డి మాట్లాడుతూ.. రైతుల సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ఆధునిక ధాన్యం క్లీనింగ్ యంత్రాలను అందుబాటులోకి తీసుకువచ్చిందని తెలిపారు. ఈ యంత్రాల ద్వారా ధాన్యంలో ఉండే తాలు, చెత్త, ఇతర వ్యర్థాలను సులభంగా తొలగించి నాణ్యమైన ధాన్యాన్ని సిద్ధం చేసుకోవచ్చని పేర్కొన్నారు.గతంలో ధాన్యం శుద్ధి కోసం రైతులు రోజుల తరబడి శ్రమించాల్సి వచ్చేదని, ప్రస్తుతం ఆధునిక యంత్రాల సహాయంతో కేవలం గంటల్లోనే ఈ పనిని పూర్తి చేసుకునే అవకాశం కలుగుతుందని వివరించారు. దీంతో రైతులకు శారీరక శ్రమ తగ్గడంతో పాటు సమయం కూడా ఆదా అవుతుందని అన్నారు. ప్రభుత్వం కల్పించిన ఈ సదుపాయాన్ని గ్రామంలోని రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ కోరారు.గ్రామంలోనే ధాన్యం శుద్ధి యంత్రాలు అందుబాటులోకి రావడంతో రైతులు హర్షం వ్యక్తం చేస్తూ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.

అనారోగ్యంతో చందుర్తి మాజీ ఉపసర్పంచ్ మృతి

పరామర్శించిన ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



చందుర్తి : ప్రభాతవార్త

చందుర్తి మాజీ ఉపసర్పంచ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పోతరాజు దేవరాజం అనారోగ్యంతో మృతి చెందాడు. దేవరాజం కుటుంబ సభ్యులను ప్రభుత్వ విప్. వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ గురువారం పరామర్శించారు. అలాగే లోలపు శంకర్ కుటుంబ సభ్యులను కూడ ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే పరామర్శించి సంతాపం వ్యక్తం చేశారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని ధైర్యం చెప్పారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ పులి సత్యం గౌడ్. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొట్టే ప్రభాకర్. నాయకులు ముస్కు ముకుంద రెడ్డి.చింతపంటి రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా రాణి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతి.

.ప్రభాత వార్త కోనరావుపేట

కోనరావుపేట మండల కేంద్రంలో అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ ఆధ్వర్యంలో 198వ రాణి ఝాన్సీ లక్ష్మీబాయి జయంతిని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా హాస్టల్స్ కన్వీనర్ పూజం కార్తీక్ మాట్లాడుతూ "స్వరాజ్యం నా హక్కు.. నా ఝాన్సీని నేను ఎవరికీ ఇవ్వను" అంటూ తెల్లదొరల గుండెల్లో నిద్రపోయి, అఖండ భారతదేశ స్వాతంత్ర్య సమర శంఖారావాన్ని పూరించిన మాతృమూర్తి, ధైర్యసాహసాలకు ప్రతిరూపం రాణి లక్ష్మీబాయి అన్నారు. ఆమె చూపిన దేశభక్తి, పోరాట పటిమ నేటి విద్యార్థి లోకానికి, యువతకు ఎప్పటికీ స్ఫూర్తిదాయకమన్నారు.తెల్లదొరలపై కత్తి పట్టి కరవాలమై కదిలిన వీరనారి రాణి ఝాన్సీ లక్ష్మీబాయి అంటే ఒక మహిళ కాదు, ఆమె ఈ దేశానికి ఒక శక్తి అన్నారు .ఈ కార్యక్రమంలో రాజన్న సిరిసిల్ల జిల్లా హాస్టల్ జిల్లా కన్వీనర్ పూజం కార్తీక్, కోనరావుపేట మండల కన్వీనర్ ఎర్రవెల్లి అక్షయ్, సోషల్ మీడియా కన్వీనర్ కటికల పవన్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

భూముల రీసర్వే ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్

భూముల రీ సర్వే, ఎస్ ఐ ఆర్, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు పై తహసీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష

సిరిసిల్ల టౌన్, ప్రభాతవార్త:



జిల్లాలో భూముల రీసర్వే ప్రణాళిక ప్రకారం పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.భూముల రీ సర్వే ప్రక్రియ పురోగతి, ఎస్ ఐ ఆర్, ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం అమలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్, సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ అధికారులతో కలిసి సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం నుంచి గురువారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని మండలాల తహసీల్దార్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల సరిహద్దు సర్వే సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్, రెవెన్యూ, అటవీ శాఖ, ఇతర ప్రభుత్వ శాఖలు సంయుక్తంగా చేపట్టాలని, భూములకు సంబంధించిన సమాచారం పక్కాగా సేకరించి, నమోదు చేయాలని ఆదేశించారు. ప్రతి గ్రామంలో సర్వే చేసే విషయమై రైతులకు జీపీఓ లు, పంచాయతీ కార్యదర్శులు, వ్యవసాయ శాఖ అధికారులు సమాచారం ఇవ్వాలని స్పష్టం చేశారు. రైతుల సమక్షంలో వారి భూముల రీ సర్వే చేసి, ఆ వివరాలను వారికి తెలియజేసి సంతకాలు తీసుకోవాలని ఆదేశించారు. సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ జిల్లా అధికారి, డీఐలు, తహసీల్దార్లు భూముల రీసర్వే చేపడుతున్న గ్రామాలలో పర్యటించి, ప్రక్రియను క్షేత్ర స్థాయిలో పరిశీలించాలని సూచించారు. రీ సర్వే తో ఉపయోగాలపై అవగాహన కల్పించాలని సూచించారు. భూములకు సంబంధించిన సమాచారం తప్పులు లేకుండా, పకడ్బందీగా సేకరించాలని ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాలకు అనుగుణంగా ఎస్ ఐ ఆర్ ప్రక్రియ పకడ్బందీగా పూర్తి చేయాలని ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేయనున్న ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం ప్రత్యేక కేంద్రాలను పరిశీలించాలని సూచించారు. ప్రక్రియ సాఫీగా సాగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి జయశ్రీ, ఆర్డీవోలు శ్రీధర్ బాబు, కే ఎస్ బీ కుమారి ఏడీ సర్వే అండ్ ల్యాండ్ రికార్డ్స్ శ్రీనివాస్, డీఐలు, తదితరులు పాల్గొన్నారు.

యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు స్థలము కేటాయింపు

ముస్తాబాద్ ప్రభాత వార్త:

ముస్తాబాద్ మండలం నామాపూర్ గ్రామములో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కు గురువారం స్థలము కేటాయించారు. దానికి దాదాపు 45 రోజుల నుండి ల్యాండ్ సర్వే చేసి 20 ఎకరాలు గుర్తించడం జరిగింది.ఈరోజు స్థలాన్ని సంబంధిత అధికారులకు అప్పగించడం జరిగింది. సిరిసిల్ల నియోజకవర్గానికి యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయించిన సిరిసిల్ల నియోజకవర్గ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి, జిల్లా ఇన్చార్జి మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావుకు,పొన్నం ప్రభాకర్,అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్ ఆదిశ్రీనివాస్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమములో నామాపూరు సర్పంచ్ అనిల్,ఉప సర్పంచ్ కొమురయ్య,రెవెన్యూ ఇన్స్పెక్టర్ ప్రవీణ్ లు పాల్గొన్నారు.

ప్రతి కుటుంబం ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం నమోదు చేసుకోవాలి..

...జమ్మికుంట ఎంపీడీవో పద్మావతి..

.జమ్మికుంట రూరల్ ప్రభాతవార్త;

జమ్మికుంట మండలంలోని అన్ని గ్రామాల్లో ప్రతి ఒక్క కుటుంబం నుంచి ఇందిరమ్మ కుటుంబ భీమా పథకాన్ని నమోదు చేసుకోవాలని జమ్మికుంట ఎంపీడీవో పద్మావతి తెలిపారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలనే ఉద్దేశంతో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిందని తెలిపారు.ఈ పథకం ద్వారా ప్రతి అర్హత కలిగిన కుటుంబంలో 18 నుండి 59 సంవత్సరాల మధ్య వయస్సు కలిగిన ఒక సంపాదించే వ్యక్తికి రూ.5,00,000 (ఐదు లక్షల రూపాయలు) జీవిత బీమా రక్షణ కల్పించబడుతుందనీ తెలిపారు.ఈ పథకానికి సంబంధించిన బీమా ప్రీమియం మొత్తాన్ని ప్రభుత్వమే భరిస్తుందనీ కులం, మతం, ఆదాయంతో సంబంధం లేకుండా అర్హులైన అన్ని కుటుంబాలు ఈ పథకంలో నమోదు చేసుకోవచ్చునని తెలిపారు.ఆధార్ కార్డు,రేషన్ కార్డు(ఉంటే),మొబైల్ నంబర్, కుటుంబ సభ్యుల వివరాలు,నామినీల ఆధార్ వివరాలు తెలుపాలని అన్నారు.ఈ పథకం ఈనెల19న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సిద్దిపేట సభలో ప్రారంభించారని కావున అర్హులైన ప్రతి కుటుంబం గ్రామ పంచాయతీ ప్రత్యేక నమోదు శిబిరాన్ని సంప్రదించి ఈ పథకంలో తమ వివరాలను నమోదు చేసుకోవాలని కోరారు.

పేద విద్యార్థులకు చేయూతనివ్వడం అభినందనీయం

మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని

జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉచిత స్పోర్ట్స్ డ్రెస్సుల పంపిణీ

జమ్మికుంట/హుజురాబాద్, ప్రభాత వార్త:



ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యను అభ్యసిస్తారని, అలాంటి విద్యార్థులకు మౌలిక వసతులు కల్పించేందుకు జయన్న ఫౌండేషన్ అధినేతలు గుడిపాటి సరిత, గుడిపాటి జయపాల్ రెడ్డి ముందుకు రావడం ఎంతో స్ఫూర్తిదాయకమని హుజురాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ రొంటాల సుహాసిని కొనియాడారు. గురువారం హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ప్రాథమికోన్నత పాఠశాలలో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థినీ, విద్యార్థులకు ఉచితంగా స్పోర్ట్స్ డ్రెస్సులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జయన్న ఫౌండేషన్ అధినేత గుడిపాటి జయపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ గుడిపాటి సరిత లు మాట్లాడుతూ... పేద విద్యార్థులకు విద్యారంగంలో తగిన సదుపాయాలు కల్పించడం ద్వారా వారిని ప్రోత్సహించినట్లవుతుందని, అందుకే మండలంలోని అన్ని గ్రామాల్లోని ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు తమ వంతు చేయూతనందిస్తున్నామని తెలిపారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా పేద విద్యార్థుల విద్య, ఆరోగ్య వికాసానికి వంద శాతం అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ బడులను బలోపేతం చేసే సదుద్దేశంతో వాటర్ ప్లాంట్లు, మరుగుదొడ్ల మరమ్మతులు చేపడుతున్నామని వివరించారు. గత మూడేళ్లుగా పదో తరగతి విద్యార్థులకు స్టడీ కిట్లు, రవాణా ఖర్చులకు నగదు అందించడంతో పాటు, ఉత్తమ ఫలితాలు సాధించి మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు నగదు బహుమతులు ఇస్తూ తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను సన్మానిస్తున్నామని గుర్తు చేశారు. మండలంలోని గ్రామాల్లో ఉచిత కంటి వైద్య శిబిరాలు నిర్వహించి, ఇప్పటి వరకు 1,289 మంది వృద్ధులకు హైదరాబాద్‌లో ఉచిత కంటి ఆపరేషన్లు చేయించామని, అత్యవసర సమయాల్లో ఉచిత అంబులెన్స్ సేవలు అందిస్తున్నామని తెలిపారు. తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న ఓ విద్యార్థినికి హైదరాబాద్‌లో పూర్తిస్థాయి చికిత్స చేయించగా, ఆమె కోలుకుని పదో తరగతిలో 580 మార్కులు సాధించడం తమకు ఎంతో సంతోషాన్నిచ్చిందని పేర్కొన్నారు. కాగా పాఠశాలలో రాగి జావ తాగేందుకు సరైన గ్లాసులు లేక విద్యార్థులు ఇబ్బంది పడుతున్న విషయాన్ని గమనించిన మున్సిపల్ చైర్‌పర్సన్ రొంటాల సుహాసిని వెంటనే స్పందించి, తన సొంత డబ్బులతో పిల్లలందరికీ స్టీల్ గ్లాసులను పంపిణీ చేశారు. భవిష్యత్తులోనూ పాఠశాల అవసరాలకు ముందుండి సహాయం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం అతిథులంతా కలిసి పిల్లలకు మధ్యాహ్న భోజనం వడ్డించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కోయల్‌కార్ భారతి, మహమ్మద్ ఖలీక్ హుస్సేన్, గోస్కుల రాజ్ కుమార్, పాఠశాల హెచ్ఎం గోగుల రాధిక, రిటైర్డ్ హెచ్ఎం వేల్పుల రత్నం, సాదుల విజయలత, ఝాన్సీ ప్రసూన, మొగిలి, పారిజాత, చంద్ర ప్రభాకర్, సీఆర్పీలు అమరేందర్, దామోదర చారి తదితరులు పాల్గొన్నారు.